Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 | సంచిక : 201 | బుధవారం | నవంబర్ 18, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 15 | Issue No : 201 | Wednesday | 18 November 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



పోటీ కాదు, సహకారమే
మన భవిష్యత్తు

ఆసియాన్ సదస్సులో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: ఆసియాన్ దేశాల శ్రేయస్సు ఒకదానితో ఒకటి గాఢంగా ముడిపడి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇరుపక్షాల భవిష్యత్తును పోటీతత్వం కాకుండా సహకారం నిర్దేశించాలని ఆయన పిలుపునిచ్చారు. మనీలాలో జరిగిన 23వ ఇండియా-ఆసియాన్ సదస్సులో మోదీ ప్రసంగించారు. భారత్, ఆసియాన్ దేశాలు కలిస్తే ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగో వంతు ఉంటాయని మోదీ గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో మన భవిష్యత్తును పోటీతో కాకుండా సహకారంతో తీర్చిదిద్దుకోవడం చాలా అవసరమన్నారు. రాబోయే సంవత్సరాల్లో 'వికసిత భారత్ 2047', 'ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045' మన ఉమ్మడి ఆకాంక్షలను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.గత కొన్నేళ్లుగా తమ 'యాక్ట్ ఈస్ట్' విధానం భారత్-ఆసియాన్ సంబంధాలకు కొత్త ఊపునిచ్చిందని మోదీ తెలిపారు.

- మిగతా 2లో..



మామిడికుదురులో
ఓఎన్జీసీ గ్యాస్ లీక్

ప్రజాభూమి ప్రతినిధి, కోనసీమ జిల్లా : అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో మరోసారి గ్యాస్ లీక్ తీవ్ర కలకలం సృష్టించింది. మామిడికుదురు మండలం నగరం గ్రామంలోని తాడివారి మెరక వద్ద ఓఎన్జీసీకి చెందిన సీఎన్‌జీ గ్యాస్ పైప్‌లైన్ నుంచి గ్యాస్ లీకైంది. భారీ శబ్దాలు రావడంతో సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.వివరాల్లోకి వెళ్తే, ఓఎన్జీసీ గతంలో మూసివేసిన ఒక బావి వద్ద రీ డ్రిల్లింగ్ పనులు చేపట్టింది.

- మూసివేసిన వెల్ వద్ద రీ డ్రిల్లింగ్ చేస్తుండగా ఘటన
- భారీ శబ్దాలు రావడంతో భయాందోళన చెందిన ప్రజలు
- ఈ ఏడాది జనవరిలోనూ మలికిపురంలో ఇదే తరహా ప్రమాదం
- ఓఎన్జీసీ తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం

ఈ క్రమంలో ఒక్కసారిగా భారీ శబ్దంతో గ్యాస్ బయటకు వెలువడటం ప్రారంభమైంది. సమాచారం అందుకున్న వెంటనే ఓఎన్జీసీ నిపుణుల బృందం సంఘటనా స్థలానికి చేరుకుని, గ్యాస్ లీకేజీని అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టింది.ఈ ఏడాది జనవరి 5వ తేదీన మలికిపురం మండలం ఇరుసుమండలోనూ ఇదే తరహాలో భారీ బ్లో అవుట్ ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ అలాంటి ప్రమాదమే పునరావృతం కావడంతో కోనసీమ వాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తరచూ ఓఎన్జీసీ, గెయిల్ సంస్థల పైప్‌లైన్ల నుంచి గ్యాస్

సైడ్ 2



బ్లో అవుట్ ఘటనపై

పవన్ కళ్యాణ్ ఆరా

- ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశం
- వరుస బ్లో అవుట్ ఘటనల నేపథ్యంలో భద్రతా చర్యలపై సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని దిశా నిర్దేశం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం నగరం గ్రామ పరిధిలోని తాడివారిమెరక సమీపంలో ఓఎన్జీసీ గ్యాస్ డ్రిల్లింగ్ బావి వద్ద చోటుచేసుకున్న బ్లో అవుట్ ఘటనపై ఉప ముఖ్యమంత్రి

- మిగతా 2లో..



ఎన్నికలకు పటిష్ట
భద్రతా చర్యలు

- ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రతా చర్యలు
- ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పటిష్టమైన శాంతిభద్రతల చర్యలు
- ఐజీ బి.రాజకుమారి

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ : రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) మార్గదర్శకత్వంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు

- మిగతా 2లో..

దెబ్బతిన్నాం..
ఆదుకోండి

రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు నిధులు విడుదల చేయండి

- వైజాగ్ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధికి సహకరించండి
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీలో సీఎం చంద్రబాబు



న్యూఢిల్లీ: రెండు భారీ తుఫాన్ల తాకిడితో పంటలు సహా వివిధ రంగాలకు భారీ నష్టం సంభవించిందని... రాష్ట్రానికి తక్షణ ఆర్థిక సాయాన్ని అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కోరారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో మంగళవారం భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఇటీవల సంభవించిన వరుస తుఫాన్లు, హార్టికల్చర్ హబ్, పూర్వోదయ నిధులు విడుదల, ప్రాంతాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు వంటి అంశాలపై కేంద్రమంత్రితో చర్చించారు.

సైడ్ 2

అలాగే విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సు, ఆ సదస్సు వేదికగా తీసుకున్న నిర్ణయాలపై ముఖ్యమంత్రి-కేంద్ర ఆర్థిక మంత్రి భేటీలో ప్రస్తావనకు వచ్చింది. ఈ భేటీ సందర్భంగా రాష్ట్రాన్ని ఇటీవల కాలంలో తాకిన ఆర్నబ్, మురసు తుఫాన్ల వల్ల కలిగిన నష్టం గురించి సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు. ఈ రెండు తుఫాన్ల వల్ల ప్రాథమిక అంచనా ప్రకారమే సుమారు రూ.7 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్టు చెప్పారు. తుఫాన్ ముప్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను సీఎం వివరించారు.

'అక్వాన్' తుపాను..
తీర ప్రాంతాలకు హెచ్చరిక!



ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుపాను ఏపీ తీరం వైపు దూసుకొస్తోంది. ఆగ్నేయ, వైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ తుపాను మంగళవారం సాయంత్రానికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఎస్‌డీఎంఏ) వెల్లడించింది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 3 కిలోమీటర్ల వేగంతో కదులుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ తుపాను చెన్నైకి 610 కి.మీ, మచిలీపట్నానికి 660 కి.మీ, విశాఖపట్నానికి 670 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందని ఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ గురువారం (నవంబర్ 19) ఉదయానికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

సైడ్ 2



అక్వాన్ తుపాన్‌పై ప్రభుత్వం
అప్రమత్తం


తీరప్రాంత జిల్లాలకు హై అలర్ట్

- నెల్లూరు-తుని మధ్య తీరం దాటే అవకాశం..
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- హోంమంత్రి అనిత

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తుపాన్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు. మంగళవారం విపత్తుల నిర్వహణ సంస్థ, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారుల సమాచారం ప్రకారం అక్వాన్ తుపాన్ మంగళవారం సాయంత్రానికి తీవ్ర తుపానుగా, ఎల్లుండి ఉదయానికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉంది.

శుక్రవారం మధ్యాహ్నం నెల్లూరు నుంచి తుని మధ్య తీరాన్ని దాటే సూచనలు ఉన్నాయని అధికారులు హోంమంత్రికి వివరించారు. తుపాన్ ప్రభావంతో గురు, శుక్రవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు, మరికొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ, గతంలో సమష్టి కృషితో రెండు తుపాన్లను సమర్థంగా ఎదుర్కొన్నామని, అదే స్ఫూర్తితో ప్రస్తుత తుపాన్‌ను కూడా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. విపత్తు సమయంలో ప్రభుత్వం ప్రజలకు పూర్తి భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

- మిగతా 2లో..



అక్వాన్ ఎఫెక్ట్..

నెల్లూరులో 200 మీటర్లు ముందుకొచ్చిన సముద్రం

- బంగాళాఖాతంలో కొనసాగుతున్న 'అక్వాన్' తుపాను
- సాయంత్రానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం
- విశాఖకు 670 కి.మీ, మచిలీపట్నానికి 660 కి.మీ దూరంలో కేంద్రీకృతం
- గడిచిన 6 గంటల్లో గంటకు 3 కిలోమీటర్ల వేగంతో కదలిక
- కృష్ణపట్నం పోర్టులో 3వ నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ

వివరాలు 2లో..

పోలీసుల అండతో
కూటమి నేతల దౌర్జన్యాలు



నామినేషన్లు వేయనివ్వకుండా ఇంకా అడ్డంకులు

- అభ్యర్థుల హౌస్ అరెస్టులు.. అక్రమ కేసులతో బెదిరింపులు
- స్క్రూటినీ, ఉపసంహరణల్లోనూ కొనసాగుతున్న అక్రమాలు
- ఎన్నికల కమిషనర్‌కి ఫిర్యాదు చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను ఇబ్బంది పెట్టేందుకు కూటమి నాయకులు పోలీసుల సహకారంతో అక్రమాలకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కి ఫిర్యాదు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల సందర్భంగా జరుగుతున్న అక్రమాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఈసీకి ఫిర్యాదు చేసిన అనంతరం వారు అక్కడే మీడియాతో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల తొలి విడత నామినేషన్ల సమయంలో ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, పత్రాలు చించివేయడం వంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకున్నాయని తెలిపారు. రాయచోటి, పల్నాడు, అన్నమయ్య జిల్లాలతో పాటు పలు ప్రాంతాల్లో అధికార పార్టీ నేతలు, మంత్రుల కనుసన్నల్లో యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. నామినేషన్ల ప్రక్రియలో అభ్యర్థులను హౌస్ అరెస్టు చేయడం, కిడ్నాప్‌లకు పాల్పడడం మరియు బలవంతపు ఉపసంహరణలకు ఒత్తిడి తెస్తున్నారని వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు

- మిగతా 2లో..

ప్రజాభూమి
బుధవారం, నవంబర్ 18, 2026

మామిడికుదురులో ఓఎన్జీసీ గ్యాస్ లీక్

లీకులు జరుగుతున్నాయని, తమ ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా శాశ్వత పరిష్కారం చూపడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాగా జిల్లాలో తీవ్ర కలకలం రేపిన ఓఎన్జీసీ గ్యాస్ బావి మంటలు ఎట్టకేలకు అదుపులోకి వచ్చాయి. రంగంలోకి దిగిన ఓఎన్జీసీ నిపుణుల బృందం దాదాపు 10 గంటల పాటు నిరంతరాయంగా శ్రమించి మంటలను పూర్తిగా నియంత్రించింది.మంటలు పూర్తిగా ఆరిపోవడంతో పరిసర గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని, నిపుణులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అధికారులు స్పష్టం చేశారు.

బ్లో అవుట్ ఘటనపై ఉప ముఖ్యమంత్ర పవన్ కళ్యాణ్ ఆరా

పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. తీవ్రత, పరిసర గ్రామాల ప్రజల భద్రత తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.
మంగళవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో పెద్ద శబ్దంతో ఒక్కసారిగా గ్యాస్ వెలువడినట్లు కలెక్టర్ తెలిపారు. గ్యాస్ లీకేజీ ప్రాంతానికి కిలోమీటరు పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలందరినీ నగరంలోని పునరావాస కేంద్రానికి తరలించినట్లు వివరించారు. ముందు జాగ్రత్త చర్యగా సమీపంలోని జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిలిపివేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఓఎన్జీసీ సాంకేతిక బృందం బావి వద్దకు చేరుకుని గ్యాస్ లీకేజీని అరికట్టే ప్రయత్నాలు ప్రారంభించినట్లు, మరో ఐదు గంటల్లో పరిస్థితి అదుపులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఇటీవల తరచూ గ్యాస్ లీకేజీ ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఓఎన్జీసీ చైర్మన్, ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణమే సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేశారు. గ్యాస్ లీకేజీ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పోటీ కాదు, సహకారమే మన భవిష్యత్తు

తమ భాగస్వామ్యం కేవలం సాంస్కృతిక వారసత్వానికే పరిమితం కాకుండా, డిజిటల్, రక్షణ, అంతరిక్షం వంటి కొత్త రంగాల్లోకి విస్తరిస్తోందని వివరించారు. 2014 నుంచి ప్రజా సంబంధాలను బలోపేతం చేసేందుకు 100కు పైగా కార్యక్రమాలు చేపట్టామని, 250 స్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్టులు ప్రారంభించామని, 10,000కు పైగా స్కిల్ బిల్డింగ్ స్కాలర్‌షిప్‌లు అందించామని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రపంచం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోందని, శాంతి, స్థిరత్వం గతంలో కంటే ఇప్పుడు ఎంతో అవసరమని మోదీ అన్నారు. ఈ నేపథ్యంలో 'మన భవిష్యత్తును కలిసి నిర్మించుకుందాం' అనే ఈ ఏడాది సదస్సు థీమ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఈ సందర్భంగా, సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ రొమాల్డెజ్ మార్కోస్ జూనియర్‌కు మోదీ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.



అక్వాన్ తుపాన్‌పై ప్రభుత్వం అప్రమత్తం

రానున్న నాలుగు రోజులపాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సముద్రంలో వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు. తీరప్రాంత ప్రజలు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతాంగం వ్యవసాయ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, కోతకు సిద్ధంగా ఉన్న పంటలను వర్షాలు, ఈదురుగాలుల నుంచి కాపాడుకునేలా రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు తగిన సూచనలు అందించాలని ఆదేశించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు యంత్రాంగం పూర్తి సంసిద్ధతతో ఉండాలని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

ఎన్నికలకు పటిష్ట భద్రతా చర్యలు

ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు విస్తృతమైన భద్రతా చర్యలు చేపట్టిందని మంగళవారం ఒక ప్రకటనలో ఐజీ రాజకుమారి తెలిపారు. 2026 నవంబర్ 14 వ తేదీ నుంచి నవంబర్ 16 వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన శాంతిభద్రతల పరిరక్షణ చర్యలు, నమోదు చేసిన కేసులు, ఇతర వివరాలు ఇలా ఉన్నాయి.

శాంతిభద్రతల పరిరక్షణ - ముఖ్య గణాంకాలు

నమోదైన ఎఫ్ఐఆర్‌లు 24
ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) ఉల్లంఘన కేసులు 444
స్వాధీనం చేసుకున్న మద్యం 200.55 లీటర్లు
బీఎన్ఎస్ఎస్ సెక్షన్లు 126/129 కింద బైండ్ ఓవర్ చేసిన కేసులు 722
బైండ్ ఓవర్ చేసిన వ్యక్తులు 5,327
ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టిందని ఐజీ బి. రాజకుమారి ఆ ప్రకటనలో తెలియజేశారు.

దెబ్బతిన్నాం..ఆదుకొండి

మొదటి పేజీ తరువాయి

చేతికందే పంట నీటి పాలైందని ముఖ్యమంత్రి వివరించారు. ఎల్ నినో ప్రభావం ఉన్నా... రైతులను గట్టెక్కించేందుకు పట్టిసీమ ద్వారా కొన్ని ప్రాంతాలకు సాగు నీరందించామని... కానీ తుఫాన్ల తాకిడితో పంటలు వేసుకున్న రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. దీంతో పాటు.. తీర ప్రాంతంలో మౌలిక వసతులు భారీ ఎత్తున దెబ్బతిన్నాయని... ముఖ్యంగా విద్యుత్ వ్యవస్థ ఎక్కువగా నష్టపోయిందని సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రికి తెలిపారు. రాష్ట్రానికి తుఫాన్ల వల్ల కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తక్షణ ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఆర్నబ్, మురసు తుఫాన్ల వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు రాష్ట్రంలో పర్యటించాయని... వారు కూడా వీలైనంత త్వరలో నివేదిక సమర్పిస్తాయని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని తక్షణ సాయం అందించగలిగితే కొంత మేర ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని సీఎం చంద్రబాబు వివరించారు.

ప్రాంతాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు : కేంద్ర ఆర్థిక మంత్రితో జరిగిన భేటీలో రాష్ట్రంలో చేపడుతోన్న అభివృద్ధి ప్రణాళికల అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది. విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్ల వారీగా ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలు చేపట్టినట్లు సీఎం తెలిపారు. దీంట్లో భాగంగా రాయలసీమ హార్టికల్చర్ హబ్



కు ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. హార్టికల్చర్ హబ్‌లో భాగంగా వివిధ స్థాయిల్లో మౌళిక వసతుల అభివృద్ధి చేపడుతున్నామని చెప్పారు. గ్రామాలకు రోడ్ నెట్ వర్క్, ఇరిగేషన్ అభివృద్ధి పనులు, డ్రిప్ ఇరిగేషన్ వంటి మీద ఫోకస్ పెట్టామని తెలిపారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలని ముఖ్యమంత్రి కోరారు. అలాగే విశాఖ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ శర వేగంగా అభివృద్ధి చెందుతోందని... దీనికి ఇప్పటికే కేంద్రం నుంచి వివిధ మార్గాల్లో సహకారం అందుతోందని.. దీనికి అదనంగా మరింత సాయం అందించగలిగితే అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతాయని వివరించారు. ఈ సందర్భంగా ఇటీవల సీఐఐ భాగస్వామ్య సదస్సు అంశం ప్రస్తావనకు వచ్చింది. రెండు రోజుల పాటు జరిగిన సదస్సులో తీసుకున్న నిర్ణయాలు, వచ్చిన పెట్టుబడులు, వివిధ అంశాలపై జరిగిన చర్చల సారాంశాన్ని నిర్మలా సీతారామన్ కు సీఎం వివరించారు. ఈ సదస్సు పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడేలా ఉందని అభిప్రాయ పడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు సహా ఆర్థిక శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అక్వాన్' తుపాను.. తీర ప్రాంతాలకు హెచ్చరిక!

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం (నవంబర్ 20) మధ్యాహ్నం నాటికి నెల్లూరు, తుని మధ్య తీరం దాటవచ్చని భావిస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 120-130 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, గరిష్ఠంగా గాలి వేగం 145 కిలోమీటర్లకు చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఉదయం అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను గమనాన్ని అడిగి తెలుసుకున్నారు. సాయంత్రానికి తుపాను తీవ్రతపై మరింత స్పష్టత వస్తుందని అధికారులు సీఎంకు వివరించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విపత్తుల పట్ల ఆందోళన చెందకుండా, ప్రజలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా చూడాలన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు 'స్వర్ణ గ్రామ', 'స్వర్ణ వార్డు' సిబ్బంది ద్వారా నేరుగా సమాచారం అందించాలని సూచించారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలితే తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రజలకు భరోసా ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



పోలీసుల అండతో కూటమి నేతల దౌర్జన్యాలు

గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, రాబోయే విడతల్లో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.
ఎన్నికల కమిషనర్‌ని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, కల్పలతారెడ్డి, పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని మనోహర్ రెడ్డి, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు నారాయణమూర్తి, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా నాయకులు ఎవరెవరు ఏం మాట్లాడారంటే...

పోలీసుల సహకారంతో దౌర్జన్యాలు చేస్తున్నారు : మల్లాది విష్ణు, మాజీ ఎమ్మెల్యే

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఇబ్బంది పెట్టేందుకు కూటమి నాయకులు చేస్తున్న కుట్రలు, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అక్రమాలను ఈరోజు రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లాం. రాష్ట్ర ప్రజలందరూ స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు జరగాలని కోరుకుంటుంటే, చంద్రబాబు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీ నాయకులకు రౌడీయిజం చేసుకోవడానికి, ప్రతిపక్ష అభ్యర్థుల నామినేషన్ పత్రాలను చించేయడానికి, పోలీసుల సహకారంతో వారిని అడ్డుకోవడానికి మాత్రమే స్వేచ్ఛాయుత ఎన్నికలు కల్పిస్తున్నారా? సర్పంచ్ ఎన్నికల్లో కూడా మా పార్టీ నాయకులు నామినేషన్లు వేయడానికి వెళ్తే పత్రాలను చించివేయడం, హౌస్ అరెస్టులు చేయడం ద్వారా నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారు. గత రెండు మూడు నెలలుగా మున్సిపల్ ఎన్నికలు, ఎస్ఐఆర్ ప్రక్రియ మొదలుకొని అనేక అంశాలపై ఎన్నికల కమిషన్‌కు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినా, అధికారులకు పంపుతున్నామని చెప్పడం తప్ప క్షేత్రస్థాయిలో మార్పు కనిపించడం లేదు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోలోని ఒక్క సంక్షేమ హామీని కూడా అమలు చేయలేకపోయారని, కనీసం రాష్ట్రంలోని జైళ్లనైనా బాగు చేయాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నాం. 2029లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరిపైనా కక్షసాధింపు చర్యలకు పాల్పడకుండా, తప్పు చేసిన వారిపై రాజ్యాంగబద్ధంగా చట్టం తన పని తాను



చేసుకుపోయేలా చూస్తామని స్పష్టం చేస్తున్నాం.

ఇప్పటికీ స్వేచ్ఛగా నామినేషన్లు వేయలేని దుస్థితి : రమేష్ యాదవ్, ఎమ్మెల్సీ

ఈరోజు పంచాయతీ ఎన్నికల తొలి విడత నామినేషన్లకు చివరి రోజు అయినప్పటికీ రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో మా పార్టీ అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వని పరిస్థితి కొనసాగుతోంది. గత మూడు రోజులుగా రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కలిసి మా అభ్యర్థులకు భద్రత కల్పించి నామినేషన్లు వేయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూనే ఉన్నాం. ఎన్నికల కమిషనర్ కూడా అభ్యర్థులకు భద్రత కల్పించి నామినేషన్లు వేయిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, రాయచోటిలో మాత్రం నామినేషన్ పత్రాలను చించివేయడం, అభ్యర్థులను హౌస్ అరెస్టులు చేయడం వంటి ఘటనలు జరుగుతున్నాయి. రాయచోటిలోని ఐదు మండలాల్లో అనేక చోట్ల నామినేషన్లు వేయనివ్వకుండా పోలీసులు కూడా అధికార పార్టీకి మద్దతుగా వ్యవహరిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. స్వేచ్ఛగా నామినేషన్లు వేసుకునే హక్కు కూడా అభ్యర్థులకు లేకుండా చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రభుత్వం నిజంగా అభివృద్ధి, సంక్షేమం చేస్తున్నామని చెప్పుకుంటే ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎందుకు భయపడుతోంది, మా అభ్యర్థులు ధైర్యంగా పోటీకి వస్తుంటే వారిని ఎందుకు అడ్డుకుంటోంది? రెండో విడత ఎన్నికల్లోనైనా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేసుకునేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

మంత్రి రాంప్రసాద్‌రెడ్డి దౌర్జన్యాలపై ఫిర్యాదు చేశాం : కల్పలతారెడ్డి, ఎమ్మెల్సీ

ఈరోజు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కలిసి నిన్నటి నుంచి రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం, ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం నాయకులు, మంత్రులు చేస్తున్న అకృత్యాలు, ఏకపక్ష నిర్ణయాలు, దౌర్జన్యాలపై ఫిర్యాదు చేశాం. ఎన్నికలు జరుగుతున్న సమయంలో రాష్ట్ర యంత్రాంగం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల కనుసన్నల్లో కాకుండా రాష్ట్ర ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో పనిచేయాలి, కానీ క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. పల్నాడు, అన్నమయ్య జిల్లాల్లో ముఖ్యంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి నియోజకవర్గంలో మా అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకోవడం, నాయకులను మామిడి తోటల్లో నిర్బంధించడం వంటి ఘటనలు జరుగుతున్నాయి. బాపట్ల జిల్లాలో నామినేషన్ తిరస్కరణపై ప్రశ్నించిన వ్యక్తిని హౌస్ అరెస్టు చేయగా, కావలిలో మా అభ్యర్థి నామినేషన్‌ను అడ్డుకోవడంతో పాటు ప్రశ్నించిన ఎమ్మెల్యేపై కూడా పోలీసులు దాడికి దిగిన పరిస్థితి ఉంది. గుడివాడలో అన్ని పత్రాలు సక్రమంగా సమర్పించిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించేందుకు ప్రయత్నిస్తుండగా, అధికార పార్టీ అభ్యర్థుల తప్పులున్న నామినేషన్లను మాత్రం అనుమతిస్తున్నారు. పోలీసులే కాకుండా రిటర్నింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బంది కూడా అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లాం. ఎన్నికల సమయంలో వైఎస్సార్‌సీపీ నాయకుల కుటుంబాలపై సోషల్ మీడియాలో మహిళలను కించపరిచేలా జరుగుతున్న దుష్ప్రచారంపై ఇప్పటికే విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులకు, డీజీపీ కార్యాలయానికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు. దీనిపైనా ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకుని పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాం.


అక్రమ కేసుల్లో ఇరికించి భయపెడుతున్నారు : మలసాని మనోహర్ రెడ్డి, పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు

మున్సిపల్, పంచాయతీ ఎన్నికలు ప్రారంభమైనప్పటి నుంచి కూటమి ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్ష అభ్యర్థులను అడ్డుకునేందుకు కొత్త కుట్రలకు తెరతీసింది. బలమైన అభ్యర్థులపై బైండోవర్ కేసులు పెట్టడం, అక్రమంగా గంజాయి లేదా ఇతర కేసుల్లో ఇరికించడం, పోలీసులే ఫోన్ చేసి పోటీ చేస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందని బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. నామినేషన్ల నుంచి ఉపసంహరణల వరకు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రస్తుత ఎమ్మెల్యేలను హౌస్ అరెస్టులు చేస్తూ, అధికార పార్టీ నాయకులకు మాత్రం స్వేచ్ఛనిస్తున్నారు. స్క్రూటినీ సమయంలో అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నప్పటికీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను చించివేసి తిరస్కరించడం, అధికార పార్టీ అభ్యర్థుల పత్రాల్లో తప్పులున్నా అనుమతించడం వంటి అక్రమాలు జరుగుతున్నాయి. ఉపసంహరణల సమయంలో అభ్యర్థులను కిడ్నాప్ చేయడం, ప్రపోజర్లను బెదిరించి సంతకాలు చేయించడం, కొన్నిచోట్ల అభ్యర్థుల ప్రమేయం లేకుండానే ఉపసంహరణ పత్రాలు సమర్పించడం వంటి కుట్రలు కూడా చోటుచేసుకున్నాయి. రాయచోటి, పల్నాడు, అన్నమయ్య జిల్లాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులను హౌస్ అరెస్టులు చేయడం, అరెస్టుల పేరుతో తిప్పడం వంటి ఘటనలతో పాటు ఎన్నికల అక్రమాలకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరాం. ఈ నెల 15, 16, 17 తేదీల్లో తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో జరిగిన అక్రమాలు, అధికారుల ఏకపక్ష వ్యవహారాలపై ఆధారాలతో ఫిర్యాదు చేశాం. బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేసి, రెండో, మూడో విడత ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకోకపోతే చట్టపరంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని వైసీపీ నేతలు స్పష్టం చేశారు.

అక్వాన్ ఎఫెక్ట్..

మొదటి పేజీ తరువాయి

పలుచోట్ల సముద్రపు నీరు 50 మీటర్ల నుంచి 200 మీటర్ల వరకు ముందుకు చొచ్చుకువచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు సముద్రంలోకి చేపలవేటను తక్షణమే నిలిపివేశారు. జువ్వలదిన్నె హార్బర్‌లో 80కి పైగా మరబోట్లను సురక్షితంగా లంగరు వేశారు. తీర ప్రాంతంలో కృష్ణపట్నం పోర్టులో 3వ నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికార యంత్రాంగం పటిష్ట రక్షణ చర్యలు చేపట్టింది. మరోవైపు ఈ తుపాను వర్షాలతో సోమశిల, కండలేరు జలాశయాలు నిండితే తాగు, సాగునీటి కష్టాలు తీరుతాయని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు. **ప్రజాభూమి ప్రతినిధి, నెల్లూరు :**



దక్షిణ, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుపాను మరింత బలపడుతోంది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 3 కిలోమీటర్ల వేగంతో కదిలిన ఈ తుపాను, మంగళవారం సాయంత్రానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ వెల్లడించారు. ప్రస్తుతానికి ఇది చెన్నైకి 610 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 660 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 670 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 790 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ముంచుకొస్తున్న తుపాను ముప్పును దృష్టిలో ఉంచుకుని రైతులు వ్యవసాయ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులు హెచ్చరించారు. తుపాను ప్రభావంతో నెల్లూరు జిల్లా తీరంలో సముద్రం తీవ్ర అల్లకల్లోలంగా మారింది. గంటగంటకూ అలల ఉద్ధృతి పెరుగుతోంది.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
బుధవారం, నవంబర్ 18, 2026

ఏకగ్రీవం వద్దు ఎన్నికలే మేలు

❖పోటి జరగకపోతే పనులు జరగడం లేదు?❖15 ఏళ్ళుగా పంచాయతీ



ఏకగ్రీవం చేస్తుంటే గ్రామ అభివృద్ధి మాత్రం సూన్యం

❖నాగాయలంక మండలం వక్కపట్లవారిపాలెం గ్రామ పంచాయతీ వాసుల ఆవేదన

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

మూడు దఫాలుగా అంటే 15 ఏళ్ళుగా ఎన్నికలు జరగకుండా పంచాయతీ ఏకగ్రీవం చేస్తుంటే సర్పంచ్ తమను పట్టించుకోవడంలేదని గ్రామం ఎటువంటి అభివృద్ధి చందడం లేదని ఒకటో వార్డు ఎస్సీ కాలనీ వాసులు ఆందోళన నిర్వహించారు. అభివృద్ధి పేరుతో పంచాయతీ ఎన్నికలు రద్దు చేసుకుని ఏకగ్రీవంగా అభ్యర్థిని ఎన్నుకుంటే వారు తమ సమస్యలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ మహిళలు కాళీ నీటి బిందెలతో నిరసన చేశారు. గ్రామానికి సరైన రోడ్డు వీధిలైట్లు త్రాగునీరు డ్రైనేజీ వంటి సదుపాయాలు లేక అవస్థలు పడుతున్నామని అందువల్ల ఈసారి పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవానికి వ్యతిరేకంగా పోటీ చేస్తామని లేదా ఎన్నికలు బహిష్కరిస్తామని గ్రామస్తులు తెలిపారు.



20న గుడివాడ లో జాబ్ మేళా



నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి... జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నంః

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.20.11.2026 శుక్రవారం నాడు ఉదయం 09:00 గంటలకు గుడివాడలోని ముగ్గు బజార్ సెంటర్, ఓల్డ్ కరెంట్ ఆఫీస్ రోడ్డులో ఉన్న రెడ్సన్ ఫౌండేషన్ – డిడియుజికెవై శిక్షణ కేంద్రంలో "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తెలియజేశారు.ఈ జాబ్ మేళాలో యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, హెటేరో లాబ్స్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్, రాజేంద్ర ఎనర్జీ పవర్ సొల్యూషన్స్, జడ్ ఎఫ్ కమర్షియల్ ఇండియా లిమిటెడ్, ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ, టాటా ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, కురకు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, అడేక్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎల్విన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, బ్లూస్టార్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని, 400కు పైగా వివిధ ఉద్యోగాలకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి. నరేష్ కుమార్ గారు తెలిపారు.ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, ఏదైన డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము మరియు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, నవంబర్ 20న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https:// naipu nyam.ap.gov.in వెబ్సైట్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సద రు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫారమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయి న ఫోన్ నంబర్, పాన్ కార్డు మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివ రాలకు 98488 19682, 84648 53703, 95732 78755 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

మేయర్ దంపతులకు ఎంపీ బాలశౌరి అభినందనలు



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నంః

మచిలీపట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మచిలీపట్టణం కూటమి తరపున మేయర్‌గా ఘన విజయం సాధించిన అబ్దుల్ అబీదా, హసీం బేగ్ దంపతులు మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన మేయర్‌గా విజయం సాధించిన అబ్దుల్ అబీదా ని ఎంపీ బాలశౌరి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. నగర అభివృద్ధికి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కృషి చేయాలని కోరారు.

22న పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు



❖గుడివాడ, తాడిగడప మున్సిపాలిటీల్లో ఎన్నికల విధులకు ❖నియమితులైన ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నంః

గుడివాడ, తాడిగడప మున్సిపాలిటీల పరిధిలో నవంబర్ 26, 2026న నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ విధులకు అధికారికంగా నియమితులైన అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు నవంబర్ 22వ తేదీన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కేంద్రాలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తాయని పేర్కొన్నారు. గుడివాడ మున్సిపాలిటీ పరిధిలో అడుసుమల్లి గోపాలకృష్ణయ్య మున్సిపల్ హైస్కూల్‌లో, తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ ఎన్నికల సెల్‌లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.నవంబర్ 26న జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ విధులకు అధికారికంగా నియమితులై, సంబంధిత మున్సిపల్ ఓటరు జాబితాలో పేరు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ఈ సదుపాయాన్ని వినియోగించుకోవడానికి అర్హులని స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు ఫారం-x-ఎ, ఎన్నికల విధులకు నియమించిన ఉత్తర్వులు, ఓటరు గుర్తింపు కార్డు లేదా సూచించిన ఇతర గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.అదేవిధంగా ఓటరు జాబితాలోని తమ పేరు, వార్డు నంబరు, పార్ట్ నంబరు, సీరియల్ నంబరు వివరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. సంబంధిత అధికారులు ఈ వివరాలను పరిశీలించిన అనంతరం ఎన్నికల నిబంధనల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తారని పేర్కొన్నారు.ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద తాగునీరు, కూర్చునే సదుపాయం, విద్యుత్, తగినంత వెలుతురు వంటి మౌలిక వసతులు కల్పించడంతో పాటు అవసరమైన పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. బాధ్యతాయుత అధికారుల పర్యవేక్షణలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ సజావుగా జరిగేలా మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులు, సంబంధిత సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హులైన ఉద్యోగులందరికీ ఈ సమాచారం చేరేలా మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే అసిస్టెంట్ ఏఎంఓ ఆర్. శ్యామ్ సుందర్ రావును 9515311229 నంబరులో సంప్రదించాలని తెలిపారు.

ఎల్ ఐసీలో 1996 రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ద్వారా

రిక్రూట్ అయిన అభ్యర్థులకు పాత పెన్షన్ అమలు చేయాలి

మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల శౌరిని కలిసి ఐసీఈయు ప్రతినిధి బృందం వినతి

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నంః

మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల శౌరిని కలిసి ఐసీఈయు ప్రతినిధి బృందం ఎల్ ఐసీలో 1996 రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ద్వారా రిక్రూట్ అయిన అభ్యర్థులకు పాత పెన్షన్ అమలు చేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా, ఎల్ఐసిలో , 1996 హైదరాబాద్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ద్వారా రిక్రూట్ అయి, 2010 సంవత్సరం తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులకు పాత పెన్షన్ బదులు కొత్త పెన్షన్ అమలు చేస్తున్నారని, ఇది 1996 నోటిఫికేషన్ ద్వారా నియామకాలు పొందిన ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయమని ఐసిఇయు అధ్యక్షులు డి. వాసు పేర్కొన్నారు.ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెం.57 స్ఫూర్తిని ఎల్ఐసిలో కూడా అమలు చెయ్యాలని,పార్లమెంట్ లెజిస్ లేషన్ సబార్డినేట్ కమిటీలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల శౌరి జోక్యం కోరుతూ, ఈ అంశంపై కేంద్రప్రభుత్వంతోనూ, ఆర్థిక మంత్రిత్వ శాఖ(DFS) తోనూ, మాట్లాడాలని, సదరు ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూడాలని, వారికి పాత పెన్షన్ పదకం (OPS)అమలు జరిగేలాగా చూడాలని ఐసిఇయు బృందం రిప్రెసెంట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిఇయు నాయకులు డి. వాసు,జి.కిషోర్ కుమార్, వై.స్వామినాథ్, ఎ.ఎస్.ఎం.ప్రసాద్, ఎస్.వి రత్నారావు, ఎ. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సంజీవరాయ శర్మ — విశ్వనాథ సత్యనారాయణ జయంతోత్సవాలు

ప్రతిభావంతులైన తెలుగు మహనీయుల సేవలను స్మరించుకున్న ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం

ప్రజాభూమి రీజనల్ రిపోర్టర్, కృష్ణా

తెలుగు సాహితీ రంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన తొలి జ్ఞానపీఠ పురస్కార గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ, పుట్టుకతోనే అంధుడై నప్పటికీ గణితంలో అసాధారణ ప్రతిభను చాటు తూ పదివేల గణితావధానాలు చేసిన లక్కోజు సంజీవరాయ శర్మ తెలుగువారిగా జన్మించడం మనందరికీ గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్య క్షుడు కోసూరి రాజశేఖర్ అన్నారు.ఆంధ్రప్ర దేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో విజయ వాడ బందర్ రోడ్డులోని రామ్మోహన్ గ్రంథాలయ ప్రాంగ ణంలో ఉన్న అటల్ బిహారీ వాజ్‌పేయి విజ్ఞాన కేంద్రంలో విశ్వనాథ సత్యనా రాయణ, లక్కోజు సంజీవ రాయ శర్మ జయంతో త్సవాలను ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళారత్న డాక్టర్ భవిరి రవి ఆహ్వానం మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి కోసూరి రాజశేఖర్ అధ్యక్షత వహించారు.ఈ వేడుకలకు విశ్వనాథ సత్యనారాయణ మనవడు ముఖ్య అతిథిగా, లక్కోజు సంజీవరాయ శర్మ కుమారుడు లక్కోజు సుబ్బారాయుడు విశిష్ట అతిథిగా, కృష్ణా జిల్లా రెడ్‌క్రాస్ కార్యదర్శి భవరి శంకరనాథ్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. గరికపాటి రామమూర్తి, అక్కిపెద్ది వెంకటరమణ, డాక్టర్ బి. అప్పారావు, ఏపీపీఎస్సీ అదనపు కార్యదర్శి నరసింహమూర్తి తదితరులు పాల్గొ న్నారు. కార్యక్రమంలో భాగంగా సమన్వయకర్త గరికపాటి రామమూర్తి రూపొం దించిన విశ్వనాథ సత్యనారాయణ శతకాల శ్రవణ పేటికను అతిథులు ఆవిష్కరించారు.

ఈ సంద ర్భంగా విశ్వనాథ సత్యనా రాయణ మనవడు మాట్లాడుతూ, తన తాత రచనా శైలి అద్వితీయమని, తెలుగు సాహి త్యానికి ఆయన కొత్త శోభను తీసుకొచ్చారని పేర్కొన్నారు. అటు వంటి మహనీయుడికి మనవ డిగా జన్మించడం తన అదృష్టమని అన్నారు. లక్కోజు సంజీవరాయ శర్మ కుమా రుడు సుబ్బా రా యుడు మాట్లాడుతూ, తన తండ్రి పుట్టుకతోనే అంధుడైనప్పటికీ, సోదరి సహకా రంతో అంకెలను అభ్యసించి గణితంలో అసాధా రణ ప్రతిభను కనబరిచారని వివరించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన గణిత మేధావిగా పదివేల గణితావధానాలు నిర్వహించిన సంజీవ రాయ శర్మ జన్మదిన వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికా రికంగా నిర్వహించాలని సభాముఖంగా కోరారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పుర



స్కారం అందుకున్న విజయనగరం జిల్లాకు చెందిన కవులూరి రాజేష్‌ను సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలు డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతి, కొండ పర్తి కృష్ణవేణి, కె. గంగ, ఎం. రాంప్రదీప్‌లను సన్మానించారు. విశ్వనాథ సత్యనారాయణ స్మార క పురస్కారాలను సముద్రాల మాధవ శ్రీని వాస్, విశ్వనాథుని శంకరాచారి, ఎన్.సి. హెచ్. రఘుకుమార్, దివ్వెల వెంకట నరసయ్యలకు అందజేశారు. సంజీవ రాయ శర్మ స్మారక పుర స్కారాలకు ఎంపికైన శ్రీరాములు కృష్ణమాచా ర్యులు, చెన్నోజు శేషకుమా ర్‌లను ఘనంగా సత్కరించారు.తన మిమిక్రీ ప్రదర్శనలతో సభికు లను ఆద్యంతం అలరించిన ప్రముఖ మిమిక్రీ కళాకారుడు బాబురావుకు కమిటీ 'స్వర ప్రాజ్ఞ' బిరుదును ప్రదానం చేసింది. తెలుగు సాహిత్యం, గణిత శాస్త్ర రంగాలకు విశేష సేవలందించిన మహనీయుల జీవి తాలను, ప్రతిభను నేటి తరానికి పరిచయం చేయడంతోపాటు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహించ డమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని నిర్వాహ కులు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రా హ్మణ సేవా సంఘం రాష్ట్ర కోశాధికారి కంచనపల్లి గురుబ్రహ్మాచారి వందన సమర్పణతో కార్య క్రమం ముగిసింది.



ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విద్యార్థులకు వక్తృత్వ, చెస్ పోటీలు – నాయకత్వ లక్షణాలపై మోటివేషన్ క్లాస్

ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు
విద్యార్థులకు వక్తృత్వ, చెస్ పోటీలు – నాయకత్వ లక్షణాలపై మోటివేషన్ క్లాస్

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నంః

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం, మచిలీపట్నంలో మంగళవారం ఉదయం విద్యార్థినీ విద్యార్థులకు వక్తృత్వ, చెస్ పోటీలు నిర్వహించారు. వి ద్యా ర్థుల వయస్సు, తరగతు ల వారీగా వివిధ అం శాల పై పోటీలు నిర్వహించారు. జూని య ర్స్: డి జిటల్ గ్రం థా లయాల ప్రాముఖ్య త. సీనియర్స్: వికసిత్ భారత్ – 2047.ఇంట



రీడియట్: కృత్రిమ మేధస్సు (ఏఐ)ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు: వి. హేమాన్య – 7వ తరగతి (జూనియర్); జె. హర్షిత – 7వ తరగతి (జూనియర్); సి.హెచ్. వాహిని శ్రవ్య – 9వ తరగతి (సీనియర్); కె. వర్షిత – 9వ తరగతి (సీనియర్)చెస్ పోటీలు: వక్తృత్వ పోటీల అనంతరం విద్యా ర్థులకు చెస్ పోటీలు నిర్వహించారు.సీనియర్స్: జి. జయవర్ధన్ – 9వ తరగతి; టి. దేవాన్ష్ – 9వ తరగతిజూనియర్స్: ఎన్. సాయి ప్రీతం – 7వ తరగతి; బి. సిద్ధార్థ వర్మ – 7వ తరగతి; పి. నిరేహ – 7వ తరగతి ఈ సందర్భంగా సవరం వెంకటేశ్వరరావు విద్యార్థులకు నాయకత్వ లక్షణాలపై మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. "నేర్చుకోవడానికి చదవండి – నాయకత్వం వహించ డానికి నేర్చు కోండి" అనే సందేశంతో నాయకత్వ లక్షణాలు, వాటి అవశ్యకత, విద్యార్థి దశలోనే నాయ కత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ఉదాహ రణలతో విశదీకరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా రచయిత్రి, అధ్యాపకురాలు కె. ఉమా కోటేశ్వరమ్మ, చెస్ అకాడమీ నిర్వాహకు రాలు మానస, డిప్యూటీ లైబ్రేరియన్ బీరం వెంకటరమణ, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు.రేపటి కార్యక్రమాలు: నవంబర్ 18వ తేదీ ఉదయం విద్యార్థులకు శ్లోకాల పోటీలు, స్కిట్స్ పోటీలు నిర్వహించనున్నట్లు మచిలీపట్నం గ్రంథాయ సంస్థ డిప్యూటీ లైబ్రేరియన్ బీరం వెంకటరమణ తెలిపారు.

నూరుద్దీన్ పేటలో ఫీవర్ సర్వే



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నంః

మచిలీపట్నంలోని యూపిహెచ్‌సి వర్రే గూడెం పరిధిలో నూరిద్దీన్ పేటలో మంగళవారం ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్స్ రాఘవేంద్ర రావు, భట్రాజు సూరిబాబు, ఏఎన్ఎం సుజాత, హెల్త్ అసిస్టెంట్ ప్రకాష్, ఆశ వర్కర్స్ శ్రవంతి, అన్నమ్మ పాల్గొన్నారు.

కృష్ణా విశ్వవిద్యాలయ 9వ స్నాతకోత్సవం వాయిదా

- డిగ్రీల దరఖాస్తుల సమర్పణకు డిసెంబర్ 20, 2026 వరకు గడువు పొడిగింపు

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నంః

కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గతంలో 2026 నవంబర్ 5వ తేదీన నిర్వహించవలసిన 9వ స్నాతకోత్సవం పరిపాలనా కారణాల వల్ల 2027 జనవరి 5వ తేదీకి వాయిదా వేయబడినది. ఈ నేపథ్యంలో, 9వ స్నాతకోత్సవంలో డిగ్రీలు పొందేందుకు దరఖాస్తులు సమర్పించడానికి గతంలో నిర్ణయించిన చివరి తేదీని పొడిగిస్తూ, 2026 డిసెంబర్ 20వ తేదీని చివరి తేదీగా నిర్ణయించినట్లు విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఒక ప్రకటనలో తెలిపారు.2025 మార్చి 1వ తేదీ నుండి 2026 నవంబర్ 30వ తేదీ వరకు తమ సంబంధిత కోర్సుల పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ ఈ స్నాతకోత్సవంలో డిగ్రీలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.ఇప్పటివరకు దరఖాస్తులు సమర్పించని అర్హులైన విద్యార్థులు విశ్వవిద్యాలయం వెబ్సైట్లో ' పొందుపరిచిన సూచనలు, నిర్దేశిత విధానాన్ని అనుసరించి 2026 డిసెంబర్ 20వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఇప్పటికే దరఖాస్తులు సమర్పించిన విద్యార్థులు మరలా దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు. అర్హులైన విద్యార్థులందరూ ఈ గడువు పొడిగింపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్ణీత గడువు అనంతరం మరలా గడువు పొడిగించబడదని విశ్వవిద్యాలయం తెలియజేసింది.మరిన్ని వివరాల కోసం కృష్ణా విశ్వవిద్యాలయం అధికారిక వెబ్సైట్ www.kru.ac.in సందర్శించవలసినదిగా ఒక ప్రకటనలో కోరారు.

ఎంపీ బాలశౌరిని కలసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్..

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నంః

మచిలీపట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంనందు మంగళవారంనాడు కృష్ణా జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ వాసంశెట్టి సుభాష్, కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గురుమూర్తి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమ్మాలపాటి శ్రీధర్ స్థానిక సంస్థల ఎన్నికలను గూర్చి మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్తలు బండి రామకృష్ణ, మండలి వెంకట రామ్ కూడా పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం 18 నవంబర్ 2026



మాదకద్రవ్యాల నివారణ, యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన

ప్రజాభూమి ఏలూరు

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగ నివారణ,యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఈగల్ సెల్ జిల్లా ఇన్‌చార్జి బి. ఉదయభాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత ఆరోగ్యపరంగా,ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల వినియోగం ఎక్కడైనా గుర్తిస్తే 1972 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.అలాగే ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు.అనంతరం రెడ్‌క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ ప్రియాంక అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ చేసే విధానాన్ని విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం. సుబ్బారావు,ఏలూరు వన్‌టౌన్ ఎస్ఐ వంశీ అలెగ్జాండర్, డీటీఆర్‌బీ ఎస్ఐ కె.రాంబాబు,శక్తి సభ్యులు,అధ్యాపకులు టి. వెంకట దుర్గాప్రసాద్,డాక్టర్ విజయకుమార్ పాల్గొన్నారు.

పిచ్చుకల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు మేయర్ రెడ్డి అప్పలనాయుడు



ప్రజాభూమి ఏలూరు

చొదిమళ్ల గ్రామానికి చెందిన ప్రముఖులు పిచ్చుకల నాగేశ్వరరావును ఏలూరు నగర మేయర్ రెడ్డి అప్పలనాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావుతో మేయర్ ఆత్మీయంగా మాట్లాడి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.తనకు అందించిన సహకారం, ప్రోత్సాహం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలు విషయాలపై ఇరువురి మధ్య ఆత్మీయ సంభాషణ జరిగింది. పరస్పర గౌరవాభిమానాలతో సాగిన ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.

ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేస్తే కఠిన చర్యలు



ప్రజాభూమి ఏలూరు

విధి నిర్వహణలో ఉన్న ఏపీఎస్ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేయడం శిక్షార్హమైన నేరమని హెచ్చరిస్తూ రూపొందించిన స్టిక్కర్లను ఏలూరు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ (డీపీటీఓ) ఎస్.కె. షబ్నం ఆవిష్కరించారు.ఇటీవల బస్సు ప్రయాణాల్లో కొందరు ప్రయాణికులు సహనం కోల్పోయి ఆర్టీసీ సిబ్బందిపై భౌతిక దాడులకు పాల్పడుతున్న నేపథ్యంలో ఉద్యోగుల్లో భయాందోళనలు తొలగించి, వారికి మనోధైర్యం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులకు పాల్పడితే సంబంధిత చట్టాల ప్రకారం ఒకటి నుంచి పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ స్టిక్కర్లను ఏలూరు జిల్లా పరిధిలోని అన్ని ఆర్టీసీ డిపోలలో బస్సులకు అంటించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీపీటీఓ ఎస్.కె.షబ్నంతో పాటు ఇతర ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

19న కాజులూరులో ప్రత్యేక సమావేశం

- మండల పరిషత్ కార్యవర్గం ప్రమాణస్వీకారం
- ఎంపిడిఓ రాంబాబు

ప్రజాభూమి ప్రతినిధి, కాజులూరు



స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ముగియడంతో మండల ప రిధిలో నూతనంగా ఎన్నికైన ఎంపిటిసి సభ్యులతో 19వ తే దీ గురువారం, మండల పరిషత్ కార్యాలయ సమావేశ మం దిరం నందు మండల ప్రత్యేక అధికారి ఆర్. విజయ రాజు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం క్రింది షెడ్యూల్ ప్రకారం నిర్వ హించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిజె. రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత మండల ప్రజాపరిషత్ కో ఆప్టెడ్ సభ్యుని నామినేషన్ ఉదయం 10 గంటల లోపు నామినేషన్ పత్రాలు పరిశీలన ఉదయం10. గంటల నుండి మధ్యాహ్నం 12.గంటలకు నామినేషన్లు ఉప సంహరణ మధ్యాహ్నం 1. గంట లోపు పరిపాలన ప్రమాణ స్వీకారానికి మరియు కో-ఆప్టెడ్ సభ్యుని ఎంపిక మధ్యాహ్నం 1.గంటకు జరుగుతుందని పేర్కొన్నారు.

అనంతరం మండల ప్రజా పరిషత్, అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు ఎన్నిక మధ్యాహ్నం గం.3.00 నుండి ఈ ప్రత్యేక సమావేశానికి ముందు మండల కో- ఆప్టెడ్ సభ్యుని ఎన్నిక, మండల పరిషత్ అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు ఎన్నిక నిర్వహించి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించబడునని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి అమలాపురం పార్లమెంట్ సభ్యులు హరీష్ మాధుర్, శాసన సభ్యులు, మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆహ్వానించడం జరిగినదని తెలియజేశారు.

చైర్‌పర్సన్‌తో పాటు 44 వార్డుల్లో కూటమి జెండా ఎగరాలి!

- ప్రతి గడపకూ అభివృద్ధి, సంక్షేమాన్ని తీసుకెళ్లండి
- కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని కార్యకర్తలకు మంత్రి నిమ్మల రామానాయుడు దిశానిర్దేశం

ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు



మున్సిపల్ ఎన్నికల్లో చైర్‌పర్సన్‌తో పాటు 44 వార్డుల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా కష్టపడి పనిచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో బూత్ స్థాయి నుంచి గడపగడపకూ వెళ్లి కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పాలకొల్లు అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే కూటమి అభ్యర్థులకే ఓటు వేయాలనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. ఈనెల 26న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం పాలకొల్లులోని తన కార్యాలయంలో కూటమి మున్సిపల్ అభ్యర్థులు, ఇటీవల విజయం సాధించిన. జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, కూటమి పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులతో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి మాట్లాడారు. ముందుగా కుటమి తరఫున పోటీచేసే మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి ఉషారాణి, వైస్ చైర్మన్ అభ్యర్థిగా జక్కంపూడి కుమార్, కౌన్సిలర్ అభ్యర్థులను పరిచయం చేశారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచార సరళిపై మంత్రి నిమ్మల దిశానిర్దేశం చేశారు. పార్టీ పట్ల నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసే సామాన్య కార్యకర్తలకు తగిన గుర్తింపు, పదవులు లభిస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి ఉషారాణి ఎంపికే నిదర్శనమన్నారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి వివిధ పదవుల్లో 40 ఏళ్లుగా పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తున్న జీవి సతీమణి ఉషారాణికి అవకాశం కల్పించామన్నారు. గత రెండున్నరేళ్లలో పాలకొల్లు నియోజకవర్గానికి రూ.1,275 కోట్ల నిధులు తీసుకొచ్చి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. టిడ్కో గృహాల కాలనీ, 100 పడకల ప్రభుత్వాసుపత్రి, దమయపర్తి డ్రెయిన్, ఎన్టీఆర్ కళాక్షేత్రం, నారా చంద్రబాబునాయుడు పార్కు, అబ్దుల్ కలాం పార్కు, డాక్టర్ అంబేడ్కర్ భవనం, గౌడ శెట్టిబలిజ కల్యాణ మండపం, ముస్లిం షాదీఖానా, 27వ వార్డులో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్, కొత్త మంచినీటి చెరువు, దీర్ఘకాలిక డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం, విజ్జేశ్వరం నుంచి స్వచ్ఛమైన తాగునీటి సరఫరా వంటి శాశ్వత అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలన్నారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో పాలకొల్లులో చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు జరగలేదని, ప్రజా సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కూటమి సమన్వయంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి జరుగుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, జనసేన నాయకులు బోనం చినబాబు, తుల రామలింగేశ్వరరావు, బిజెపి నాయకులు కొల్లి కొండ ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

లింగపాలెం సమీపంలో పెద్దపులి సంచారం

- అటవీ శాఖ అధికారిక ముందస్తు హెచ్చరిక

ప్రజాభూమి బ్యూరో ఏలూరు జిల్లా.



ఏలూరు జిల్లా, లింగపాలెం సమీపంలో పెద్దపులి సంచారం నేపథ్యంలో ప్రజలకు అప్రమత్తత, భద్రత, రక్షణ చర్యలపై అటవీ శాఖ అధికారులు ప్రజలకు సూచనలు చేశారు. ఏ లూరు జిల్లా, లింగపాలెం సమీపంలోని వ్యవసాయ పొలాల్లో ఒక పెద్దపులి ఉన్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారని, ప్రస్తుతం దాని ఉనికి (లొకేషన్) ఆధారంగా పరిసర గ్రామాల ప్రజల భద్రత దృష్ట్యా ఈ ముందస్తు హెచ్చరిక జారీ చేయబ డుతోందని జిల్లా అటవీశాఖాధికారి పి .వి. సందీప్ రెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పటికే స్థానిక రెవెన్యూ, పోలీ సు శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,. అన్ని విభాగాలు పూర్తి సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. అటవీ రేంజ్ అధికారి ఆధ్వర్యంలో అటవీ శాఖ సిబ్బంది నిరంతరం ఆ ప్రాంతంలోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నా రని, పెద్దపులి కదలికలను ఎప్పటికప్పుడు ఖచ్చితంగా గుర్తిం చేందుకు (వైర్‌లెస్ రేడియో ఫ్రీక్వెన్సీ) పరికరాల ద్వారా నిరం తర ట్రాకింగ్ నిర్వహిస్తున్నామన్నారు. పెద్దపులికి ఎటువంటి హాని కలగకుండా, సురక్షితంగా మత్తుమందు ఇచ్చి బంధిం చేందుకు (ట్రాంక్విలైజింగ్) పూణే నుండి కూడా ప్రత్యేక నిపుణులైన రెస్క్యూ బృందాన్ని రప్పించడం జరిగిందని తెలియజేశారు.ఆ బృందం ఇప్పటికే అవసరమైన పరికరాలతో బయలుదేరి వస్తోందని వీరితో ప్రత్యేక రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తామన్నారు. అటవీ, పోలీసు, రెవెన్యూ సిబ్బంది పూర్తి స్థాయిలో రంగంలో ఉన్నందున ప్రజలు ఎవరూ భయపడా ల్సిన అవసరం లేదన్నారు. పెద్దపులి ఉన్న పొలం వైపు, దాని చుట్టుపక్కల ప్రాంతాలకు ప్రజలు, యువకులు గుంపులుగా వెళ్లడం లేదా చూడటానికి ప్రయత్నించడం పూర్తిగా నిషేధించ బడిందన్నారు. పెద్దపులిని బెదిరించడం, కేకలు వేయడం లేదా రాళ్లు విసరడం వంటివి చేస్తే అది ఆందోళన చెంది జ నావాసాల్లోకి వచ్చే ప్రమాదం ఉందన్నారు. లింగపాలెం పరిస ర ప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయ కూలీలు తదుపరి ఆదేశా లు వచ్చే వరకు పొలాల వైపు వెళ్లవద్దని, పశువుల కాపరులు కూడా అటువైపు వెళ్లవద్దని ఆయన కోరారు. సోషల్ మీడి యాలో వచ్చే అసత్య ప్రచారాలను, పాత వీడియోలను నమ్మ వద్దని, కేవలం అటవీ , పోలీసు అధికారులు ఇచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ, రెస్క్యూ ఆపరేషన్ సజావుగా సాగేం దుకు అధికార యంత్రాంగానికి పూర్తి సహకారం అందించా లని డిఎఫ్ఓ సందీప్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఇద్దరూ ఒకే ఇంటివారు .. పోటీ చేసే పార్టీలు వేరు !

- బుట్టాయగూడెం రెండవ వార్డులో ఆసక్తికర పోటీ

.ప్రజాభూమి, బుట్టాయగూడెం



బుట్టాయగూడెం గ్రామ పంచాయతీ 2వ వార్డు ఎన్నిక ఇప్పుడు మండల వ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది. కారణం ఇక్కడ పోటీ చేస్తున్నది ఎవరో కాదు, ఒకే ఇంటి అక్కాచెల్లెళ్లు ! అక్క కూరంవెంకాయమ్మ, చెల్లి ఆశి బేబీ రాణి. వీరిద్దరూ తూర్పు రేగులగుంట గ్రామానికి చెందినవారు. స్వయానా ఒక తల్లి బిడ్డలు. ఇద్దరూ 2వ వార్డు వార్డు మెంబర్ పదవి కోసం బరిలోకి దిగారు. అయితే విశేషం ఏమిటంటే, అక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో, చెల్లి ఆశి బేబీ రాణి జనసేన పార్టీ మద్దతుతోపోటీ చేయడం. ఇంట్లో అక్కాచెల్లెళ్లుగా ఎంతో అన్యోన్యంగా ఉండే వీరిద్దరూ, ఇప్పుడు రాజకీయంగా ప్రత్యర్థులుగా మారారు. అక్క కూరం వెంకాయమ్మ ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికలలో బుట్టాయగూడెం – 1 ప్రాదేశిక నియోజకవర్గం నుండి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. అక్క వెంకాయమ్మ తనకు అనుభవం, సేవా భావం ఉందని, ప్రజలు తనకు మద్దతు తెలుపుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా చెల్లి బేబీరాణి తనకు అండగా యువత నిలుస్తారని, మార్పు కోసం ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నానని చెప్పారు.”ఇంట్లో మేం అక్కాచెల్లెళ్లం, బయట రాజకీయంగా ప్రత్యర్థులం అంటున్నారు. గెలిచేది ఎవరైనా, వార్డు అభివృద్ధే తమ లక్ష్యం” అని అక్క చెల్లెల్లు ఇద్దరూ చెబుతుండటం విశేషం.

అక్వాన్ తుఫాన్ ముందస్తు సహాయక చర్యలుపై

జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి నూజీవీడు



అక్వాన్ తుఫాన్ ముందస్తు సహాయక చర్యలుపై వర్చువల్ లో జిల్లా యంత్రాంగంతో మంగళవారం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచారపౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సమీక్షించారు. ఈనెల 20వ తేదీ మధ్యాహ్నం నెల్లూరు మరియు తుని మధ్య తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసిందని అన్నారు. ధీటుగా ఎదుర్కొనేందుకు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రాణ,ఆస్తి, మూగజీవాలు, వివిధ పంటలు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలకు వైద్యసదుపాయాలతో పాటు దగ్గరలో ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేయించాలని సూచించారు.ఎన్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను జిల్లాల్లో మోహరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలు జారీచెయ్యాలని ఆదేశించారు. తుఫాన్ కారణంగా వివిధ రకాలు పంటలు నష్టపోకుండా పంట రక్షణ చర్యలుపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. మారుమూల గ్రామాల్లో ప్రజలకు తుఫాన్ హెచ్చరికలు ఎప్పటికప్పుడు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సహాయక చర్యల్లో ఎటువంటి లోపాలు లేకుండా ప్రభుత్వ ప్రతిష్టను పెంచే విధంగా సహాయ చర్యలు చేపట్టాలని సూచించారు.కూలిన చెట్లను, తెగిన విద్యుత్తు వైర్లతో ప్రమాదాలు జరగకుండా చూడాలని, త్రాగునీరు, మెడికల్ క్యాంపులు, విద్యుత్తు సరఫరా, రవాణా వ్యవస్థలు, శానిటేషన్, ఆటంకం వాటిల్లిన తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు.

పాలకొల్లు పురపోరులో నామినేషన్ల జోరు

- వార్డు సభ్యులు 349,ఛైర్పర్సన్ 24 నామినేసన్లు దాఖలు

ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పురపాలక సంఘం పాల కవర్గ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ సోమవారంతో ముగి సింది. మొత్తం 44 వార్డులకు, చైర్ పర్సన్ పదవులకు ఎన్ని కలు జరగనున్నాయి. మొత్తం నామినేషన్ లు 349 కాగా కూటమి తరుపున..44. వార్డులకు.. 164అభ్యర్థులు నామి నేషన్ దాఖలు చేశారు. వైసీపీ తరపున వార్డులకు.97. మంది, జనసేన 32,బీజేపీ 15,బి ఎస్ పి 3,కాంగ్రెస్ 6,సిపిఎం 3,ఆర్ పి ఐ 1,ఇండిపెండెన్స్ 28నామినేషన్ దాఖలు చేశారు. చైర్ పర్సన్ కు కూటమి అభ్యర్థిలు టిడిపి తరఫున..10 మంది వైసీపీ తరపున అభ్యర్థులు..3 మంది,కాంగ్రెస్ 2 గురు, తెలుగు జనత పార్టీ 1,రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా 1,ఇండిపెండెంట్ లు 7నామినేషన్లు దాఖలు చేశారు.

కూటమి అభ్యర్థులు పేర్లు ఇవే : చైర్మన్ అభ్యర్థి : ఆబోతుల ఉషారాణి – టీడీపీ

44 వార్డు కౌన్సిలర్ కూటమి అభ్యర్థులు

1 వ వార్డు కు చొక్కాకుల వెంకటలక్ష్మి – టీడీపీ టీడీపీ 2 మన్యాల మాధవి – టీడీపీ

3 కలిశెట్టి అంజలి – టీడీపీ

4 జక్కంపూడి కుమార్ – బీజేపీ (వైస్ చైర్మన్)

5 బేరం శ్రీరామచంద్రమూర్తి – టీడీపీ

6 తెలనాకుల హిమ సుందరి – టీడీపీ

7 బుద్ధ జయలక్ష్మి – టీడీపీ

8 మీసాల దేవి – టీడీపీ

9 వల్లభు శ్రీనివాసరావు – టీడీపీ

10 పీతల వెంకట ఆనంద్ కుమార్ – టీడీటీడీపీ

11 బుగ్గే మణిరత్నం – టీడీపీ

12 కలవగుంట మణికంఠ స్వామి – టీడీపీ

13 పాముల రజిని కుమార్ – టీడీపీ

14 చెరుకూరి రామాంజనేయులు (అంజిబాబు) – టీడీపీ

15 గంటా శ్రీనివాస రావు – టీడీపీ

16 బత్తుల రాజు – టీడీపీ

17 దొడ్డ సురేష్ – టీడీపీ

18 ఉన్నమట్ల కబర్ది – బీజేపీ

19 యేనుమల నాగేశ్వరరావు – జనసేన

20 త్సవటపల్లి శ్రీదేవి – టీడీపీ

21 అడపా వెంకట సత్యనారాయణ (కొండయ్య) – జనసేన

22 గవర వెంకట సీతామహాలక్ష్మి – బీజేపీ

23 మారెళ్ళ చంద్రిక దేవి – టీడీపీ

24 కుంపట్ల దీప్తి – జనసేన

25 శ్రీకాకోళ్ళపు వెంకటేశ్వరరావు – టీడీపీ

26 కొర్ర గింజల వరలక్ష్మి – టీడీపీ

27 సెట్టెం దేవి – టీడీపీ

28 పొట్నూరి శ్రీనివాసరావు – టీడీపీ

29 యాదం రెడ్డి సూర్య కుమారి – జనసేన

30 ధనాని నీలవేణి – టీడీపీ

31 శిడగం లక్ష్మి – జనసేన

32 బూసి రజిని – టీడీపీ

33 బూర్లి వెంకట రమేష్ – జనసేన

34 చవ్వాకుల నరేష్ – జనసేన

35 బాలి పద్మావతి – టీడీపీ

36 అన్నాబత్తుల లక్ష్మి – టీడీపీ

37 సలాది సత్తియ్య నాయుడు – టీడీపీ

38 బుద్ధరాజు విజయలక్ష్మి – టీడీపీ

39 వేగేశ్న అరుణ – టీడీపీ

40 నీల్లా వీరభద్రరావు – టీడీపీ

41 దొంగ వెంకట త్రిమూర్తి సత్యనారాయణ – టీడీపీ

42 కనపర్తి సత్యవతి – టీడీపీ

43 బీరా వెంకటరమణ – టీడీపీ

44 వ వార్డు కు కిలారి రామారావు – టీడీపీ తరపున నామినేషన్లు దాఖలు చేశారు.

ప్రజాభూమి
కోనసీమ
5
బుధవారం 18 నవంబర్ 2026

రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

- నూతన చైర్మన్, కౌన్సిలర్లను పరిచయం చేసిన ఎమ్మెల్యే

ప్రజాభూమి,ప్రత్తిపాడు

ఇటీవల జరిగిన ఏలేశ్వరం నగర పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. కాకినాడలోని అచ్చంపేట వద్ద ఉన్న రాజ్యసభ సభ్యుడి కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా



నూతనంగా ఎన్నికైన ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్, కౌన్సిలర్లను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబుకు పరిచయం చేశారు. ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, నగర పంచాయతీ పరిధిలోని సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కృషి చేయాలనే ఆకాంక్షను ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఏలేశ్వరం నగర పంచాయతీ నూతన ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ ఫీజు గడువు తేదీని పెంచాలి

జయ భూమి బ్యూరో ఏలూరు జిల్లా

ఇంటర్మీడియట్ ఎగ్జామ్ ఫీజు గడువు తేదీని పెంచాలని పిడిఎస్యు ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ కె.యోహానుకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కాకినాని అని మాట్లాడుతూ గత పది రోజుల క్రితం వచ్చినటువంటి తుఫాను మరియు అనేక రకాల కారణాలవల్ల వచ్చినటువంటి సెలవుల వల్ల యాజమాన్యాలు విద్యార్థులకి సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్ల జిల్లాలో ఇంకా మూడు నుంచి నాలుగు వేల మంది విద్యార్థులు ఎగ్జామ్ ఫీజు కట్టలేని పరిస్థితి ఏర్పడిందని నాని అన్నారు. గత నెల 29కి ఎటువంటి రుసుము లేకుండా ఎగ్జామ్ ఫీజు కట్టించుకున్నప్పటికీ ఈరోజుతో 1000 రూపాయలు ఫైన్ తో గడువు ముగుస్తున్న నేపద్యంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని నాని తెలిపారు.-2024 2025 విద్యా సంవత్సరం జనవరి వరకు కూడా



ఫైన్లతో ఎగ్జామ్ ఫీజు కట్టించుకునే ఆకాశం కల్పించాలని అదే పద్ధతిని కొనసాగించాలని నాని అధికారులను కోరారు. కావున వెంటనే ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ , ప్రభుత్వం ఆలోచన చేసి ఎగ్జామ్ ఫీజు కట్టెటువంటి గడువుని విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని పెంచవలసిందిగా డిమాండ్ చేశారు. గతంలో ఈ కార్యక్రమంలో ఎం.మహేష్. ఏ.కార్తీక్, ఆర్. రాఘవ, కే ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

కాజులూరులో నామినేషన్లకు స్వీకరణకు సర్వం సిద్ధం

- నేటినుంచి ఐదు కేంద్రాల్లో నామినేషన్లు స్వీకరణ
- కాజులూరు ఎంపిడిఓ రాంబాబు



ప్రజాభూమి, ప్రతినిధి కాజులూరు

కాజులూరు మండల పరిధి లోగల 26 గ్రామ పంచాయతీల సర్పంచ్ మరియు వా ర్డ్ మెంబర్ల ఎన్నికలు నేపథ్యంలో రెండో విడతలో న వంబర్ 29,వ తేదీన జరుగనున్న ఎన్నికలకు సంబంధిం చి నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎంపిడిఓ జె.రాంబాబు తెలియజేశారు. నవంబర్ 18న ప్రారంభమై నవంబర్ 20 వతేది సాయంత్రం 5.00 గం. వరకు జరుగుతుందని ఎంపిడిఓ తెలియజేశారు.

మండల పరిధిలో 5 కేంద్రాల ద్వారా నామినేషన్లు స్వీకరిస్తారని పేర్కొన్నారు.గొల్లపాలెం గ్రామంలో (ఆర్యవటం, బందనపూడి, గొల్లపాలెం, సెల పాక, తనుకువాడ) జగన్నాధగిరిలో,(అండ్రంగి, జగన్నాధగిరి, పెనుమళ్ళ, టి. మామిడాడ, తనుమళ్ళ, తర్లంపూడి)శీల గ్రామంలో (చేదువాడ,మంజేరు,మతుకుమిల్లి, ఒంటితాడి, శీల) కాజులూరు గ్రామంలో (దుగ్గుదుర్రు,అయితపూడి, కాజులూరు,తిప్పరాజుపాలెం,ఉప్పుమిల్లి) కోలంక గ్రామంలో (కుయ్యేరు, కోలంక, నామవానిపాలెం, పల్లిపాలెం, పెదలంక) గ్రామాలలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, నామినేషన్ దాఖలుకు అభ్యర్థులు నామినేషన్ ఫారంతో పాటు రిజర్వ్ స్థానాలకు కుల ధ్రువీకరణ పత్రం, ఇతర అవసరమైన పత్రాలు తీసుకునిరావాలని సర్పంచ్ అభ్యర్థి (జనరల్ కేటగిరీ-3000/-, బిసి, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అయితే -- 1500/- లు, వార్డ్ మెంబర్ అభ్యర్థి (జనరల్ -1000/- బిసి, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 500/- రూపాయలు డిపాజిట్ కట్టవలసి ఉంటుందని తెలియజేసారు. నవంబర్ 29న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని, అనంతరం అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి ఫలితాలను విడుదల చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాంబాబు తెలియజేశారు.

ఎరువుల పంపిణీలో నూతన విధానం

- తుపానుపై రైతులకు అప్రమత్తత సూచనలు

ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలో ఎరువుల పంపిణీని పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి యండూరు రామచంద్రమూర్తి ఎరువుల దుకాణాన్ని సందర్శించి, యాప్ ద్వారా రైతుల వివరాలు, భూమి, పంట వివరాలను నమోదు చేసి, అవసరమైన ఎరువులను బుక్ చేసుకునే విధానాన్ని పరిశీలించారు. అనంతరం సంకేత గుర్తు ఆధారంగా రైతులకు ఎరువుల పంపిణీని ప్రారంభించారు. ఈ విధానం ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు పారదర్శకంగా అందుతాయని తెలిపారు. అనంతరం కృష్ణవరం, సూరవరం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు అక్వాన్ తుపాను ప్రభావంపై అవగాహన కల్పించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి కోతలను



తాత్కాలికంగా నిలిపివేయాలని, పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా మురుగు కాలువలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జె. భవాని, రైతు సేవా కేంద్రాల ఇన్‌చార్జిలు కౌశిక్,వడ్డీ కాసులు , గ్రామ రైతులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో చిన్నారుల క్రీడా సంబరం



ప్రజాభూమి ప్రతినిధి ఆగిరిపల్లి

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయంలో చిన్నారులకు పరుగు పందెం, సంగీత కుర్చీ పోటీలు నిర్వహించారు. చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని సందడి చేశారు. చదువుతో పాటు ఆటలు కూడా పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదపడతాయని రిటైర్డ్ ఇండియన్ బ్యాంక్ క్యాషియర్ బి. జయరాజు, గ్రంథాలయ పాఠకుడు మల్లవెల్లి రాంబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠకులు పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థుల మోడల్ మేకింగ్ పోటీలు

- ఘనంగా కవి సమ్మేళనం

ప్రజాభూమి ఏలూరు.ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నాలుగో రోజు ఘనంగా కొనసాగాయి.ఈ సందర్భంగా ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఏలూరు కేంద్రం హెడ్ రాజయోగిని బీకే లావణ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు 'స్మార్ట్ సిటీ -- భవిష్యత్ నగరం', 'సహజ వనరులను పరిరక్షించండి -- భూమాతను కాపాడండి' అనే అంశాలపై మోడల్ మేకింగ్ ప్రదర్శన



పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న షేడ్ ఆర్గనైజేషన్ ఏపీ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ పి.డి. సుధీర్ కుమార్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.అనంతరం విద్యార్థులకు శారీరక ఆరోగ్యం,మానసిక ప్రశాంతత కోసం ధ్యాన కార్యక్రమం నిర్వహించారు.అలాగే సాయంత్రం జిల్లా రచయితల సంఘం, అభ్యుదయ రచయితల సంఘం, సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు లంకా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ కవులు, రచయితలు,కళాకారులు పాల్గొని తమ కవితలను వినిపించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు,డిప్యూటీ లైబ్రేరియన్ ఎ. నారాయణరావు, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు,జిల్లా గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

లింగపాలెం మండలంలో పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- 12 పంచాయతీల పరిధిలో 180 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు.. 73,127 మంది ఓటర్లు
- నేటి నుంచి మూడు క్లస్టర్లలో నామినేషన్ల స్వీకరణ.. ఏర్పాట్లను పరిశీలించిన డీఎల్‌డీఓ సురేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట

లింగపాలెం మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీలకు సంబంధించి మొత్తం 180 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో 35,798 మంది పురుషులు, 37,329 మంది మహిళలు కలిపి మొత్తం 73,127 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 75 లొకేషన్లు, 2 జోన్లు, 7 రూట్లను ఏర్పాటు చేశారు. నామినేషన్ల స్వీకరణ కోసం మూడు క్లస్టర్లను ఏర్పాటు చేశారు. రావులపాలెం క్లస్టర్ పరిధిలో రావులపాలెం, ఊబలంక, కొమరాజులంక, రావులపాడు గ్రామాలు; పొడగట్లపల్లి క్లస్టర్ పరిధిలో పొడగట్లపల్లి, లక్ష్మీపోలవరం, గోపాలపురం, ముమ్మిడివరప్పాడు గ్రామాలు; దేవరపల్లి క్లస్టర్ పరిధిలో దేవరపల్లి, ఈతకోట, కేతరాజుపల్లి, వెదిరేశ్వరం గ్రామాలకు సంబంధించిన నామినేషన్లను స్వీకరించనున్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆయా క్లస్టర్లలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగనుంది. ఈ నెల 29వ తేదీన ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అనంతరం అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి, సర్పంచ్, వార్డు సభ్యుల



ఫలితాలను వెల్లడించనున్నారు. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా మంగళవారం కొత్తపేట డీఎల్‌డీఓ సురేష్ కుమార్ రావులపాలెం మండలంలోని పొడగట్లపల్లి, దేవరపల్లి నామినేషన్ స్వీకరణ క్లస్టర్లను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన సౌకర్యాలు, ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎంపీడీఓలు వీరేష్, అమర్‌నాథ్ పాల్గొన్నారు.

సర్ సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాలలో వ్యాసరచన పోటీ



ప్రజాభూమి ఏలూరు

సర్ సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాలలో గ్రంథాలయ విజ్ఞానశాస్త్ర విభాగం, ఐక్యూఏసీ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు.ఈ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యార్థినులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు."అడ్డంకులను అధిగమించడం – కలలను నిర్మించడం" అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలో 35 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ,పట్టుదలతో లక్ష్యాలను సాధించాలనే స్ఫూర్తిని విద్యార్థినుల్లో పెంపొందించేందుకు ఈ పోటీ దోహదపడింది.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కిలారు ప్రభాకరరావు,ప్రిన్సిపాల్ జి.సరళ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి. హిమబిందు పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ద్వారా విద్యార్థినుల్లో పఠనాసక్తి, సృజనాత్మకత, విజ్ఞానాభివృద్ధిని ప్రోత్సహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పిల్లలకు ఉచిత గుండె వైద్య పరీక్షలు

ప్రజా భూమి ఏలూరు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం (ఆర్‌బీఎన్‌కే), విజయవాడ మణిపాల్ ఆసుపత్రి సౌజన్యంతో ఈ నెల 19న గురువారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నారు.ప్రముఖ చిన్నపిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ షేక్ మొహిద్దిన్ చిట్టీ అప్పుడే పుట్టిన శిశువుల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు గుండె స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయనున్నారు. గుండె సంబంధిత సమస్యలున్న పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. వివరాలకు 9492224545, 08812-233440 నంబర్లలో సంప్రదించాలి.

తుఫాన్ ముప్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలి

ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి



అక్వాన్ తుఫాన్ నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం వర్చువల్ విధానంలో జిల్లా యంత్రాంగంతో తుఫాన్ పరిస్థితులు, సహాయక చర్యలపై సమీక్షించారు. ఈ నెల 20న నెల్లూరు--తుని మధ్య తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, గర్భిణీలకు వైద్యసేవలు అందించడం, పంటలు, పశుసంపదను రక్షించడం, ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. విపత్తు సహాయక బృందాలను సిద్ధంగా ఉంచడంతోపాటు తాగునీరు, విద్యుత్, వైద్యం, రవాణా, పారిశుద్ధ్యానికి అంతరాయం కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

పూజ్యబాపూజీ కన్నకలలు

కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజాభూమి ప్రతినిధి సూజీవీడు

విజయవాడ తాడిగడప మంత్రివర్యులు క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం నియోజకవర్గ కూటమిపార్టీశ్రేణులు, కార్యకర్తలతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా పనిచెయ్యాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథిపిలుపునిచ్చారు. మండలాలు, గ్రామాలు వారీగా సమన్వయం, ప్రచారవ్యూహాలుపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గం నాలుగు మండలాల్లో అన్ని గ్రామ పంచాయతీలు నూరుశాతం ఫలితాలు సాధించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రెండున్నర ఏళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు కూటమిపార్టీ ఐక్యతవల్లే స్థానిక సంస్థల్లో ఇప్పటివరకు ఘనవిజయాలు సాధించామని అన్నారు.ఇదే స్ఫూర్తితో గ్రామ పంచాయతీలు ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమన్వయంతో క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని, ఎక్కడా విభేదాలకు తావులేకుండా కలిసికట్టుగా ప్రతి ఓటరును కలసి మద్దతును కూడగట్టాలని మంత్రి కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు, చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రతి గడపకూ వివరించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలు భాగస్వామ్యంతో స్థానిక సంస్థలు పాలనను బలోపేతం చయ్యడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. ?గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూటమిపార్టీ బలపరిచిన అభ్యర్థులు నూరుశాతం ఘనవిజయం సాధించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పార్టీశ్రేణులకు సూచించారు. రాజకీయ, వ్యక్తిగత విమర్శలు మనకు వద్దని అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా ప్రతి ఇంటికి, ప్రతి ఓటరును కలిసి సంపూర్ణ మద్దతును పొంది ప్రజలు నుండి ఆశీస్సులు పొందాలని అన్నారు.?ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమికిపార్టీశ్రేణులు, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
బుధవారం 18 నవంబరు 2026

గుమ్మగట్ట కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు కడుపునొప్పి, వాంతులు - తక్షణ వైద్య సేవలు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లా గుమ్మగట్ట కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో మంగళవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో కొంతమంది విద్యార్థినులు కడుపునొప్పి, వాంతులతో అస్వస్థతకు గురయ్యారు. ఈ పాఠశాలలో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు మొత్తం 279 మంది విద్యార్థినులు ఉండగా, ఈరోజు 263 మంది హాజరయ్యారు. వీరిలో సుమారు 40 మంది విద్యార్థినులు కడుపునొప్పి, వాంతులతో అస్వస్థతకు గురైనట్లు సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే గుమ్మగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తెలియజేయగా, ఇద్దరు వైద్యులు, ఆరుగురు సహాయక సిబ్బందితో కూడిన వైద్య బృందం వెంటనే పాఠశాలకు చేరుకుని వైద్య సేవలు అందించారు. వీరిలో 10 మంది విద్యార్థినులను మెరుగైన వైద్య చికిత్సలో భాగంగా ఐవీ ఫ్లూయిడ్స్ అందించేందుకు గుమ్మగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మిగిలిన అస్వస్థతకు గురైన విద్యార్థినులకు పాఠశాల ప్రాంగణంలోనే వైద్య చికిత్స అందిస్తూ, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఈ ఘటనపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. పాఠశాలకు చేరుకుని వైద్య సేవలు, ఇతర అవసరమైన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, అనంతపురం కూడా వైద్య బృందంతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, గత రాత్రి విద్యార్థినులకు భోజనంలో అన్నం, సాంబారు మరియు బీరకాయ కూర వడ్డించారు. రాత్రి విధుల్లో వీ. తిమ్మక్క, నాగలక్ష్మి, ఆప్షనల్ ఎడ్యుకేషన్ టీచర్ ఉన్నారు. వైద్యుల ప్రాథమిక సమాచారం ప్రకారం ఇప్పటివరకు విద్యార్థినుల్లో ఎలాంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు గుర్తించబడలేదు. అస్వస్థతకు గురైన విద్యార్థినులందరి ఆరోగ్య పరిస్థితిని వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఈ ఘటనకు గల అసలు కారణాలను తెలుసుకునేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి సమగ్ర విచారణకు ఆదేశించారు. ఆహార పదార్థాల తయారీ, నాణ్యత, నిల్వ, వడ్డింపు తదితర అంశాలతో పాటు సంబంధిత సిబ్బంది విధులు, బాధ్యతలపై కూడా విచారణ చేపట్టారు. విచారణలో బాధ్యులుగా తేలిన అధికారులు లేదా వ్యక్తులపై నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. విద్యార్థినులకు అవసరమైన వైద్య సేవలు మరియు అన్ని రకాల సహాయ సహకారాలు నిరంతరం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలి

-సంఘాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి..
-సమీక్షా సమావేశంలో మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మహిళా సంఘాలను బలోపేతం చేయడంతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మెప్మా సి.ఓ.లు, పురపాలక సంఘ పరిధిలోని ఆర్.పి.లు సమన్వయంతో పనిచేయాలని జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్. నాగరాజు సూచించారు. మహిళలకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ స్వయం ఉపాధి మార్గాల వైపు ప్రోత్సహించాలని, అర్హులైన సంఘాల సభ్యులకు బ్యాంకు రుణాలు అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మెప్మా విభాగం ఆధ్వర్యంలో ఆర్.పి.లు, సి.ఓ.లతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. మెప్మా అధికారి ఎల్. గంగులయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్. నాగరాజు, బ్యాంకు లింకేజీ స్పెషలిస్ట్ మాధవీలత హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మహిళా సంఘాల పనితీరు మెరుగుపడాలంటే పంచసూత్రాలను తప్పనిసరిగా పాటించేలా చూడాలన్నారు. సంఘాల సభ్యులకు అందుబాటులో ఉంటూ క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మహిళలు పొదుపు అలవాటును పెంపొందించుకోవడంతో పాటు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదిగేలా అవగాహన కల్పించాలన్నారు. మెప్మా ద్వారా అమలవుతున్న అన్ని కార్యక్రమాల్లో సి.ఓ.లు, ఆర్.పి.లు చురుకుగా పాల్గొని నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం సి.ఓ.లు, ఆర్.పి.ల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.ఓ.లు నాగేంద్ర, సదానంద, వరలక్ష్మి, గంగారత్న, నరసింహులు, డి.ఈ.ఓ. ఇబ్రహీం, పెనుగొండ సి.ఓ. సాధికాబాను, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, పట్టణ సమాఖ్య ఓబీలు సరస్వతమ్మ, సుజాతతో పాటు అన్ని సమాఖ్యల ఆర్.పి.లు పాల్గొన్నారు.

పులసలనూతలలో కాబోయే ఎంపీపీ స్వాతిలతా రెడ్డికి ఘన స్వాగతం

పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు.. గ్రామ ప్రజలతో ఆత్మీయ వలకరింపు

ప్రజా భూమి – నార్పల:

నార్పల మండల 3వ ఎంపీటీసీగా ఘనవిజయం సాధించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, కాబోయే ఎంపీపీ స్వాతిలతా రెడ్డి మంగళవారం పులసలనూతల గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామానికి విచ్చేసిన స్వాతిలతా రెడ్డి ప్రజలతో ఆప్యాయంగా మమేకమై వారి అభిమానాన్ని స్వీకరించారు. అనంతరం గ్రామ ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో నార్పల మండల ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం గ్రామానికి విచ్చేసి ప్రజలను కలుసుకోవడం, వారి అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆదరణ, సమ్మకమే నాయకులకు అసలైన బలమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగన్ యాదవ్, ఎస్. రాము, రవి, భీమ్ రాజు, శివయ్య, శివ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొని స్వాతిలతా రెడ్డికి అభినందనలు తెలిపారు.ప్రజల ఆశీస్సులతో కాబోయే ఎంపీపీగా బాధ్యతలు చేపట్టనున్న స్వాతిలతా రెడ్డి నార్పల మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేయాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

22న నవోదయ విద్యార్థులకు మోడల్ ప్రవేశ పరీక్ష

-ప్రతిభ కనబరిచిన ముగ్గురికి నగదు బహుమతులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థుల్లో పరీక్షల పట్ల అవగాహన, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఈ నెల 22వ తేదీన మోడల్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు అక్షరమాల సీబీఎస్ఈ స్కూల్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలోని పూలకుంట వద్ద గల సత్యమ్స్ అకాడమీ, అక్షరమాల సీబీఎస్ఈ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు మంగళవారం వెల్లడించారు. ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అక్షరమాల సీబీఎస్ఈ స్కూల్ ప్రాంగణంలో పరీక్ష జరుగుతుందన్నారు. నవోదయ ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు ఎవరైనా ఈ మోడల్ పరీక్షలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 20వ తేదీలోపు 9441612137, 7013530009 ఫోన్ నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ నవోదయ ప్రవేశ పరీక్ష హాల్‌టికెట్ జిరాక్స్ ప్రతిని వెంట తీసుకురావాలని తెలిపారు. మోడల్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. మొదటి బహుమతిగా రూ.3,000, రెండో బహుమతిగా రూ.2,000, మూడో బహుమతిగా రూ.1,000 అందించనున్నట్లు వివరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నవోదయ ప్రవేశ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాసులు కోరారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పుట్లూరు మండలంలో

మంగళవారం నుంచి కొత్త ఎరువుల పంపిణీ విధానం అమలు- ఏవో కాత్యాయని

ప్రజాభూమి, పుట్లూరు.



రైతులు యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ చేసుకోవాలి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల వంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎఫ్ ఎఫ్ ఎస్(ఎరువుల విక్రయ విధానం)ను మంగళవారం నుంచి అమలు చేయనున్నట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం రవి సార్ తెలిపారు. ఏ. కొండాపురం గ్రామం నందు ఫర్టిలైజర్ షాప్స్ నందర్శించడం జరిగింది అలాగే కొత్త విధానాన్ని పరిశీలించడం జరిగినది.ఈ నూతన విధానంలో రైతులు ఎంఎఫ్ఎంఎస్ మొబైల్ యాప్ ద్వారా తమ రైతు గుర్తింపు సంఖ్య, భూమి వివరాలు, సాగు చేస్తున్న పంట వివరాలను నమోదు చేసి, తమకు అవసర మైన ఎరువులను ముందుగా బుక్ చేసుకోవాల్సి ఉంటుందని వెల్లడించారు. బుకింగ్ పూర్తయిన అనంతరం వచ్చే తాత్కాలిక స్పందన సంకేతం (క్యూఆర్ కోడ్) లేదా టోకెన్ నంబర్ ఆధారంగా ఎంపిక చేసుకున్న ఎరువుల దుకాణం వద్ద ఎరువులను పొందవచ్చని వివరించారు. ఈ విధానంపై గ్రామ వ్యవసాయ సహాయకులు తమ పరిధిలోని రైతులకు అవగాహన కల్పించనున్నారు. రైతుల వ్యవసాయ గుర్తింపు సంఖ్య, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్, భూమి వివరాలు, సర్వే నంబర్లు, పంట వివరాలను పరిశీలించి యాప్‌లో నమోదు చేసుకునేందుకు సహకరించనున్నారు. అలాగే ఎరువుల బుకింగ్ చేసుకోవడం, క్యూఆర్ కోడ్ పొందడం, డీలర్ వద్ద ఎలక్ట్రానిక్ విక్రయ యంత్రం ద్వారా ఎరువులు కొనుగోలు చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తారు.గ్రామ వ్యవసాయ సహాయకులు ఎరువుల డీలర్లతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు నిల్వల వివరాలను తెలుసుకోవాలని, రైతులకు నిర్దిష్ట గరిష్ట చిల్లర ధర ప్రకారమే ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఎరువుల విక్రయానికి డీలర్లు తప్పనిసరిగా ఎలక్ట్రానిక్ విక్రయ యంత్రం ద్వారా బిల్లులు జారీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. రైతులు తమ ఆధార్ అనుసంధానిత మొబైల్ నంబర్, రైతు గుర్తింపు వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని, వాస్తవంగా సాగు చేస్తున్న పంట, భూమి వివరాలను మాత్రమే నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంఎఫ్ఎంఎస్ విధానం అమలులో రైతులకు ఎదురయ్యే సాంకేతిక సమస్యలు, ఎరువుల లభ్యతకు సంబంధించిన ఇబ్బందులను గ్రామ వ్యవసాయ సహాయకులు వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కాత్యాయని సూచించారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత పెంపొందించి, అర్హులైన రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించడమే ఈ నూతన విధానం ప్రధాన ఉద్దేశమని మండల వ్యవసాయ అధికారి కాత్యాయని తెలిపారు.

కార్మికుల శ్రమతో సంపద -సంపన్నులకు ప్రభుత్వాల రాయితీలు

-డిసెంబర్ 1 నుంచి 3 వరకు ఢిల్లీలో మహా ప్రదర్శన -సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కార్మికులు తమ శ్రమతో దేశ సంపదను సృష్టిస్తుంటే, ఆ సంపదను కొద్దిమంది సంపన్నులు పోగేసుకుంటూ కుబేరులుగా మారుతున్నారని, మరోవైపు కార్మికులు కనీస వేతనాలు, పెన్షన్లు, సామాజిక భద్రతకు నోచుకోకుండా ఇబ్బందులు పడుతున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు ఢిల్లీలో నిర్వహించనున్న మహా ప్రదర్శన, నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సీఐటీయూ నాయకులు, కార్మికులతో కలిసి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జడ్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తయినా కార్మికుల వేతనాలు, ఆదాయాలు, పెన్షన్లలో ఆశించిన మార్పు రావడం లేదన్నారు. దేశ జనాభాలో ఒక శాతంగా ఉన్న సంపన్నుల చేతుల్లో దేశ సంపదలో 40 శాతం కేంద్రీకృతమై ఉండగా, జనాభాలో దిగువన ఉన్న 50 శాతం ప్రజల వాటా కేవలం ఆరు శాతమేనని పేర్కొన్నారు. కార్మికుల శ్రమతో సృష్టించిన సంపద కొద్దిమంది చేతుల్లోకి వెళ్తోందని, ప్రభుత్వాలు సైతం సంపన్నులకు వన్ను రాయితీలు, ఇతర ప్రయోజనాలు కల్పిస్తూ వారికి మరింత అండగా నిలుస్తున్నాయని విమర్శించారు. ఐదేళ్లకోసారి వేతనాల పెంపుపై నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ ప్రైవేటు యాజమాన్యాలు వాటిని సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ఫలితంగా కార్మికులకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు వీఆర్ రాము మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలోని ఐదు మండలాల పరిధిలో గార్మెంట్స్ పరిశ్రమల్లో సుమారు 25 వేల మంది మహిళా కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. వీరిలో అనేకమంది 15 ఏళ్లుగా పరిశ్రమల్లో పనిచేస్తున్నప్పటికీ కనీస వేతనాలు, డీఏ, ఇంక్రిమెంట్లు అందడం లేదని విమర్శించారు. మహిళా కార్మికులకు కనీస సామాజిక భద్రత కూడా లేకపోవడం దారుణమన్నారు. చాలాచోట్ల యాజమాన్యాల వేధింపులకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా కార్మికుల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత కార్మిక శాఖ అధికారులు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 3 వరకు ఢిల్లీలో నిర్వహించే మహా ప్రదర్శనలో పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తమ సమస్యలను తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, వ్యవసాయ మార్కెట్ హమాలీ కార్మికులు అస్లాం, భక్తర్, మస్తాన్, అతావుల్లా, రఫిక్, బాబా, మెహర్, శివకుమార్, వెంకటేష్, నాగమ్మ, వరలక్ష్మి, నాగలక్ష్మి, వసంత తదితరులు పాల్గొన్నారు.

20 నుండి ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్యదర్శనం

-ఎంజీఎం క్రీడామైదానంలో ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజాపిత బ్రహ్మా కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం స్థాపించి 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూపురం పట్టణంలో ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్యదర్శనం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రతిరోజు ఓ ప్రత్యేక అలంకారంలో ఈ జ్యోతిర్లింగాల దివ్యదర్శనం నిర్వహించనున్నట్లు చెప్పారు. హిందూపురం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ జ్యోతిర్లింగాల దివ్యదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు, 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. 20వ తేదీ అష్టలక్ష్మిల చైతన్య దేవి అలంకారం, 21వ తేదీన వెంకటేశ్వర స్వామి చైతన్య దేవి, 22న లక్ష్మీనారాయణుల చైతన్య దేవి, 23న నవదుర్గల చైతన్య దేవి, 24న కైలాసం, కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక దీపోత్సవం, 25న శ్రీ వాసవి మాత చైతన్య దేవి, అయ్యప్ప స్వామి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అలంకారం, 26న రాజరాజేశ్వరి చైతన్య దేవి అలంకారముతో జ్యోతిర్లింగాల దర్శనం జరుగుతుందన్నారు. భారతదేశంలోని 12 తీర్థ స్థానాలలో స్థాపించిన జ్యోతిర్లింగాలు ఒకే స్థానంలో ప్రజలు వీక్షించే నిమిత్తం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనికి తోడు ఆత్మ పరమాత్మ ఆధ్యాత్మిక చిత్ర ప్రదర్శన, మానసిక, శారీరక ఆరోగ్యం కోసం రాజయోగ శిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాలు, వైజ్ఞానిక ప్రదర్శన, విలువలతో కూడిన ఆటలు, భగవద్గీత ఆధ్యాత్మిక చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతిరోజు ఉదయం 8 గంటలనుండి రాత్రి 9 గంటల వరకు కార్యక్రమాలు ఉంటాయన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు జ్యోతిర్లింగాలను దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

గెలుపు ధీమా..!! -టికెట్ కోసం పోటా పోటీ...!

- **ఒక్కో పంచాయతీలో పదిమందికి పైగా ఆశావహులు..**
- **అభ్యర్థుల ఎంపికలోఅధికార పార్టీ నేతలకు కొత్త తలనొప్పి**
- **ఏకాభిప్రాయం కోసం ప్రయత్నాలు..**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయాలు అధికార కూటమి పార్టీలో కొత్త రాజకీయ పోటీకి తెరలేపాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడకముందే సర్పంచ్ కుర్చీల కోసం గ్రామాల్లో రాజకీయ వేడి రాజుకుంది. గత ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నామన్న ధీమాతో అధికార పార్టీ తరపున బరిలో దిగేందుకు నాయకులు, కార్యకర్తలు పోటీపడుతున్నారు. పార్టీ కోసం పనిచేసిన వారే కాకుండా ఇటీవల రాజకీయాల్లో చురుగ్గా కనిపిస్తున్నవారు, తటస్థంగా ఉన్నవారు సైతం సర్పంచ్ పదవులపై ఆశలు పెంచుకుంటున్నారు. ఫలితంగా ఒక్కో పంచాయతీలో ఎనిమిది నుంచి పది మందికి పైగా ఆశావహులు తెరపైకి వస్తుండటంతో అభ్యర్థుల ఎంపిక అధికార పార్టీ నేతలకు రాజకీయ పరీక్షగా మారింది. ఒకరికి అవకాశం కల్పిస్తే మరొకరు అసంతృప్తికి గురయ్యే పరిస్థితి ఉండటంతో ఎవరిని ఎంపిక చేయాలన్న దానిపై నాయకత్వం తర్జనభర్జన పడుతోంది.

38 పంచాయతీల్లో రాజకీయ సమీకరణాలు

హిందూపురం నియోజకవర్గ పరిధిలోని హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు మూడు మండలాల్లో మొత్తం 38 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. హిందూపురం మండలంలో 14, లేపాక్షి మండలంలో 12, చిలమత్తూరు మండలంలో 12 పంచాయతీలు ఉన్నాయి. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఇప్పటికే గ్రామాల్లో రాజకీయ కదలికలు ఊపందుకున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీ అభ్యర్థిగా అవకాశం దక్కించుకుంటే విజయం సాధించవచ్చన్న అంచనాతో ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. గ్రామాల్లో తమకున్న మద్దతు, అనుచరగణం, గతంలో పార్టీకి చేసిన సేవలను ప్రస్తావిస్తూ ముఖ్య నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

మేజర్ పంచాయతీల్లోనే అనలు పోటీ

హిందూపురం మండలంలో కిరికెర మేజర్ పంచాయతీతో పాటు తూమకుంట, గోళ్లాపురం, పూలకుంట పంచాయతీల్లో సర్పంచ్ పదవులకు తీవ్ర పోటీ నెలకొంది. ఈ పంచాయతీల్లో అధికార పార్టీ తరఫున పోటీ చేసేందుకు పలువురు నాయకులు ఆసక్తి చూపుతున్నారు. ఎవరికి వారే తమకు గ్రామంలో బలమైన పట్టుందని, పార్టీకి తమ సేవలు ఉన్నాయని చెబుతూ టికెట్ కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. దీంతో స్థానికంగా నాయకుల మధ్య పోటీతో పాటు రాజకీయ సమీకరణాలు కూడా మారుతున్నాయి. లేపాక్షి మండలంలోని మేజర్ పంచాయతీ సర్పంచ్ స్థానం బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో అభ్యర్థుల ఎంపికలో మరో రకమైన పోటీ నెలకొంది. రిజర్వేషన్‌కు అనుగుణంగా అర్హత కలిగిన అభ్యర్థుల కోసం ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నారు. రిజర్వేషన్ ఖరారైనప్పటికీ పోటీ మాత్రం తగ్గకపోవడం గమనార్హం. చిలమత్తూరు మండలంలో చిలమత్తూరు మేజర్ పంచాయతీతో పాటు టేకులోడు, కోడూరు పంచాయతీల్లోనూ సర్పంచ్ పదవుల కోసం పలువురు పోటీపడుతున్నారు. ప్రధాన పంచాయతీల్లోనే కాకుండా మిగిలిన గ్రామాల్లోనూ అధికార పార్టీ అభ్యర్థిత్వం కోసం ఆశావహుల సంఖ్య పెరుగుతోంది.

టికెట్ దక్కని వారు ఏం చేస్తారు...?

అధికార పార్టీ నాయకత్వానికి ఇప్పుడు ప్రధాన సమస్య అభ్యర్థుల ఎంపిక మాత్రమే కాదు.. టికెట్ దక్కని ఆశావహులను ఎలా సముదాయించాలన్నది కూడా. ఒకరికి అవకాశం కల్పిస్తే మిగిలిన వారు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటారా... లేక స్వతంత్రంగా బరిలోకి దిగుతారా... అన్న చర్చ గ్రామస్థాయి రాజకీయాల్లో సాగుతోంది. కొన్నిచోట్ల స్థానిక నాయకుల మధ్య ఉన్న విభేదాలు అభ్యర్థుల ఎంపికను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. టికెట్ కోసం పోటీపడుతున్న వారందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి ఏకాభిప్రాయం కుదుర్చుకోవాలని ముఖ్య నేతలు సూచిస్తున్నట్లు సమాచారం. ప్రతి పంచాయతీలోనూ పోటీదారులు తమలో తాము చర్చించుకుని ఒకరి పేరును ఖరారు చేసి తమ వద్దకు రావాలని నేతలు చెబుతున్నట్లు తెలుస్తోంది. అయితే పదవిపై ఆశలు పెట్టుకున్నవారు వెనక్కి తగ్గేందుకు సిద్ధంగా లేకపోవడంతో ఏకాభిప్రాయం ఎంతవరకు సాధ్యమవుతుందన్నది ప్రశ్నార్థకంగా మారింది.

అధికార పార్టీకి అనలు పరీక్ష ఇప్పుడే....!

ఇప్పటి వరకు మూడు మండలాల్లోని ఏ పంచాయతీకి కూడా అధికార పార్టీ అభ్యర్థులను పూర్తిస్థాయిలో ఖరారు చేయలేకపోయింది. ఎన్నికల నోటిఫికేషన్ సమీపిస్తున్న కొద్దీ ఆశావహుల మధ్య పోటీ మరింత పెరిగే అవకాశం ఉంది. అభ్యర్థుల ఎంపికలో స్థానిక నాయకత్వం తీసుకునే నిర్ణయాలుగ్రామాల్లో పార్టీ రాజకీయాలపై ప్రభావం చూపనున్నాయి. ముఖ్యంగా టికెట్ ఆశించి భంగపడిన నాయకులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు, పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటారా, ఇతర మార్గాలను ఎంచుకుంటారా అన్నది చర్చనీయాంశంగా మారింది. మొత్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు సాధించిన అధికార పార్టీకి ఇప్పుడు గ్రామాల్లో అభ్యర్థుల ఎంపికే మరో రాజకీయ సవాలుగా మారింది.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
బుధవారం 18 నవంబరు 2026

ఎరువుల పంపిణీలో పారదర్శకతకు ఎఫ్ఎఫ్ఎస్ యాప్

రైతులు సద్వినియోగం చేసుకోవాలి : వ్యవసాయ శాఖ ఏడీఏ ప్రభాకర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో పారదర్శకంగా, సులభంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ మొబైల్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీఏ ప్రభాకర్ రెడ్డి సూచించారు. మంగళవారం పులివెందులలోని వ్యవసాయ శాఖ ఏడీఏ కార్యాలయంలో వ్యవసాయ సిబ్బందికి ఎఫ్ఎఫ్ఎస్ యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆధార్, ఫార్మర్ ఐడీ, భూమి వివరాలు, సాగు చేస్తున్న పంటలు, విస్తీర్ణం ఆధారంగా ఎరువుల అవసరాన్ని నమోదు చేసి ముందస్తుగా బుక్ చేసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా కల్పించారన్నారు. ప్రతి రైతు మొబైల్‌లో యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి వినియోగంపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఇప్పటివరకు అమలులో ఉన్న ఎరువుల పంపిణీ విధానానికి అదనంగా, రైతులు తమకు అవసరమైన ఎరువులను మొబైల్ యాప్ ద్వారా ముందుగానే బుక్ చేసుకోవచ్చన్నారు. రైతులు తమకు అనుకూలమైన ఎరువుల దుకాణాన్ని ఎంపిక చేసుకుంటే, ప్రతి బుకింగ్‌కు ప్రత్యేక క్యూఆర్ కోడ్, టోకెన్ నంబర్ జారీ అవుతాయని తెలిపారు. వాటి ఆధారంగా ఎరువులను పొందవచ్చని వివరించారు. ఈ విధానం వల్ల ఎరువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం పెరగడంతో పాటు రైతులకు సౌకర్యం కలుగుతుందన్నారు.

యాప్ వినియోగానికి ముందస్తు ఏర్పాట్లు

ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకోవాలంటే రైతులు తమ ఆధార్ నంబర్‌కు మొబైల్ నంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. అలాగే ఏపీఎఫ్ఆర్ ఫార్మర్ రిజిస్ట్రీలో తమ భూమి వివరాలను సరిచూసుకోవాలన్నారు. యాప్ వినియోగంలో ఏవైనా సమస్యలు ఎదురైతే సమీప రైతు సేవా కేంద్రం లేదా మండల వ్యవసాయ అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలని ఏడీఏ ప్రభాకర్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు.

సమాజ సేవకుడికి ఘన సత్కారం



ప్రజాభూమి పోరుమామిళ్ల : మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామం సమీపంలో, సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు, సేవా తత్పరుడు పాపిజెన్ని రామకృష్ణారెడ్డికి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన బెస్ట్ ఇన్నిరేషన్ అవార్డు లభించడం పట్ల మూలపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర ఆచారి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర ఆచారి మాట్లాడుతూ, రామకృష్ణారెడ్డి చేస్తున్న సేవ మనందరికీ ఆదర్శం. పిల్లల చదువు నుండి వృద్ధుల సేవ వరకు ఆయన చేస్తున్న కృషి మాటల్లో చెప్పలేనిది. అంతర్జాతీయ స్థాయిలో మన ప్రాంతవాసికి గుర్తింపు రావడం మనందరికీ గర్వకారణం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, సేవాశ్రమ సభ్యులు పాల్గొన్నారు.

మన చరిత్రే మన వారసత్వం - కాపాడుకోవడం మన బాధ్యత

- రంగనాథ ఆలయ దర్శనంతో మొదలైన చరిత్ర తెలుసుకుందాం యాత్ర
- వై ఎస్ వి ఆర్ ఎం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు

ప్రజాభూమి, పులివెందుల



విద్యార్థులు మన చరిత్ర, సంస్కృతిని తెలుసుకొని వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పులివెందుల వై ఎస్ వి ఆర్ ఎం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీనివాసులు పిలుపునిచ్చా రు.చరిత్ర తెలుసుకుందాం పదండి అనే కార్యక్రమానికి ఆయన మంగళ వారం శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో పులివెందుల పట్టణంలోని అత్యంత పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి ఆలయ సందర్శ నకు విద్యార్థి నులు, అధ్యాపకులు కలిసి వచ్చారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ మన చరిత్ర తెలుసుకోవడం వల్ల ఎన్నో గొప్ప విషయాలు అవగతమవుతాయని తెలిపారు. ప్రపంచంలో మన చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలకు ఎంతో గౌరవం ఉందని, ముందుగా మన చుట్టూ ఉన్న చరిత్రను తెలుసుకోవడం ప్రతి విద్యార్థిని కర్తవ్యమని వివరించారు.మన చరిత్ర, సంస్కృతి, సంప్రదా యాలు మానవ మనుగడకు, జీవనానికి సోపానాలుగా మారతాయని ఆయన పేర్కొన్నారు. గత చరిత్ర తెలుసుకున్న తర్వాత అందుకు అనుగుణంగా మన భవిష్యత్తును రూపుదిద్దుకునే ప్రణాళికలను రూపొందించుకోవచ్చన్నారు. చరిత్రలో దాగిన సైన్స్ పరమైన అనేక విశేషాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. తద్వారా విద్యార్థులు మరిన్ని మెరుగైన ఆవిష్కరణలు చేసే వీలు ఉంటుందన్నారు.గత చరిత్రలో మన పెద్దలు చేపట్టిన నిర్మాణాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమా లను ప్రస్తుత సమాజ కాలంలో అన్వయిం చుకుని మరింత మెరుగైన నిర్మాణాలు, ఉపకరణాలు తయారు చేసే విధంగా విద్యార్థినులు తమ మేధస్సును పెంపొందించుకోవాలని తెలియజేశారు. చరిత్ర ద్వారా విజ్ఞానం, ఆలోచనా సరళి, మన పూర్వీకుల నైపుణ్యాలను అధ్యయనం చేయడంతో పాటు వాటిని వినియోగించి మన జీవితాన్ని మరింత ఉన్నత స్థితికి తీసుకెళ్లేందుకు కృషి చేయవచ్చని వివరించారు. ఈ నేపథ్యంలో పులివెందులలో నెలకొన్న శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయ చరిత్ర విశేషాలను సీనియర్ జర్నలిస్టు, రచయిత అల్లం రంగనాయకులు విద్యార్థినుల కు, అధ్యాపకులకు వివరించారు.అంతకు మునుపు ఆలయ ప్రధాన అర్చకులు తలముడిపి వెంకట నవీన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ విశేషాలను విద్యార్థుల బృం దం అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంస్కృత లెక్చరర్ డాక్టర్ వై నాగేంద్రమ్మ , తెలుగు లెక్చరర్ సునీత , చరిత్ర అధ్యాపకులు రామచం ద్రారెడ్డి, సివిక్స్ లెక్చరర్ జయశ్రీ పాల్గొన్నారు.

పోరుమామిళ్ల సర్పంచ్ అభ్యర్థిగా జడపోలు రంగమ్మ నామినేషన్



ప్రజాభూమి పోరుమామిళ్ల: పోరుమామిళ్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జడపోలు రంగమ్మ నామినేషన్ కార్యక్రమంలో బద్వేలు టీడీపీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డితో కలిసి బద్వేలు ఏఎంసీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ, మున్సిపల్ చైర్‌పర్సన్ సోమసుల దివ్య తేజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యనమల సుధాకర్, చెరుకూరి రవి, సీతా వెంకటసుబ్బయ్య, జడ్పీటీసీ హబీబున్నీసా, ఎంపీటీసీ నారోజు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొని జడపోలు రంగమ్మ నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామినేషన్ కార్యక్రమం స్థానిక నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించబడింది.

నవజాత శిశువుల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి'

-డి ఎం హెచ్ ఓ డా. పి. యుగంధర్

ప్రజా భూమి, కడప సిటీ:



మంగళవారం డి ఎం హెచ్ ఓ డాక్టర్ పి యుగంధర్ జా తీయ నవ జాత శిశువుల వారోత్సవాలనుపురస్కరించుకుని చి న్నారి శిశువులు అపార నశీవద అనే పోస్టర్ ను ఆవిష్కరించినారు. నవంబర్ 15 నుండి 21వ తేదీ వరకు నిర్వహించే ఈ వారోత్సవాలలో నవజాత శిశువుల ఆరోగ్యం, నంరక్షణ,పోషణ,వారి భవిష్యత్తు ఆరోగ్యాన్ని పరిరక్షించడం ప్రధాన ఉద్దేశ్యంతో. నేటి చిన్నపీల్లలు రాబోయే రో జులో పెద్ద ఆస్తి అనే నినాద శీతో వారోత్సవాలను నిర్వ హిస్తున్నామని ఆయన తెలియజేశారు. శిశువు పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించ డం,మొదటి ఆరు నెలల పా టు కేవలం తల్లిపాలనే అం దించేలా తల్లులకు అవగా హనకల్పించాలి.శిశువులకు తగినంత వెచ్చదనం కల్పిం చడం,పరిశుభ్రత పాటించడ శీ,ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడం తక్కువ బరువుతో జన్మిం చిన శిశువులు,నెలలు నిం డకముందే జన్మించిన శిశువులను గుర్తించి ప్రత్యేక వై ద్య పర్యవేక్షణ, ఫాలో-అప్ సేవలు అందించాలి. శిశువులకు నిర్దీత షెడ్యూల్ ప్రకార వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి.శిశువుల్లో ప్రమా ద సూచనలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి.ఆసుపత్రి నుంచ డిశ్చార్జ్ అయిన అనంతరం శిశువులను క్రమం తప్పకుం డా ఫాలో-అప్ పరీక్షలు నిర హించాలి.ఏ ఎస్ హెచ్ ఏలు తమ పరిధిలోని నవజాత శిశువులను క్రమం తప్పకుం డా నిర్వహించాలని, అవసరమైన వైద్య సేవలను అంది చాలని,అత్యవసర వైద్య సే వల కొరకు సమీపంలోని ప్ర భుత్వ ఆసుపత్రులకు పంపి పంపించాలని ఆయన సూ చించారు.ప్రతి నవజాత శి శువుకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందించడం ద్వా రా శిశు మరణాలను తగ్గించవచ్చని, ఆరోగ్యవంతమై న భవిష్యత్తుకు పునాది వే యవచ్చని ఆయన తెలిపా రు.ఈ కార్యక్రమాన్ని జిల్లా లోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో సమర్థ వంతంగా నిర్వహించి, అన్ని ప్రభుత్వఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నవజాత శిశువుల సంరక్షణ కు సంబంధించి ప్రత్యేక అవ గాహన కార్యక్రమాలు నిర్వ హించాలని వైద్యాధికారుల కు ఆయన సూచించారు. ఎం ఎల్ హెచ్ పిలు, ఏ ఎన్ ఎంలు,ఆశా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో తల్లిదండ్రులకు,న వజాత శిశువుల సంరక్షణపై అవగాహన పెంపొందించాల ని సంబంధిత వైద్య సిబ్బం దికి సూచించారు.ఈ కార్య క్రమంలో జిల్లా ఇమ్యునైజేష న్ అధికారి డా.ప్రవీణ్ కు మార్,డీ.వీ.ఎం.ఓడా.మహా మ్మద్తాహా, ఎన్‌సీడీఆర్‌బీఎన్‌కే ప్రోగ్రామ్ అధికారి డా. అరిఫుల్లా ఎం సి హెచ్ నోడల్ ఆఫీ సర్ డాక్టర్. శ్రీదేవి ,డెమో భా రతి,ఎస్ఓరమేష్రెడ్డి,డిప్యూటీ డెమో ప్రసన్నలత,డిప్యూ టీ హెచ్ ఈ ఓ కుమారి పా ల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు డీసీ ఆదిత్య రెడ్డి జన్మదిన వేడుకలు

కుటుంబ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో సందడిగా వేడుకలు



ప్రజాభూమి పొరుమామిళ్ల :

బద్వేల్ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తనయుడు, యువ నాయకుడు డీసీ ఆదిత్య రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో కుటుంబ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ వేడుకలు ఆత్మీయ వాతావరణంలో సాగగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదిత్య రెడ్డికి పూలమాలలు, శాలువాలతో అభినందనలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. యువ నాయకుడిగా ఆదిత్య రెడ్డి మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు, పార్టీకి మంచి సేవలు అందించాలని నాయకులు, అభిమానులు ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణుల మధ్య జరిగిన ఈ జన్మదిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆదిత్య రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రభుత్వ ఉర్దూజూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

- రాష్ట్రస్థాయిలో కడప జిల్లాకు రెండో స్థానం.. - జాతీయ స్థాయి పోటీలకు సాయిరాం ఎంపిక

ప్రజాభూమి, వేంపల్లె



చదువుతో పాటు క్రీడారంగంలోనూ ప్రతిభను చాటుకుంటూ వేంపల్లి ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి కడప జిల్లాకు రెండో స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో వేంపల్లి ప్రభుత్వ ఉర్దూ కళాశాల నుంచి పుణేష్ కుమార్, ఆది, ఈశ్వర్, సాయిరాం అనే నలుగురు విద్యార్థులు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. జట్టుగా సమన్వయంతో ఆడుతూ ప్రత్యర్థి జట్లకు గట్టి పోటీనిచ్చి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొచ్చారు. ఈ పోటీల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన సాయిరాం డిసెంబర్ 3వ తేదీన పంజాబ్‌లో జరగనున్న జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం కళాశాలకు మరింత గర్వకారణంగా నిలిచింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి జాతీయస్థాయికి ఎంపిక కావడం యువ క్రీడాకారులకు స్ఫూర్తి దాయకం. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహిస్తే వారు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించగలరనే విషయాన్ని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వ ఉర్దూ కళాశాల విద్యార్థుల విజయాలు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. విద్యార్థుల విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రవి, అధ్యాపకుడు ఫిరోజ్, ఫిజికల్ డైరెక్టర్ నూర్ మొహమ్మద్‌తో పాటు ఇతర అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులను అభినందిస్తూ, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సాయిరాం మరింత ఉన్నత ప్రతిభ కనబరిచి విజయంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. క్రీడా ప్రతిభకు సరైన ప్రోత్సాహం, నిరంతర సాధన తోడైతే గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం జాతీయస్థాయిలో రాణించగలరని ప్రభుత్వ ఉర్దూ కళాశాల విద్యార్థుల విజయం నిరూపిస్తోంది. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు షరీఫ్, ఇర్ఫాన్, షఫీఉల్లాహ్, బాషా, సలీం, బాబాఫక్రుద్దీన్, తదితరులు ఉన్నారు,

పులివెందులలో 22న యువతకు వాలీబాల్ టోర్నమెంట్

18 నుంచి 29 సంవత్సరాల యువతకు అవకాశం

ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు

స్నేహిత అమృతహస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల ప్రాంత యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ నెల 22వ తేదీ ఆదివారం పులివెందుల నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి, మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) సంయుక్త ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల రోడ్డు మార్గంలో ఉన్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి కార్యాలయం సమీపంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు 18 నిండి,29 సంవత్సరాల లోపు వయస్సు గల యువత అర్హులని తెలిపారు. పోటీలకు ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని, ఆసక్తి గల యువకులు జట్ల వారీగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో వాలీబాల్ పోటీలలో పాల్గొనాలని రాజు కోరారు. పూర్తి వివరాలకు, పేర్ల నమోదు కోసం 9966509364 నంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

అభయాంజనేయ ఆలయంలో కార్తీక మాస పూజలు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని కోతి సమాధి వద్ద గల అభయాంజనేయ స్వామి దేవస్థానము నందు, మంగళవారం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులివెందుల గ్రామ సరిహద్దులో గల అభయాంజనేయ స్వామి ఆలయం నందు స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకుల సిద్దు స్వామి అభి షేకాలు ఆకు పూజలు అనంతరం ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వగా మహా మంగళహారతి తో ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగానే ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి శుభకరమైన మంగళవారం నిర్వహించే పూజాధికాలతో పాటు తీర్థ ప్రసాద కార్యక్రమాలకు అత్యధిక ప్రాముఖ్యత కలదని ఆలయ అర్చకులు తెలియజేస్తూ ఈ రకమైనటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన ఉభయదారులందరికీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు భక్తజనం తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ జెడ్పీటీసీ షబ్బీర్

- మండలంలోని 17 పంచాయతీలకు వైసీపీ మద్దతుతో అభ్యర్థుల ఎంపిక

ప్రజాభూమి, వేంపల్లె



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కీలక సమావేశం నిర్వహించారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు వైసీపీ మద్దతుతో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులను ఎంపిక చేశారు. వేంపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ జెడ్పీటీసీ సభ్యుడు షబ్బీర్ వలి పేరును ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా జరిగేలా అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల నిర్వహణ ఉండాలని సూచించారు. అనంతరం వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ పార్టీ మద్దతుతో అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి మంచి ఆదరణ చూపించారని, అదే ప్రజాభిమానంతో పంచాయతీ ఎన్నికల్లోనూ ముందుకు సాగుతామని అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
బుధవారం 18 నవంబరు 2026

తిమ్మరాజు పల్లి వద్ద త్రాగునీటి పైప్లైన్ లీకేజ్

రోడ్డు పాలవుతున్న త్రాగునీరు

ప్రజా భూమి ప్రతినిధి
రామచంద్రపురం



తిరువతి జిల్లా రామచంద్రపురం మండలం, తిమ్మరాజు పల్లి వద్ద తాగునీటి పైప్లైన్ లీకేజీ తో రోడ్డు రోడ్డు పాలవుతున్న త్రాగునీరు. రాయల చెరువు- అనుపల్లి ప్రధాన రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన తాగునీటి పైపులు లీకేజీ వల్ల మీరు నిలిచిపోయి..... కుంటలా తయారైంది. దీంతో ద్విచక్ర వాహనదారులు, వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు స్పందించి వెంటనే పైప్లైన్ లీకేజీని అరికట్టి ఆర్ అండ్ డి రహదారిపై ఏర్పడిన భారీ గుంతను పూడ్చి వాహన దారుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలని గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

నీలిమా ప్రియదర్శిని ఈఎన్టీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రతి నెలా వివిధ కాలనీల్లో ఆదవరం ఫౌండేషన్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు

ప్రజా భూమి ప్రతినిధి
నాయుడుపేట



నాయుడుపేట పట్టణంలోని మంగపతినాయుడు నగర్ లో మంగళవారం ఆదవరం ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నీలిమా ప్రియదర్శిని ఈఎన్టీ అండ్ జనరల్ హాస్పిటల్, త్రినిటీ హాస్పిటల్ వైద్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో డాక్టర్ వి. నీలిమా ప్రియదర్శిని, డాక్టర్ ఎ. అనుదీప్ వైద్య పరీక్షలు నిర్వహించి, శిబిరానికి వచ్చిన వారికి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ముఖ్యంగా ఈఎన్టీ సంబంధిత సమస్యలతో వచ్చిన వారికి పరీక్షలు నిర్వహించారు. ఆదవరం ఫౌండేషన్ ట్రస్ట్ వైర్మన్ ఆదవరం నాగరయ్య ఆధ్వర్యంలో ప్రతి నెలా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. గతంలో ఎన్ఎస్ఆర్ కాలనీ, బీడీ కాలనీల్లో శిబిరాలు నిర్వహించగా, ఈ నెల మంగపతినాయుడు నగర్లో ఏర్పాటు చేశారు. కాలనీల వారీగా శిబిరాలు నిర్వహించడం ద్వారా స్థానిక ప్రజలకు తమ ప్రాంతంలోనే వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమాలను ప్రతి నెలా కొనసాగిస్తున్నారు

పుస్తకం హస్త భూషణం

కవి సమ్మేళనంలో బాలసుబ్రమణ్యంకు సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి
తొట్టంబేడు



59 వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు పురస్కరించు కొని శ్రీకాళహస్తి గ్రంథాల యంలో జరిగిన కవిసమ్మేనం లో దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, కవి,రచయిత, మిమిక్రీ కళాకారులు కయ్యూరు. బాలసుబ్రమణ్యం ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరవాణిల కన్నా గ్రంథాలయాలు ఎంతో విజ్ఞానాన్ని కలిగిస్తాయని, బాల్య దశ నుండే గ్రంథాలయాల పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయ పుస్తక ప్రాముఖ్యత పై కవితలు చదివారు. విద్యార్థులకు ఉల్లాసం కలిగించడానికి మిమిక్రీ ప్రదర్శన చేసారు. అనంతరం గ్రంథాలయ శాఖ అధికారి హరికృష్ణ, కవులు బాలుని సన్మానించారు.

తంబి రెడ్డి హేమకుమార్‌రెడ్డి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం.. పట్టణంలో సేవా కార్యక్రమాలకు శ్రీకారం

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట

నాయుడుపేట పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు తంబిరెడ్డి హేమకుమార్‌రెడ్డి జన్మదిన సందర్భంగా పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సమాజోపయోగ సేవల రూపంలో నిర్వహించడం స్థానికుల ప్రశంసలకు దారితీసింది. ఈ సందర్భంగా స్థానిక షణ్ముఖ సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం మేరీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేపట్టారు. వృద్ధుల అవసరాలపై దృష్టి సారించి నిర్వహించిన ఈ కార్యక్రమం పరిసరాల్లో ప్రశంసలకు నిలిచింది. అదేవిధంగా నాయుడుపేట పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆకలిదప్పులు తీర్చే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయడమే జన్మదిన వేడుకకు అసలు అర్థం అని పార్టీ కార్యకర్తలు అభిప్రాయపడ్డాయి. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మారంరెడ్డి ముత్యాలరెడ్డి, మారంరెడ్డి సాయిరెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్ బాదూరు లక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయుడుపేట పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు షేక్ రహమతుల్లా, నెమళ్లపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు. మేరీ వృద్ధాశ్రమ నిర్వాహకుడు బెన్నీతో పాటు పలువురు కార్యక్రమంలో భాగస్వాములయ్యారు



గ్రామ సర్పంచ్ ఎన్నికల రెండో విడత నామినేషన్లకు పటిష్టమైన పోలీస్ భద్రత

- డ్రోన్ల ద్వారా నామినేషన్ కేంద్రాలు, పరిసర ప్రాంతాలపై ప్రత్యేక నిఘా
- ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు
- చిత్తూరు సబ్-డివిజన్ డీఎస్పీ జె. వెంకటనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ ఎన్నికల రెండో విడత నామినేషన్ల ప్రక్రియను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చిత్తూరు సబ్-డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు చిత్తూరు సబ్-డివిజన్ డీఎస్పీ జె. వెంకటనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు సబ్-డివిజన్ పరిధిలోని యాదమరి, తవణంపల్లి, పూతలపట్టు, రొంపిచెర్ల, పులిచెర్ల, ఐరాల మండలాల్లో నిర్వహించనున్న రెండో విడత గ్రామ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద తగినంత మంది పోలీస్ సిబ్బందిని నియమించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొత్తం వీడియో చిత్రీకరణ ద్వారా పర్యవేక్షించనున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా, డ్రోన్ కెమెరాల సహాయంతో నామినేషన్ కేంద్రాలు, వాటి పరిసర ప్రాంతాలపై నిరంతర నిఘా ఉంచి, పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులు, వారి మద్దతుదారులు నామినేషన్ కేంద్రాల వద్ద గుంపులుగా గుమిగూడడం, ర్యాలీలుగా రావడం, అనవసరంగా హడావుడి సృష్టించడం వంటి చర్యలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అమలులో ఉన్న బి ఎం ఎస్ ఎస్ సెక్షన్ 163 నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి స్వేచ్ఛగా, ఎలాంటి భయం, ఒత్తిడి,



బెదిరింపులు లేకుండా నామినేషన్ దాఖలు చేసుకునే హక్కు ఉందని, ఆ హక్కుకు ఎవరైనా భంగం కలిగించే ప్రయత్నం చేస్తే ఉపేక్షించబోమని డీఎస్పీ స్పష్టం చేశారు. అభ్యర్థులు లేదా వారి మద్దతుదారులను బెదిరించడం, అడ్డుకోవడం, ఘర్షణలకు పాల్పడడం, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా వేదికలపై రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు లేదా శాంతిభద్రతలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎన్నికల విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అభ్యర్థితో సమానంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ప్రతి అభ్యర్థికి సమాన హక్కులు ఉన్నాయని, ఎన్నికల ప్రక్రియలో శాంతిభద్రతలు మరియు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని డీఎస్పీ పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ ఎన్నికల రెండో విడత నామినేషన్ల ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తయ్యేలా అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్సీపురంలో పది పంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు నోటిఫికేషన్

స్థానిక ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిద్దాం - ఎంపీడీవో పులిరాం సింగ్.

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రాపురం

మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పది పంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో పులిరాం సింగ్ నోటిఫికేషన్ విడుదల చేశారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. మండలంలో అనుపల్లె(యు ఆర్) కొత్త వేప కుప్పం (యు ఆర్) సికేపల్లి(బిసి మహిళ), రాయలచెరువు(యు ఆర్) ప్రసన్న వెంకటేశ్వరపురం(యు ఆర్ మహిళ) కమ్మ కండ్రిగ(యు ఆర్) గంగిరెడ్డిపల్లి(యు ఆర్) సి రామాపురం(బీసీ మహిళ) నడవలూరు(యు ఆర్ మహిళా) నెన్నూరు (బిసి జనరల్) అభ్యర్థులకు కేటాయించినట్లు ఆయన తెలిపారు. పది పంచాయతీలలో సర్పంచ్లతో



పాటు 80 వార్డులకు వార్డు సభ్యులకు ఎన్నిక నిర్వహిస్తామన్నారు. ఈనెల 18- 20 వ తేది వరకు ఎన్నికల అధికారులు నెత్త కుప్పం, కమ్మ కండ్రిగ, సి రామాపురం స్వర్ణ గ్రామ కార్యాలయాల వద్ద నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. 21న నామినేషన్ల పరిశీలన, 22న నామినేషన్ల తిరస్కరణ పై అప్పిల్స్, 23న అప్పీళ్లపై తీర్పులు, 24న అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, గుర్తులు కేటాయించడం జరుగుతుందన్నారు. 29 న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సంబంధిత పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహణ, అదేరోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన అభ్యర్థులకు డిక్లరేషన్ అందుచేత, ఉప సర్పంచ్ను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎక్కడైనా రీపోలింగ్ ఉన్నట్లయితే 30వ తేదీన రీపోలింగ్ నిర్వహించి, అదేరోజు మూడు గంటలకు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన, ఉప సర్పంచ్ ఎన్నిక చేపడతామని ఆయన తెలిపారు. అందరం కలిసికట్టుగా గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని, ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మూడు నామినేషన్ కేంద్రాలలో ప్రశాంతంగా,

స్వేచ్ఛగా నామినేషన్ల స్వీకరణకు విస్తృత భద్రతా ఏర్పాట్లు

ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు- ఆర్ సి పురం ఎస్సై భక్తవత్సలం

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

తిరుపతి జిల్లా ఎస్పీఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు మండలంలో 10 పంచాయతీలకు బుధవారం నుంచి శుక్రవారం వరకు జరిగే గ్రామ సర్పంచ్ ఎన్నికల రెండో విడత నామినేషన్ల ప్రక్రియను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చంద్రగిరి డిఎస్పి జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్సై భక్తవత్సలం ఒక ప్రకటనలో తెలిపారు. రెండో విడత గ్రామ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నెత్తుకుప్పం, కమ్మ కండ్రిగ, సి రామపురం నామినేషన్ కేంద్రాల వద్ద 60 మంది పోలీస్ సిబ్బందిని నియమించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొత్తం వీడియో చిత్రీకరణ ద్వారా పర్యవేక్షించనున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా, డ్రోన్ కెమెరాల సహాయంతో నామినేషన్ కేంద్రాలు, వాటి పరిసర ప్రాంతాలపై నిరంతర నిఘా ఉంచి, పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి స్వేచ్ఛగా, ఎలాంటి భయం, ఒత్తిడి, బెదిరింపులు లేకుండా నామినేషన్ దాఖలు చేసుకునే హక్కు ఉందని, ఆ హక్కుకు ఎవరైనా భంగం కలిగించే ప్రయత్నం చేస్తే ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థులు లేదా వారి మద్దతుదారులను బెదిరించడం, అడ్డుకోవడం, ఘర్షణలకు పాల్పడడం, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం



కలిగించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా వేదికలపై రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు లేదా శాంతిభద్రతలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎన్నికల విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అభ్యర్థితో సమానంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ప్రతి అభ్యర్థికి సమాన హక్కులు ఉన్నాయని, ఎన్నికల ప్రక్రియలో శాంతిభద్రతలు మరియు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

టీబీ ముక్తిభారత్ కార్యక్రమం ప్రజల్లోకి విస్తృత అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

మంగళం,తిరుపతి రూరల్: క్షయ వ్యాధి (టీబీ) నిర్మూలన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు డిజిటల్ సాంకేతికతను వినియోగించుకోవాలని తిరుపతి జిల్లా కుష్ఠ,ఎయిడ్స్, క్షయ వ్యాధుల అధికారిణి డాక్టర్ శైలజ సూచనల మేరకు (పి హెచ్ సి) మంగళంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలకు టీబీ ముక్త్ భారత్ యాప్ వినియోగం, దాని ఉపయోగాలు, ప్రజారోగ్యానికి కలిగే ప్రయోజనా లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా



హెల్త్ సూపర్వైజర్ కామరాజు మాట్లాడుతూ,టీబీ వ్యాధిని ముందుగానే గుర్తించడం, అనుమానితులను పరీక్షలకు పంపించడం,వ్యాధి నిర్ధారణ అయిన వారికి సకాలంలో చికిత్స అందించడం, చికిత్స మధ్యలో ఆపకుండా పూర్తిచేయించడం వంటి అంశాల్లో టిబీ ముక్త్ భారత్ డిజిటల్ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.క్షయ వ్యాధి గుర్తింపు, చికిత్స,రోగులకు సహకారం అందించడంలో యాప్ కీలకమైనదని తెలియజేశారు.ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలకు అవగాహన కల్పిస్తూ టీబీ వ్యాధిగ్రస్తులకు సంబంధించిన సేవలు,చికిత్సా సమాచారం మరియు అవసరమైన సహాయాన్ని పొందేందుకు ఉపయోగపడే విభాగాలైన జోష్ టీమ్(జోష్ గ్రూప్)నిక్షయ మిత్ర టీబీ రోగులకు పోషకాహారం, సామాజిక మరియు ఇతర సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చే దాతలు,సేవా దాతలకు సంబంధించిన విభాగంగా ను, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది టీబీ నిర్మూలన కార్యక్రమంలో తమ విధులకు సంబంధించిన సేవలను నిర్వహిం చేందుకు ఉపయోగపడే విభాగం, టీబీ నిర్మూలన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనాలనుకునే వ్యక్తులకు సంబంధించిన వాలంటీర్ విభాగం. టీబీ సంబంధిత సమాచారం మరియు సహాయం కోసం 1800-11- 6666 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉందని వివరించారు.టీబీ లక్షణాలు ఉన్నవారిని ముందుగా నే గుర్తించి కఫ పరీక్షలు, అవసరమైన వారికి ఎక్స్రే పరీక్షలు చేయించడం ద్వారా వ్యాధి నిర్ధారణలో జాప్యాన్ని తగ్గించవచ్చని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి సకాలంలో చికిత్స ప్రారం భించి, చికిత్స పూర్తయ్యే వరకు పర్యవేక్షిం చడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని, అలాగే టీబీ రోగులకు పోషకాహార సహాయం అందించేందుకు నిక్షయ్ మిత్రలను ప్రోత్సహిం చడం, స్వచ్ఛంద సేవకులు మరియు ప్రజలను కార్యక్రమంలో భాగస్వాములను చేయడం ద్వారా క్షయ వ్యాధి నిర్మూలన ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చవచ్చని తెలిపారు.ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో టీబీ లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం,రాత్రిపూట చెమటలు పట్టడం,గళ్ళ, గళ్ళలో రక్తం పడటం వంటి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి పరీక్షల నిమిత్తం పంపించాలని సూచించారు.టీబీ వ్యాధి సోకిన వారిని వివక్షకు గురిచేయకుండా వారికి మానసిక ధైర్యం కల్పించాలని,వైద్యుల సూచనల మేరకు మందులను క్రమం తప్పకుండా వాడేలా ప్రోత్సహించాలని తెలిపారు.టీబీ రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల ని, ఆరోగ్య శాఖ సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని హెల్త్ సూపర్వైజర్ కామరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మొహమ్మద్ యూసఫ్, ఆరోగ్య విస్తరణ అధికారి మురళి,టీబీ సూపర్వైజర్ దేవరాజులు, ఆశాకార్యకర్తలు,ఎఎన్ఎంలు, ఎమ్ఎల్హెచ్పీలు,ల్యాబ్ టెక్నీషియన్ ఏలుమలై ఇతల సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తలకు పోషన్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం.....

ప్రజా భూమి ప్రతినిధి,
పాకాల:(చంద్రగిరి)



తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, స్థానిక పాకాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రెండు రోజులపాటు అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సూపర్వైజర్ లు కిరణ్మయి,కృష్ణవేణి లు మంగళవారం తెలిపారు.పాకాల ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.రెడ్డి రామరాజు మాట్లాడుతూ చిన్నారులకు పోషణ మరియు విద్య అందించడం అంగన్వాడీలు ప్రధాన పాత్ర పోషించాలని తెలియజేశారు.రెండు రోజుల శిక్షణలో కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అందించాల్సిన పోషక ఆహారం వారి ఎదుగుదల,పర్యవేక్షణ,గృహ సందర్శనలు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
బుధవారం 18 నవంబరు 2026

వంద పడకల స్థాయి ఉన్నా కనీస పరికరాలు కరువు

- చంద్రగిరి ఏరియా ఆసుపత్రి అభివృద్ధిపై నిర్లక్ష్యమెందుకు?

పాత ఎక్స్-రే మిషన్లు, సీ-ఆర్మ్, స్కానింగ్, బ్లడ్ టెస్ట్ పరికరాలు లేక తిరుపతి రుయా, నారావారిపల్లెకు రోగుల రిఫర్

నారావారిపల్లె ఆసుపత్రి కంటే విశాలమైన ప్రాంగణం, 100 పడకల సామర్థ్యం ఉన్నా మౌలిక వసతుల్లో వెనుకబాటు

సరిలేని మార్చురీ ఫ్రీజర్ బాక్సులు.. మృతదేహాల భద్రతకు తిరుపతి ఆసుపత్రులకు తరలించాల్సిన దుస్థితి

రాత్రివేళల్లో ఒక్కరే సెక్యూరిటీ గార్డు.. మందుబాబుల వీరంగంతో మహిళా వైద్యులు, సిబ్బందికి భద్రతా కరువు!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:
చంద్రగిరి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి విస్తీర్ణంలో, సామర్థ్యంలో ఎంతో పెద్దదైనప్పటికీ.. ఆధునిక వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాల కొరతతో సాధారణ క్లినిక్ స్థాయికి పరిమితమైందని స్థానికులు, రోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్యం అందించే ఈ కీలక ఆసుపత్రిపై ప్రజాప్రతినిధులు, వైద్యశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే ఆధునీకరించాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.చంద్రగిరి పట్టణ నడిబొడ్డున విశాలమైన ప్రాంగణంలో, 100 పడకల సామర్థ్యంతో ఈ ఏరియా ఆసుపత్రి కొలువై ఉంది. ఆసుపత్రి చుట్టుపక్కలే మందుల దుకాణాలు, పండ్లు, నిత్యావసర వస్తువులు, హోటళ్లు అందుబాటులో ఉండటంతో రోగులకు, వారి సహాయకులకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారిపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రి మారుమూల ప్రాంతంలో ఉన్నప్పటికీ, అక్కడ ప్రత్యేక చొరవతో ఆధునిక వరికరాలు, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. కానీ, దానికంటే ఎంతో పెద్దదైన చంద్రగిరి ఏరియా ఆసుపత్రిలో మాత్రం ఆ స్థాయి వసతులు లేకపోవడం గమనార్హం. చంద్రగిరి ఆసుపత్రిలో నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ, తగిన ఆధునిక వైద్య పరికరాలు లేకపోవడంతో మెరుగైన వైద్యం అందించలేని నిస్సహాయ పరిస్థితి నెలకొంది.ఆసుపత్రిలో ఉన్న ఎక్స్-రే మిషన్ బాగా పాతబడిపోవడంతో స్పష్టమైన ఫలితాలు రావడం లేదు. శస్త్రచికిత్సలకు అత్యంత కీలకమైన సీ-ఆర్మ్ ఎక్స్-రే యంత్రం, ఆధునిక బ్లడ్ టెస్ట్ పరికరాలు లేకపోవడంతో నిరుపేద రోగులు సైతం ప్రైవేటు ల్యాబ్‌లను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది.జాతీయ రహదారికి అతి సమీపంలో ఉండటంతో నిత్యం రోడ్డు ప్రమాద బాధితులు ఇక్కడికి వస్తుంటారు. తలకు బలమైన గాయాలైనప్పుడు అవసరమైన సీటీ స్కానింగ్ సౌకర్యం, ఆధునిక ఆపరేషన్ థియేటర్ (ఓటీ) వసతులు లేకపోవడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని తిరుపతి రుయా ఆసుపత్రికి లేదా నారావారిపల్లెకు రిఫర్ చేస్తున్నారు. సకాలంలో అత్యవసర వైద్యం అందక మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడుతోంది.పనిచేయని మార్చురీ ఫ్రీజర్ బాక్సులు: ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం సౌకర్యం అందుబాటులో ఉన్నప్పటికీ, మృతదేహాలను భద్రపరిచే నాలుగు ఫ్రీజర్ బాక్సులు పూర్తిగా పాతబడిపోయాయి. అవి ఎంతవరకు పనిచేస్తాయో తెలియని పరిస్థితి ఉండటంతో, విదేశాల్లో ఉండే కుటుంబ సభ్యులు వచ్చే వరకు మృతదేహాలను భద్రపరచడానికి తిరుపతి రుయా లేదా స్విమ్స్ ఆసుపత్రులకు తరలించాల్సి వస్తోంది.ఇంత పెద్ద ఆసుపత్రిలో భద్రతా సిబ్బంది (సెక్యూరిటీ) కొరత తీవ్రంగా వేధిస్తోంది. కేవలం నలుగురు సెక్యూరిటీ గార్డులు మాత్రమే ఉండటంతో ఉదయం ఇద్దరు, మధ్యాహ్నం ఒకరు, రాత్రి సమయంలో కేవలం ఒక్కరు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. ముఖ్యంగా శని, ఆదివారాల్లో మరియు రాత్రి వేళల్లో మద్యం మత్తులో బైక్ ప్రమాదాలకు గురై రక్తగాయాలతో వచ్చే కొందరు యువకులు ఆసుపత్రిలో విపరీతంగా అరుస్తూ వీరంగం సృష్టిస్తున్నారు. రాత్రి డ్యూటీలో మహిళా వైద్యులు, నర్సులు ఉన్న సమయంలో ఒక్కరే సెక్యూరిటీ గార్డు ఉండటంతో వారు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు.చంద్రగిరి ఏరియా ఆసుపత్రిలో ఆధునిక ఎక్స్-రే, సీ-ఆర్మ్, స్కానింగ్, బ్లడ్ టెస్ట్ పరికరాలను సమకూర్చడంతో పాటు, ఆపరేషన్ థియేటర్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, కొత్త మార్చురీ ఫ్రీజర్ బాక్సులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే రాత్రివేళల్లో వైద్యులకు రక్షణగా అదనపు సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఈ సమస్యలపై కూలంకషంగా చర్చించి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, వైద్యశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు.

రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల కోసం మూడు రోజుల మెట్ట ప్రాంత ఉద్యానవన పంటల ప్రకృతి వ్యవసాయ వర్క్‌షాప్

ప్రకృతి వ్యవసాయ నమూనాల క్షేత్రస్థాయి పరిశీలన

- విత్తన గుళికలు, డ్రాట్ ప్రూఫింగ్, హాఫ్ మూన్, మామిడి పెరెన్నియాలిటీ నమూనాలపై అవగాహన.





ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి(చంద్రగిరి)
రాయలసీమ మరియు దక్షిణ కోస్తా జిల్లాల కోసం నిర్వహిస్తున్న మూడు రోజుల మెట్ట ప్రాంత ఉద్యానవన పంటల వర్క్‌షాప్‌లో భాగంగా తిరువతి జిల్లా చంద్రగిరి మండలంలోని చిన్నరామాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శన, క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏ. షణ్ముగం గారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ నీఈఓ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి. రామారావు, సీనియర్ థీమాటిక్ లీడ్ ని. చంద్రశేఖర్, చీఫ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ లక్ష్మానాయక్, రాయలసీమ మరియు దక్షిణ కోస్తా జిల్లాల జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు, నేచురల్ ఫార్మింగ్ అసోసియేట్స్ (ఎన్ఎఫ్ఏలు), సైన్స్ టీమ్ సభ్యులు, డీపీఎంయూ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నరామాపురం గ్రామంలో చేపడుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ముఖ్యంగా విత్తన గుళికల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, వాటి వినియోగం, వర్షాధార పరిస్థితుల్లో విత్తనాల మొలకెత్తుదలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే, తక్కువ వర్షపాతం మరియు కరువు పరిస్థితులను తట్టుకునేలా రూపొందించిన డ్రాట్ ప్రూఫింగ్ నమూనా, నేలలో తేమను సంరక్షించేందుకు దోహదపడే హాఫ్ మూన్ నమూనాల అమలు విధానాన్ని పరిశీలించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం మామిడి తోటల్లో పెరెన్నియాలిటీ నమూనాను పరిశీలించారు. మామిడి తోటల్లో అంతర పంటల సాగు, పంటల వైవిధ్యం, నేల ఆరోగ్య పరిరక్షణ, సంవత్సరం పొడవునా భూమిని ఉత్పాదకంగా వినియోగించుకునే విధానాల ప్రాధాన్యతపై చర్చించారు. ఈ నమూనాలు రైతులకు వాతావరణ మార్పులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు, స్థిరమైన ఆదాయ మార్గాలను అభివృద్ధి చేసుకోవడానికి ఎలా దోహదపడతాయో వివరించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వివిధ జిల్లాల ప్రతినిధులు మెట్ట ప్రాంతాల్లో ఉద్యానవన పంటల అభివృద్ధికి అనువైన ప్రకృతి వ్యవసాయ వినూత్న నమూనాలు, వాటి సాంకేతిక ప్రాధాన్యత, రైతులకు కలిగే ప్రయోజనాలపై అవగాహన పొందారు. క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించిన అనుభవాలను తమ తమ జిల్లాల్లోని రైతులకు చేరవేయడంతో పాటు, ఆయా నమూనాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అమలు చేయడం ద్వారా మెట్ట ప్రాంత ఉద్యానవన సాగును ప్రోత్సహించి, ప్రకృతి వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

రెండో విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం..

13 మండలాల్లో 203 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు.. 3.42 లక్షల మంది ఓటర్లు...

ప్రజాభూమి ప్రతినిధి, కడప, కలెక్టరేట్ :
జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్ మేరకు జిల్లాలోని 13 మండలాల్లో 203 గ్రామ పంచాయతీలకు సర్పంచి, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 3,42,983 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకోసం 1,984 పోలింగ్ కేంద్రాలు, 54 క్లస్టర్లు, నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. సి.కె.దిన్నె, పెండ్లిమర్రి, వల్లూరు, చెన్నూరు, కమలాపురం, చక్రాయపేట, లింగాల, వులివెందుల, సింహాద్రిపురం, తొండూరు, వి.ఎన్.పల్లి, వేంపల్లి, వేముల మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి.
18 నుంచి నామినేషన్లు :
ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 21న నామినేషన్ల పరిశీలన, 22న తిరస్కరణపై అప్పీళ్లకు అవకాశం కల్పిస్తారు. 23న అప్పీళ్ల పరిష్కారం, 24న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుంది.



29న పోలింగ్.. అదే రోజు ఫలితాలు :
ఈ నెల 29న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు. అదే రోజు ఉప సర్పంచి ఎన్నిక కూడా నిర్వహించనున్నారు.
బ్యాలెట్ పెట్టెలు సిద్ధం :
ఎన్నికల కోసం మొత్తం 1,984 బ్యాలెట్ పెట్టెలను కేటాయించారు. వీటిలో 331 ఇప్పటికే ఎంపీడీవో కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయి. మిగిలిన అవసరాల కోసం వివిధ పరిమాణాల్లో 1,653 పెట్టెలను కేటాయించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, ఎన్నికల సామగ్రి పంపిణీ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

గ్రామ పంచాయతీ నామినేషన్ల శిక్షణ చేపట్టిన అధికారులు...



ప్రజాభూమి యల్లనూరు
మండల వ్యాప్తంగా బుధవారం గ్రామ పంచాయతీ నామినేషన్ల ప్రారంభం కానున్న సందర్భంగా యల్లనూరు మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తాసిల్దార్ సింధు మరియు ఎంపీడీవో మనోహర్ బాబు ఆర్ఓ, ఏ ఆర్ ఓ ల అధ్యక్షతన నిర్వహించిన అనంతరం ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నామినేషన్ వేసిన వెంటనే ఆన్లైన్ చేయాలని అదేవిధంగా ఏవైనా కుల ధ్రువీకరణ కరణ పత్రాల సమస్య ఉంటే తహసీల్దారు అందుబాటులో ఉంటారు వారిని సంప్రదించి నామినేషన్లు దాఖలు చేయు అభ్యర్థులు సంప్రదించవచ్చు అదేవిధంగా గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా 144 సెక్షన్ కూడా అమలులో ఉన్నట్లు అధికారులు వెల్లడించడం జరిగింది మండల వ్యాప్తంగా 21 గ్రామ పంచాయతీ ఉండగా నాలుగు సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. 1. రైతు సేవ కేంద్రం పెద్దమల్లే పల్లి 2.ఎల్లనూరు మండలపరిషత్ కార్యాలయం 3. స్వర్ణ గ్రామం ఆఫీస్ యల్లనూరు 4.దంతాలపల్లి 5. గ్రామపంచాయతీ కార్యాలయం కూచివారి పల్లి అందుబాటులో ఉంటాయని అంతేకాకుండా 18 నుండి 20వరకు నామినేషన్ స్వీకరణ 21 పరిశీలన 24 ఉపసంహరణలు జరుగుతాయి కనుక జిల్లా కలెక్టర్ మరియు ఎలక్షన్ కమిషనర్ డిపిఓ ఆదేశాల మేరకు తప్పకుండా అభ్యర్థులు ఈ నియమాలు తప్పక పాటించాలని సిబ్బందికి తెలియజేస్తూ నాలుగు సెంటర్లకు ఒక ఆర్ఓ మరియు ఏఆర్వోలు అధ్యక్షతన జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు ఇతర శాఖలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నట్లు అధికారులు తెలియ జేశారు.

యువత ఆలోచనలతోనే వికసిత్ భారత్ సాధ్యం...

జిల్లా స్థాయి వికసిత్ భారత్ చాలెంజ్ ట్రాక్ పీపీటీ పోటీలు...



ప్రజాభూమి ప్రతినిధి, కడప, అర్బన్ : దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత ఆలోచనలు, సృజనాత్మకత, నూతన ఆవిష్కరణలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా పర్యాటక అధికారి ఏ. సురేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేరా యువ భారత్, స్టెప్ కడప సంయుక్త ఆధ్వర్యంలో యంగ్ లీడర్స్ డైలాగ్--2027లో భాగంగా జిల్లా స్థాయి వికసిత్ భారత్ చాలెంజ్ ట్రాక్ పీపీటీ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఫ్యూచర్ రెడినెస్ అనే అంశంపై పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మేరా యువ భారత్ పోర్టల్ ద్వారా నిర్వహించిన క్విజ్, వ్యాసరచన పోటీల్లో అర్హత సాధించిన వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాల యువతకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన ఉమ్మడి వైఎస్సార్ జిల్లా నుంచి 12 మందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి జనవరిలో ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే జాతీయస్థాయి యంగ్ లీడర్స్ డైలాగ్--2027లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. ప్రధానమంత్రి సమక్షంలో దేశాభివృద్ధికి సంబంధించిన వినూత్న ఆలోచనలు, సూచనలు వెల్లడించే అవకాశం లభిస్తుందని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జాతీయస్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకటలక్ష్మి, స్టెప్ సీఈఓ బి.వి. ప్రసాదరావు, శాఖల సిబ్బంది పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా ఏ. సురేష్ కుమార్, కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ ఎం. వెంకటనారాయణ, శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ జి. శ్రీనివాసులు వ్యవహరించారు.

అర్ధాంతరంగా ఆగిపోయిన అదనపు వాష్‌రూమ్ పనులు..!- పాడవుతున్న ఆట వస్తువులు...

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:
చంద్రగిరి పట్టణంలోని రాములవారి గుడి వీధిలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మౌలిక సదుపాయాల మెరుగుదలపై అధికారులు దృష్టి సారించాలని స్థానికులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. సుమారు 80 మంది చిన్నారులు చదువుకుంటున్న ఈ పాఠశాలలో ఆగిపోయిన అదనపు వాష్‌రూమ్ పనులను పూర్తి చేయడంతో పాటు, దెబ్బతిన్న ఆట వస్తువులకు మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.పాఠశాలలో ప్రత్యామ్నాయ వాష్‌రూమ్‌లు అందుబాటులో ఉన్నప్పటికీ, విద్యార్థుల అదనపు సౌకర్యార్థం గత ప్రభుత్వ హయాంలో కొత్త మరుగుదొడ్ల (వాష్‌రూమ్స్) నిర్మాణ పనులను ప్రారంభించారు. అయితే, ప్రభుత్వం మారిన తర్వాత ఆ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ప్రస్తుతం ఆ కట్టడం అసంపూర్ణంగా నిరుపయోగంగా ఉండిపోయింది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆగిపోయిన ఆ పనులను పునఃప్రారంభించి పూర్తి చేస్తే, అది విద్యార్థులకు మరింత ఉపయోగకరంగా మనుగడలోకి వస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పాఠశాల ఆవరణలో చిన్నారులు ఆడుకునే స్థలంలో ఇసుక చాలా తక్కువగా ఉండి గట్టి నేల తేలడంతో, పిల్లలు ఆడుకునేటప్పుడు కిందపడితే గాయాలయ్యే ప్రమాదం పొంచి ఉంది. పాఠశాల ఆవరణలో తగినంత ఇసుక పోయించి, ఆట స్థలాన్ని సురక్షితంగా తీర్చిదిద్దాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులు ప్రత్యేక చొరవ తీసుకుని అసంపూర్తిగా ఉన్న వాష్‌రూమ్ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని, ఆట స్థలంలో ఇసుక పోయించడంతో పాటు ఆట వస్తువులకు మరమ్మతులు చేయించి హాస్టల్ విద్యార్థుల రాకపోకలను నియంత్రించేలా తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.



నైపుణ్యానికి పట్టం.. 'ఇండో-మిమ్' ప్లేస్‌మెంట్స్‌లో ఎంబీయూ విద్యార్థుల హవా!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:
తిరువతిలోని మోహన్ బాబు యూనివర్సిటీ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభతో కార్పొరేట్ ప్రపంచంలో సత్తా చాటారు. యూనివర్సిటీలో బీటెక్ మెకానికల్ ఫైనల్ ఇయర్ చదువుతున్న 13 మంది విద్యార్థులు, ప్రముఖ గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థ 'ఇండో-మిమ్' నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగాలు సాధించారు. గత వారం జరిగిన ఎంపిక ప్రక్రియలో విద్యార్థులు తమ నైపుణ్యంతో కొలువులను కైవసం చేసుకున్నారు.? ఈ విజయంపై యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పి.వి.రమణ విద్యార్థులను అభినందించారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులకు ఇస్తున్న నాణ్యమైన శిక్షణే ఈ విజయానికి కారణమని కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కె. ఢిల్లీ బాబు, కెరియర్ డెవలప్మెంట్ అండ్ ప్లేస్‌మెంట్స్ డైరెక్టర్ అభినయ్ ఐరాల పేర్కొన్నారు. ఇండో-మిమ్ హెచ్ఆర్ మేనేజర్ కిరణ్ కుమార్ దాసరి పర్యవేక్షణలో రిక్రూట్‌మెంట్ డ్రైవ్ జరిగింది. విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం తమను ఎంతో ఆకట్టుకుందని కిరణ్ కుమార్ ప్రశంసించారు. చదువు పూర్తికాకముందే ప్రతిష్టాత్మక సంస్థలో ఉద్యోగాలు సాధించడం గర్వకారణం ఉందని మేనేజ్‌మెంట్ పేర్కొంది.



సేవకు డాక్టరేట్ కిరీటం.. వేము దినకర్ బాబుకు అరుదైన గౌరవం

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
వాకాడు పేద ప్రజలకు అండగా నిలుస్తూ, క్రైస్తవుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కోట, వాకాడు, చిట్టమూరు మండలాల కె వి సి ప్రెసిడెంట్ వేము దినకర్ బాబుకు గౌరవ డాక్టరేట్ లభించనుంది. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, పలువురికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్న ఆయనకు ఈ గుర్తింపు దక్కడం పట్ల అభిమానులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రేపు నెల్లూరులో జరిగే కార్యక్రమంలో ఆయన డాక్టరేట్ స్వీకరించనున్నారు. ఈ గౌరవం ఆయన సేవా ప్రయాణంలో మరో మైలురాయిగా నిలవాలని పలువురు ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు.



ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు దోమతెరల పంపిణీ - డాక్టర్ మనోజ్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి, గాలివీడు
మండలంలోని గాలివీడుప్రభుత్వ వసతి గృహాలకు డాక్టర్ మనోజ్ కుమార్ చేతుల మీదుగా దోమతేరలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ మనోజ్ కుమార్ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, దోమల బెడద నుంచి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. కే.జీ.బీ.వీ స్కూల్ బాలికల విద్యాలయంవసతి గృహ విద్యార్థులకు దోమతెరలను పంపిణీ చేశారు.సబ్ యూనిట్ అధికారి జి.జయరామయ్య మాట్లాడుతూ ఎడిస్, అనాఫిలిస్ దోమల కాటు వల్ల డెంగ్యూ (ప్లేట్‌లెట్స్ తగ్గడం), మలేరియా, చికున్‌గున్యా (కీళ్ల నొప్పులు) వంటి తీవ్రమైన జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది అని తెలిపారు. రాత్రి వేళల్లో నిద్రించేటప్పుడు తప్పనిసరిగా దోమతెరలు వాడాలి. కాళ్లు, చేతులు పూర్తిగా కప్పేలా దుస్తులు ధరించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత హాస్టల్, పాఠశాల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ శిల్ప, రాధమ్మ, చంద్రకళ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాలమ్మ పబ్లిక్ హెల్త్ నర్స్ సూపర్‌వైజర్ సురేంద్ర రెడ్డి ప్రమీల ఆరోగ్య కార్యకర్తలు నాగభూషణమ్మ మల్లికార్జున ఇందిరా, నాగేశ్వరమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

జనరల్ 10

బుధవారం 18 నవంబర్ 2026

చెరువులో బాలుడి మృతదేహం లభ్యం

- ఒమ్మంగిలో విషాదం

ప్రజాభూమి, ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గత రాత్రి నుంచి కనిపించకుండా పోయిన ఏడో తరగతి విద్యార్థి వినయ్ శివశంకర్ మృతదేహం రాచపల్లి గ్రామ పొలాల్లోని గుల్లెంకల చెరువులో లభ్యమైంది. ఒమ్మంగి గ్రామానికి చెందిన మొండి వెంకటరమణ కుమారుడైన వినయ్ శివశంకర్ స్థానిక గాయత్రి పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి బాలుడు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బంధువులు, గ్రామస్తుల సహకారంతో రాత్రంతా గాలింపు చర్యలు చేపట్టడంతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ బాలుడి



ఆచూకీ కోసం సమాచారం పంచుకున్నారు. ఈ క్రమంలో రాచపల్లి గ్రామ పొలాల్లోని గుల్లెంకల చెరువులో బాలుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్నేహితులతో కలిసి స్నానానికి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి బాలుడు మృతి చెంది ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే మృతికి గల ఖచ్చితమైన కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చేతికందిన కుమారుడు అకాల మరణంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ విషాద ఘటనతో ఒమ్మంగి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు రామిశెట్టి మునసీబు, నాని సార్ తదితరులు బాలుడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.



శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయ 25వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో కొలువై ఉన్న శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయ 25వ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సొలస గిరిధర్ గాంధీ, సొలస విశ్వనాథం సంయుక్త ప్రకటనలో వార్షికోత్సవ ఏర్పాట్ల వివరాలను వెల్లడించారు. డిసెంబర్ 22 నుండి 26 వరకు ఐదు రోజులపాటు జరిగే ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు వివిధ ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు పెద్దింటి శ్యామ్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఉత్సవాల్లో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు పెద్దింటి శ్యామ్, పెద్దింటి భార్గవ్ కోరారు.

రైతులు ఎరువులను యాప్ ద్వారా బుక్ చేసుకోవాలి



ప్రజాభూమి ప్రతినిధి. చాట్రాయి

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో రూపొందించిన ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ యాప్ ద్వారా రైతులు ఎరువులు కొరకు తమ వివరాలను నమోదు చేసుకొని ఎరువులను పొందవలెనని మండల వ్యవసాయ శాఖ అధికారి బి శివ శంకర్ సూచించారు. మంగళవారం చాట్రాయి మండలంలోని ఆర్ ఎస్ కె వద్ద మండలంలోని ఎరువులు సరఫరా చేసే డీలర్లుకు, పిఎసిఎస్ (జూఖఎం)సెక్రటరీస్ గ్రామస్థాయి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు యాప్ వినియోగంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులకు కావలసిన ఎరువులను యాప్ లో బుక్ చేసుకుని ఎరువులు పొందాలని యాప్ ను రైతులు ప్లేస్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించడం జరిగినది. రైతులు తమ ఆధార్ తో ఈ యాప్ నందు లాగిన్ అయ్యి పంట వివరాలను వెరిపై చేసుకుని కావలసిన ఎరువులు రైతులే నమోదు చేసుకోవాల్సిందిగా కోరడమైనది. రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలోని గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సూచించడం జరిగినది. రైతులు వారి సర్వే నెంబర్ ద్వారా ఎరువులను బుక్ చేసుకుని క్యూఆర్ కోడ్ ను పొందుతారు. ఈ క్యూఆర్ కోడ్ తో రైతులు వారికి కావలసిన డీలర్స్ ని లేదా ప్రైమరీ అగ్రికల్చర్ సొసైటీ నందు నమోదు చేసుకుని ఎరువులు ూ= కోడ్ ద్వారా పొందగలరు అని తెలియజేయడం జరిగినది.

ప్రభుత్వం తూఫాన్ దృష్టిలో పెట్టుకోవాలి!

- ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ ఫీజు గడువు తేదీని పెంచాలి!
- పిడిఎస్యు డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



ఇంటర్మీడియట్ ఎగ్జామ్ ఫీజు గడువు తేదీని పెంచాలని పిడిఎసు ఆధ్వర్యంలో స్థానిక ఆర్ ఐ ఓ కె.యోహాను కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎసు జిల్లా అధ్యక్షుడు కాకినాని మాట్లాడుతూ గత పది రోజుల క్రితం వచ్చినటువంటి తుఫాను మరియు అనేక రకాల కారణాలవల్ల వచ్చినటువంటి సెలవుల వల్ల యాజమాన్యాలు విద్యార్థులకి సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్ల జిల్లాలో ఇంకా మూడు నుంచి నాలుగు వేల మంది విద్యార్థులు ఎగ్జామ్ ఫీజు కట్టలేని పరిస్థితి ఏర్పడిందని నాని అన్నారు. గత నెల 29కి ఎటువంటి రుసుము లేకుండా ఎగ్జామ్ ఫీజు కట్టించుకున్నప్పటికీ ఈరోజుతో 1000 రూపాయలు ఫైన్‌తో గడువు ముగుస్తున్న నేపద్యంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని నాని తెలిపారు.-2024 2025 విద్యా సంవత్సరం జనవరి వరకు కూడా ఫైన్లతో ఎగ్జామ్ ఫీజు కట్టించుకునే ఆకాశం కల్పించాలని అదే పద్ధతిని కొనసాగించాలని నాని అధికారులను కోరారు. కావున వెంటనే ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ మరియు ప్రభుత్వం ఆలోచన చేసి ఎగ్జామ్ ఫీజు కట్టెటువంటి గడువుని విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని పెంచవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. మహేష్. ఏ.కార్తీక్, ఆర్. రాఘవ, కే ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపునకు ప్రత్యేక చర్యలు

ప్రజాభూమి ఏలూరు



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ తెలిపారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, జననాల రేటు తగ్గడం, జనాభా మార్పుల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గుతోందన్నారు. 2027 మార్చి నుంచి 'బడి పిలుస్తోంది' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న ఉచిత పుస్తకాలు, డిజిటల్ తరగతి గదులు, ల్యాబ్‌లు, ఇతర ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామన్నారు. బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష సిబ్బంది సమన్వయంతో విద్యార్థుల నమోదు పెంపునకు నిరంతర పర్యవేక్షణ చేపడతామని డీఈఓ వెల్లడించారు.

గ్రంథాలయ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించిన డాక్టర్ వరలక్ష్మి

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



తాళ్లపూడిలో నిర్వహిస్తున్న 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాళ్లపూడి మండల వెటర్నరీ వైద్యురాలు డాక్టర్ ఎస్. వరలక్ష్మి హాజరయ్యారు. తొలుత విద్యార్థులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవచ్చని, ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి ఏ. నరేష్ రాబోయే కార్యక్రమాల వివరాలను తెలియజేసి, వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించారు.

మరో తుఫాన్ వస్తోంది.. ప్రజలు జర జాగ్రత్త!

- ఈ నెల 18 నుంచి ఐదు రోజుల పాటు భారీ వర్షాలు, ఈదురుగాలులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. తహసీల్దార్ లక్ష్మి లావణ్య

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



మరో తుఫాన్ ముప్పు పొంచి ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తాళ్లపూడి తహసీల్దార్ లక్ష్మి లావణ్య సూచించారు. ఈ నెల 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఐదు రోజుల పాటు భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఆమె ఒక ప్రకటనలో వెల్లడించారు. గత రెండు తుఫాన్ల కారణంగా ప్రజలు తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నారని, ఈసారి ముందస్తు జాగ్రత్తలు పాటించి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూసుకోవాలని కోరారు. సెల్ టవర్ల నిర్వాహకులు తగినంత డీజిల్ నిల్వలు ఉంచుకుని జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని, ఫోన్ సేవలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు వెళ్లరాదని, ముఖ్యంగా కొవ్వాడ వరద నీటి ప్రవాహ ప్రాంతాల్లో రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. భారీ వర్షాలు, ఈదురుగాలుల సమయంలో విద్యుత్ స్తంభాలు, పురాతన భవనాల సమీపంలో ఉండరాదని తెలిపారు. తెగిపడిన లేదా వేలాడుతున్న విద్యుత్ తీగలు, వంగిన, విరిగిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. ఇళ్లలోకి వరద నీరు చేరే పరిస్థితి ఉంటే ముందుగానే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయాలని, తడి చేతులతో స్విచ్‌లు, మీటర్లు, విద్యుత్ పరికరాలను తాకరాదని హెచ్చరించారు. రైతులు తమ పంటలను వీలైనంత త్వరగా సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని తహసీల్దార్ సూచించారు. తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ అధికారుల సూచనలు పాటించాలని ఆమె కోరారు.

చనుబండ గ్రామంలో ఇంటింటి ప్రచారం



ప్రజాభూమిప్రతినిధి - చాట్రాయి

చాట్రాయి మండలం, చనుబండ గ్రామంలో మంగళవారం టిడిపి బిజెపి జనసేన బలపరిచిన చనుబండ సర్పంచ్ అభ్యర్థిని వనమా నాగలక్ష్మి ని సర్పంచ్ గాను, ప్యానెల్ లో పోటీ చేయుచున్న వార్డు సభ్యులను గుర్తులపై మీ అమూల్యమైన ఓటు ముద్రను వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రార్థిస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారం చేసిన సర్పంచ్ అభ్యర్థిని నాగలక్ష్మి, చనుబండ పిఏసిఎస్ చైర్మన్ మోరంపూడి శ్రీనివాసరావు, చనుబండ ఎంపీటీసీ సభ్యుడు తీర్థాల అద్భుతరావు, చీదిరాల మారేశ్వరరావు, పరసా వెంకట శ్రీనివాసరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



జీలుగుమిల్లి మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ ఎన్నికలలో పోటీ

- సిరిబత్తుల సీతారామయ్య

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తుందని సిపిఎం మండల నాయకులు సిరిబత్తుల సీతారామయ్య చెప్పారు.వంక వారి గూడెం సర్పంచ్ అభ్యర్థిగా తెల్లం సంకరుడు, ఐదు వార్డులు నెంబర్లుగా సిపిఎం నుంచి ఈరోజు నామినేషన్ వేసినట్లు చెప్పారు. 9వ వార్డు నుంచి కేచల రమణ, తాటి ఆకుల గూడెం 8వ వార్డు నుంచి కురసా జయమ్మ,10వ వార్డు నుంచి కారం పావని,అంకన్న గూడెం పంచాయతీ నుంచి తోడం గంగులు,సోడియం ముక్కమ్మ, ముచ్చిక విజయ్ బాబు మూడు వార్డులు పోటీ పాల్గొంటారని చెప్పారు. జీలుగుమిల్లి నాలుగో వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి 9వ వార్డులో కెచ్చల రవణ పోటీ చేస్తున్నారని ప్రజల సమస్యల కోసం నిత్యం పోరాడే సిపిఎం అభ్యర్థుల్ని గెలిపించాలని అలాగే స్వతంత్ర వార్డు అభ్యర్థులకు సిపిఎం మద్దతు తెలియజేస్తుందని మండల నాయకులు సిరి బత్తుల సీతారామయ్య,చిట్టి బొమ్మ కొండలరావు,తెల్లం శంకరుడు, కారం నాగ దుర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ముంచుకొస్తున్న అక్వాన్ తుఫాన్ ముప్పు

- భయం గుప్పిట్లో తీర ప్రాంత వాసులు
- యుద్ధ ప్రాతిపదికన గత నష్టపరిహారం అందించాలని డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

మళ్లీ అక్వాన్ పేరుతో బంగాళాఖాతంలో వాయుగుండం వస్తుండడంతో తూర్పు, పశ్చిమ, ఏలూరు జిల్లాల ప్రజలు, ముఖ్యంగా తీర ప్రాంత వాసులు భయం గుప్పెట్లో గజ గజ వణికి పోతున్నారు. ఇప్పటికే అర్నాబ్, మురుసు తుఫాన్లు కారణంగా సర్వస్వం కోల్పోయిన అన్నదాతలు మళ్లీ గోరుచుట్టుపై రోకటి పోటు మాదిరిగా మారిందని గగ్గోలు ఎత్తి పోతున్నారు. ఈ నెల 19,20 తేదీలకు వాయుగుండం తీవ్ర తుఫాన్ గా మారుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో ముఖ్యంగా తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలో వరి,అరటి, కొబ్బరి, ఉద్యానవన తుడుసుకు పెట్టు పోయాయని ఇక మిగిలింది ఆక్వా రైతులు అక్కడక్కడ ఉన్నారని ఈసారి కనుక అదే విధంగా తీవ్రవాయుగుండం వస్తే మొత్తానికి రైతాంగం తీవ్ర అప్పుడు ఓబుల్లో కూలిపోతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మళ్ళీ కనుక తీవ్ర తుఫాను వస్తే ఉన్న కొబ్బరి చెట్లు చాలా వరకు కూలిపోతాయని, ఇల్లు కూడా దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికులు, మత్స్య కారులు కూడా ఇ ప్పటికీ ఉపాధి దెబ్బతిన్న నేపథ్యంలో మళ్లీ ఉపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

యుద్ధ ప్రాతిపదికన గత నష్టపరిహారం అందించాలని డిమాండ్:

ఆర్నాబ్, మురుసు తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులు, ఇతర బాధితులకు తక్షణమే పయు ద్ధ ప్రాతిపదికన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. సర్వస్వం కోల్పోయిన రైతులకు నష్టం జరిగి మూడు వారాలు కావస్తున్న ఇంతవరకు నష్ట పరిహారం చెల్లించలేదని విమర్శిస్తున్నారు. కావున వెంటనే వెస్ట్ గోదావరి అని చెల్లించాలని కోరుతున్నారు.

కివ్వకలో పంచాయతీ పదవులపై ఏకాభిప్రాయం

- కూటమికి సర్పంచ్.. వైసీపీకి ఉపసర్పంచ్
- 8 వార్డుల్లో వైసీపీకి 5, కూటమికి 3 వార్డుల కేటాయింపు

ప్రజాభూమి కుకునూరు



మండలంలోని కివ్వక గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఎన్నికపై రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కూటమి, వైసీపీ నాయకులు పరస్పర అవగాహనతో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ అవగాహనలో భాగంగా సర్పంచ్ పదవిని కూటమి అభ్యర్థికి, ఉపసర్పంచ్ పదవిని వైసీపీకి కేటాయించారు. అదేవిధంగా మొత్తం ఎనిమిది వార్డు సభ్యుల స్థానాలకు గాను ఐదు వార్డులను వైసీపీకి, మూడు వార్డులను కూటమికి కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి, వైసిపీ పార్టీల నాయకులు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసం తామంతా ఏకమయ్యామని, గ్రామ ప్రయోజనాలే పరమావధిగా భావించి, రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. పార్టీల మధ్య పరస్పర అవగాహనతో గ్రామ అభివృద్ధి కోసం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ ఐక్యతకు ప్రాధాన్యతనిస్తూ నాయకులు తీసుకున్న నిర్ణయాన్ని గ్రామ ప్రజలు అభినందించారు.

ప్రజాభూమి
పోలవరం
11
బుధవారం 18 నవంబరు 2026

పాఠశాలలలో అంగన్వాడీలలో మెనూ సక్రమంగా పాటించాలి

జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి-రంపచోడవరం



పోలవరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో, మధ్యాహ్నం భోజన పథకం అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలలో నిబంధన ప్రకారం పాలు గుడ్లు, చెక్కిలు బాల బాలికలకు, బాలింతలకు గర్భిణీ స్త్రీలకు ఎప్పటికప్పుడు అందజేయాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం మారేడుమిల్లి మండలం జి.ఎం. వలస గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి పాఠశాలలో విద్యా బోధన ఎలా సాగుతోంది, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు తదితర సమస్యలు ఏమైనా ఉన్నాయా ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు.అనంతరం విద్యార్థులలో సాధారణ పరిజ్ఞానాన్ని పెంపొందించే ఉద్దేశంతో పలు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు అడిగి వారి సమాధానాలను తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, మంచి విద్యా ప్రమాణాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, భోజనం నాణ్యత, రుచి,మెనూ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా గుజ్జిమాడి వలస గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో మాట్లాడి వారికి అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర సదుపాయాలను పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.


అదేవిధంగా బాలబాలి కలకు ఆటపాటలతో విద్యపై దృష్టిపెట్టే విధంగా ఆటపాటలతో విద్యను బోధించాలని ఆయన సూచించారు. అంగన్వాడి కేంద్రాలకు పాలు గుడ్లు, చెక్కీలు వెండర్లు ఏ విధంగా సరఫరా చేయుమన్నది ఆయన ఆరా తీశారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు బరువు, ఎత్తు కొలతలు సంబంధిత రిజిస్టర్లో నమోదు చేయాలని ఆయన అన్నారు.

నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు పాటిస్తూ...

అభ్యర్థులకు తగిన మార్గదర్శకం అందించాలి

ఎన్నికల పరిశీలకులు చేతన్‌తో కలిసి నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి-రంపచోడవరం



పోలవరం జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రంపచోడవరం మండలం పెదగెద్దాడ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకులు చేతన్‌తో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సహకారం, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల అమలు తీరును పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ నామినేషన్ పత్రాలు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించాలని స్పష్టం చేశారు. నామినేషన్ పత్రాలు సమర్పించే సమయంలో చిన్న చిన్న సందేహాలు లేదా లోపాలున్నాయని వెంటనే తిరస్కరించకుండా, ఎన్నికల కమిషన్ నిబంధనల పరిధిలో అభ్యర్థులకు తగిన విధంగా వివరించి మార్గనిర్దేశం చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం, పక్షపాతం లేకుండా ప్రతి అభ్యర్థికి నిబంధనల ప్రకారం సమాన అవకాశం కల్పించాలని ఆదేశించారు.ఎన్నికల పరిశీలకులు చేతన్ నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో జరుగుతున్న ప్రక్రియను పరిశీలించి, ఎన్నికల నిర్వహణకు సంబంధించి అమలు చేస్తున్న విధివిధానాలను సమీక్షించారు. నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, రికార్డులు, ఇతర ఏర్పాట్లు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి అత్యంత ముఖ్యమని, ప్రతి దశలో నిబంధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు మాట్లాడి నామినేషన్ల స్వీకరణకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహకారం అందిస్తూ, ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి జి భాస్కర్, సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా. రామారావు

ప్రజా భూమి ప్రతినిధి-రంపచోడవరం

త్వరలో జరగనున్న సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికలలో పోటీ చేయదలచిన గిరిజన అభ్యర్థులు తమ పెసా (పంచాయత్ ఎక్స్‌టెన్షన్ టు ది షెడ్యూల్డ్ ఏరియాస్) ఉపాధ్యక్ష, కార్యదర్శి పదవులకు రాజీనామా చేసి, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చేత ఆమోదింపజేయాలనే నిబంధనను ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా. రామారావు తీవ్రంగా ఖండించారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రత్యేక చట్టాలు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న ఈ నిబంధన గిరిజన నాయకత్వాన్ని అణచివేసే కుట్రగా భావిస్తున్నామని ఆయన అన్నారు. గ్రామ్‌సభా చట్టం–1996 ప్రకారం గ్రామసభలకు, స్థానిక గిరిజన స్వపరిపాలనకు పెసా కమిటీలే మూలస్తంభం. గ్రామ స్వరాజ్యాన్ని, అటవీ హక్కులను, సాంప్రదాయాలను కాపాడే పెసా కమిటీ పదవులను, స్థానిక సంస్థల (సర్పంచ్/వార్డు మెంబర్) ఎన్నికలతో ముడిపెట్టి రాజీనామా కోరడం చట్ట విరుద్ధం. ఇవి రెండు వేర్వేరు పరిపాలనా కోణాలు అనీ లోతా. రామారావు అన్నారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ మరియు అటవీ ప్రాంతాల రక్షణ చట్టాల ప్రకారం, గిరిజనేతరుల జోక్యాన్ని అరికట్టడానికి, గిరిజనుల హక్కులను కాపాడటానికి పెసా కమిటీలకు ప్రత్యేక అధికారాలు ఇవ్వబడ్డాయి. స్థానిక నాయకులు ఎన్నికల్లో పోటీ చేస్తే వారిని పదవుల నుండి తప్పుకోవాలని ఒత్తిడి చేయడం గిరిజనుల రాజ్యాంగ హక్కులను హరించడమే అవుతుందనీ ఆయన అన్నారు.

నామినేషన్ల పరిశీలన గడువు లోపు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వద్ద రాజీనామాలు ఆమోదం పొంది, ఆ ఉత్తర్వులు రిటర్నింగ్ అధికారులకు అందజేయడం అనేది చాలా తక్కువ వ్యవధిలో అసాధ్యమైన విషయం. ఇది ఎంతో మంది అర్హులైన గిరిజన అభ్యర్థులను ఉద్దేశపూర్వకంగా పోటీ నుండి దూరం చేసే కుట్రగా కనిపిస్తున్నదనీ అన్నారు. ఏజెన్సీలో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసే గ్రామ్‌సభా కమిటీ ఉపాధ్యక్ష, కార్యదర్శులు రాజీనామా చేయాలనే నిబంధనను తక్షణమే రద్దు చేయాలనీ, కలెక్టర్ మరియు ప్రభుత్వ వెంటనే స్పందించి, ఎన్నికల నిబంధనలలో గిరిజన చట్టాలకు అనుగుణంగా మినహాయింపునిస్తూ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాలలో స్థానిక స్వపరిపాలనను బలహీనపరిచే ఏ ఒక్క నిబంధనను కూడా ఆదివాసి గిరిజన సంఘం సహించదనీ,ఈ విషయమై అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాలు పార్టీలకతీతంగా ఏకమై గిరిజన చట్టాల పరిరక్షణ కోసం గళం విప్పాలని పిలుపునిచారు

గ్రామ పంచాయతీ ఎన్నికలను

ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలి

పోలవరం జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి ఐపీఎస్

ప్రజా భూమి ప్రతినిధి-రంపచోడవరం



జిల్లాలో రెండు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పటిష్టమైన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని పోలవరం జిల్లా ఎస్పీ శ్రీ కె. చక్రవర్తి పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

గ్రామాల్లో రాజకీయ, వ్యక్తిగత కక్షలతో అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందుగానే గుర్తించి, చట్టప్రకారం బైండోవర్ చర్యలు చేపట్టాలి.బైండోవర్ చేసిన వ్యక్తులు నిబంధనలను ఉల్లంఘించకుండా, తగిన బాండ్లను ఎగ్జిక్యూట్ చేయించాలి. గ్రామాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేసి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలి.

సమస్యాత్మక గ్రామాల్లో అవసరాన్ని బట్టి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, లాడ్జీల తనిఖీలు నిర్వహించాలి. ఓటర్లను ప్రలోభపెట్టడం, బెదిరించడం, భయభ్రాంతులకు గురిచేయడం, ఓటు హక్కు వినియోగించుకోకుండా అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. ఎన్నికల సమయంలో కుల, మత, వర్గ విద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలు, ప్రచారాలను నియంత్రించాలి. సోషల్ మీడియాలో ఎన్నికలకు సంబంధించి తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి. ఎన్నికల సమయంలో వదంతులు వ్యాప్తి చెందకుండా సోషల్ మీడియా వేదికలను నిరంతరం పర్యవేక్షించాలి. గ్రామ సభలు, పల్లె నిద్ర కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలి. ఎన్నికల కారణంగా గ్రామాల్లో వ్యక్తిగత కక్షలు, వర్గ విభేదాలు, ఘర్షణలు తలెత్తకుండా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువతకు అవగాహన కల్పించాలి.గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంతంగా జరిగేలా ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. ప్రజలు వదంతులను నమ్మవద్దని, వాటిని ఇతరులకు పంపవద్దని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టడం, బెదిరించడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు ఎవరూ పాల్పడవద్దని హెచ్చరించారు.ప్రతి ఓటరు ఎటువంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకునేలా పోలవరం జిల్లా పోలీసు శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపడుతుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

నేడు పంచాయతీ నామినేషన్ల పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి-అడ్డతీగల



మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టమైన నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) నేడు ప్రారంభమైంది. మండల పరిధిలోని 22 గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను అధికారులు పరిశీలిస్తున్నారు.మండలంలోని ఏడు నామినేషన్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుంచే ఎన్నికల అధికారులు పరిశీలన ప్రక్రియ చేపట్టారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలు, ధ్రువపత్రాలను ఎన్నికల నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల అర్హతను నిర్ధారించే ప్రక్రియ కొనసాగుతోంది.ఈ సందర్భంగా ఎంపీడీవో ఏవీవీ కుమార్ మాట్లాడుతూ స్క్రూటినీ ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పరిశీలన జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. నామినేషన్ల పరిశీలన అనంతరం ఏ అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందుతాయి, ఎవరికి తిరస్కరణ ఎదురవుతుందనే అంశంపై అభ్యర్థులు, గ్రామ ప్రజల్లో ఆసక్తి నెలకొంది.

వైసీపీలోకి టీడీపీ నేతలు చేరికలతో

పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం



ప్రజాభూమి ప్రతినిధి-గంగవరం

సూరంపాలెం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు చేరడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది టీడీపీ సీనియర్ నాయకుడు శారపు గోపాలకృష్ణతో పాటు మాజీ వార్డు సభ్యులు చిన్నబ్బాయి కారం త్రిమూర్తులు వైఎస్సార్‌సీపీలో చేరారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ రఘు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు గ్రామస్థాయిలో రాజకీయ అనుభవం కలిగిన నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరడంతో స్థానికంగా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది గ్రామంలో పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయా అన్న ఆసక్తి స్థానిక రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది ఈ కార్యక్రమంలో సూరంపాలెం మాజీ సర్పంచ్ బల్లెం శివతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పీసా గ్రామసభ కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు అనర్హులు

నామినేషన్ చెల్లుబాటుకు ముందస్తు రాజీనామా, ఆమోద పత్రం సమర్పణ తప్పనిసరి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి-రంపచోడవరం

పెసా చట్టం కింద ఏర్పాటైన గ్రామసభల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ లేదా వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు అర్హులు కారని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం, 1994లోని సెక్షన్ 18(1) ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ సేవకులు, స్థానిక సంస్థల అధికారులు, ప్రభుత్వ నిధుల నుంచి సహాయం పొందే సంస్థల ఉద్యోగులు, చట్టబద్ధంగా ఏర్పాటైన సంస్థల్లో పదవులు నిర్వహిస్తున్న వ్యక్తులు గ్రామ పంచాయతీ సభ్యులుగా ఎన్నిక కావడానికి లేదా సభ్యులుగా కొనసాగడానికి అర్హులు కారని ఆయన తెలిపారు.పార్లమెంటు రూపొందించిన పంచాయతీల (షెడ్యూల్డ్ ప్రాంతాలకు విస్తరణ) చట్టం, 1996 నిబంధనల ప్రకారం గ్రామసభ ఉపాధ్యక్షులు, కార్యదర్శులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న వారు సైతం పై చట్టపరమైన నిబంధనల పరిధిలోకి వస్తారని, అందువల్ల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ లేదా వార్డు సభ్యులుగా పోటీ చేయడానికి అర్హత ఉండదని పేర్కొన్నారు.అయితే, సర్పంచ్ పదవికి పోటీ చేయాలనుకునే "పెసా గ్రామసభ కమిటీ సభ్యులు" తమ ప్రస్తుత పదవులకు ముందుగానే రాజీనామా చేయాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువుకు ఒక రోజు ముందుగానే సంబంధిత పీవో నుంచి రాజీనామా ఆమోద ఉత్తర్వులు పొందాలని, వాటిని నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) కు ముందే సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని తెలిపారు. నిర్దేశిత విధానాన్ని పాటించకుండా నామినేషన్ దాఖలు చేసిన పక్షంలో సంబంధిత నామినేషన్ చెల్లుబాటు కాదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఈ నిబంధనలను ముందుగానే గమనించి, చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ సూచించారు.

నాలుగు మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాభూమి ప్రతినిధి-గంగవరం

విద్యుత్ లైన్ల మరమ్మతులు,నిర్వహణ పనులు,చెట్ల కొమ్మల తొలగింపు (ట్రీ ట్రిమ్మింగ్) కారణంగా ఈ నెల 18వ తేదీ బుధవారం గంగవరం 33 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు ఈ సందర్భంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గంగవరం అడ్డతీగల,రాజమొమ్మంగి వై.రామవరం మండలాలతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది విద్యుత్ లైన్ల నిర్వహణలో భాగంగా మరమ్మతులు,ట్రీ ట్రిమ్మింగ్ పనులు చేపడుతున్నందున వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి అచ్యుతాచారి విజ్ఞప్తి చేశారు నిర్ణీత సమయంలో విద్యుత్ శాఖ సిబ్బందికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఆశ్రమ బాలికల పాఠశాలలో పోక్సో వారోత్సవాలు

-బాలికలకు మహిళా, బాలల చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు



ప్రజా భూమి ప్రతినిధి-అడ్డతీగల

ఆశ్రమ బాలికల పాఠశాలలో పోక్సో వారోత్సవాల్లో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేజిస్ట్రేట్ ఎం. మురళీ గంగాధరరావు, న్యాయవాదులు డి. శ్రీధర్, ఇ. గౌరిశంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలికలకు మహిళల రక్షణ కోసం అమలులో ఉన్న వివిధ చట్టాలు, బాలల హక్కులు, పోక్సో చట్టంలోని ముఖ్యమైన నిబంధనలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాలికలు తమపై జరిగే వేధింపులు, అనుచిత ప్రవర్తన, లైంగిక దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని తెలిపారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా తమ హక్కులను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. బాలికల భద్రత, ఆత్మరక్షణ, సామాజిక బాధ్యతపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు.చిన్న వయసు నుంచే చట్టాలపై అవగాహన కల్పించడం బాలికల భద్రతకు, బాలల హక్కుల పరిరక్షణకు దోహదపడుతుందని వక్తలు పేర్కొన్నారు.

ప్రజాభూమి

జనరల్

బుధవారం, నవంబర్ 18, 2026

12

పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

నామినేషన్ల ప్రక్రియ నుంచి ప్రతి అంశంపైనా నిరంతర పర్యవేక్షణ ఎన్నికల సంఘం మార్గదర్శకాల కచ్చిత అమలుకు కృషి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు ఏర్పాట్ల వరకు ప్రతి అంశంపై ప్రత్యేకంగా దృష్టిసారించి, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు.మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలోని స్వర్ణ గ్రామ కార్యాల యాన్ని కలెక్టర్ సందర్శించి తొలివిడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు, ఎన్నికల నిబంధనల అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రతి కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తొలివిడతలో జిల్లాలో 73 గ్రామ పంచాయతీలు, 856 వార్డులకు సంబంధించి 1,001 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ నెల 26న తొలి విడత పోలింగ్ నిర్వహించడంతో పాటు అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.

తుఫాను నేపథ్యంలో విద్యుత్ సమస్యలపై కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం:
"అక్వాన్"తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు విద్యుత్ సంబంధిత సేవలను అందించేందుకు ఏపీసీపీడీసీఎల్ కృష్ణ సర్కిల్ పరిధిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసింది. తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున విద్యుత్ సరఫరా వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి సరఫరాను పునరుద్ధరించేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి ఆదేశించారు.ప్రజలకు విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైనప్పుడు, అలాగే విద్యుత్ ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే సమాచారం అందించేందుకు కృష్ణ సర్కిల్ పరిధిలో కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.కృష్ణా సర్కిల్ కంట్రోల్ రూం నంబర్ 6281709355; ఉయ్యూరు డివిజన్ 7382623231; మచిలీపట్నం డివిజన్ 9440 817572; గుడివాడ డివిజన్ 9440817573.తుఫాన్ సమయంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని, తెగిపడిన విద్యుత్ తీగలు, నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకవద్దని సీఎండీ విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించే ప్రాంతాలకు దూరంగా ఉం డాలని సూచించారు. విద్యుత్ సరఫరా అంతరాయాలు, విద్యుత్ ప్రమాదాలు లేదా ఇతర విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1912 లేదా సంబంధిత కంట్రోల్ రూమ్ నంబర్లకు సమాచారం అందించాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాద బాధితురాలికి రూ 7.42 లక్షల ఎల్ ఓ సీ మంజూరు

ఎమ్మెల్యే సుజనా చౌదరి సహకారంతో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
రోడ్డు ప్రమాదంలో గాయపడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొత్తపేటకు చెందిన గూడెల చిన్మయి (23) వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన ఎల్ ఓ సీ ను ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రతిపాటి శ్రీధర్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు 49 వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ అడ్డూరి శ్రీరామ్ , 47 వ డివిజన్ టీడీపీ కార్పొరేటర్ ఈగల సాంబశివరావు, స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ దాడి అప్పారావు తో కలిసి అందజేశారు బ్రాహ్మణ వీధికి చెందిన గూడెల చిన్మయి రోడ్డు ప్రమాదంలో గాయపడి అత్యవసర వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన ఎల్ ఓ సీ ను కుటుంబ సభ్యులకు అందజేశారు. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బియ్యం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 31 కేసుల నమోదు

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం:
బియ్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కృష్ణా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి టీ. శివ రామప్రసాద్ హెచ్చరించారు. బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ధరలను నియంత్రించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు విజిలెన్స్, పౌరసరఫరాలు, తూనికలు–కొలతలు, ఆహార భద్రత శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు ప్రతిరోజూ దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం పట్టణంలో తనిఖీలు నిర్వహించి అధిక ధరలకు బియ్యం విక్రయిస్తున్న ఐదు దుకాణాలపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధించారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 31 కేసులు నమోదు చేసి జరిమానాలు విధించినట్లు అధికారులు తెలిపారు. టోకు, చిల్లర వ్యాపారులతో పాటు పెద్ద వ్యాపార సంస్థలకు కూడా ధరల నియంత్రణపై ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వం నిర్ణయించిన బియ్యం ధరలను ప్రతి దుకాణంలో వినియోగదారులకు కనిపించేలా ప్రదర్శించాలని అధికారులు సూచించారు. బీపీటీ 3291 (సోనా), బీపీటీ 5204 (సాంబ), కేఎన్ఎం రకాల బియ్యం కిలో రూ.66, హెచ్ ఎంటీ, ఆర్ఎన్ఆర్ రకాలు కిలో రూ.76, జై శ్రీరామ్ రకం కిలో రూ.82, ఎంటీయూ కాటన్ వెరైటీ కిలో రూ.47గా ధరలను నిర్ణయిం చారు.నిర్ణయించిన ధరల కంటే అధికంగా విక్రయించడం, అక్ర మంగా బియ్యం నిల్వ చేయడం వంటి చర్యలకు పాల్పడితే సంబం ధిత వ్యాపారులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని అధికారులు హెచ్చరించారు. తనిఖీల్లో విజిలెన్స్ సబ్ ఇన్‌స్పెక్టర్ టీ. కృష్ణ సాయి, తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ ఆర్.కే. రాజు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ప్రగీత్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.





గ్రంథాలయ వారోత్సవాల్లో ఆకట్టుకున్న 'కవన విజయం'

స్వీయ పద్యాలు, కవితలతో అలరించిన సాహితీవేత్తలు

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:
కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వ ర్యంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం నిర్వహించిన 'కవన విజయం' సాహితీ కార్యక్రమం సభికులను విశేషంగా ఆకట్టుకుంది.



గ్రంథా లయ వారోత్సవాల్లో భాగంగా వాఙ్మయి అంతర్జాతీయ సాహితీ వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ చింతల పాటి మురళీకృష్ణ ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, డాక్టర్ గురుజాడ రాజేశ్వరి అధ్యక్షత వహిం చారు.ఈ సందర్భంగా డాక్టర్ గురుజాడ రాజేశ్వరి మాట్లాడుతూ పుస్తక పఠనం వ్యక్తిత్వ వికాసానికి, విజ్ఞానాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. సమాజంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, పాఠకుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు గ్రంథాలయాలు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.డాక్టర్ చింతలపాటి మురళీకృష్ణ మాట్లాడుతూ కవిత్వం కూడా పద్యం వలె లయబద్ధంగా సాగినప్పుడు పాఠకులను మరింతగా ఆకట్టుకుంటుందని వివరించారు. సాహి త్యం ద్వారా భావాలను సమర్థవంతంగా వ్యక్తీకరించడంతో పాటు సమాజంలో చైతన్యాన్ని పెంపొందించవచ్చని పేర్కొన్నారు.అనంతరం 'కవన విజయం' కార్యక్రమంలో మద్దూరి విశ్వం, కారుమూరి రాజేంద్రప్రసాద్, రచయిత్రి గుడిపూడి రాధికారాణి, అంబడపూడి సుబ్ర హ్మణ్యం, కొల్లూరి రామమోహనరావు, అప్పినీడి పోతురాజు తదితరులు తమ స్వీయ పద్యాలు, కవితలను ఆలపించి సభికులను అలరించారు. వారి సాహితీ ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో భవిష్య స్వాగతం పలికారు. పలువురు సాహితీ ప్రియులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గోపాష్టమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు



విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:
గోపాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో మంగళ వారం మచిలీపట్నం పట్టణంలోని పలు అల యాల్లో ప్రత్యేక పూజలు, ధార్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సంతాన వేణుగోపాలస్వామి ఆలయం, శివాలయం, గొడుగుపేట రామలింగేశ్వరస్వామి ఆలయం, అక్కయ్యపాలెంలోని ఆలయం, వినాయకుని ఆలయం తదితర ప్రాంతాల్లో పూజలు నిర్వహించి లోకక ల్యాణం, సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.విశ్వహిందూ పరిషత్ కృష్ణా జిల్లా కార్యాలయ ప్రముఖ్ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. వివిధ ఆలయాల్లో భక్తులు పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. గోమాత విశిష్టత, గోసంర క్షణ ఆవశ్యకతపై ధార్మిక చైతన్యాన్ని పెంపొం దించేలా కార్యక్రమాలు నిర్వహించారు.సనాతన ధర్మంలో గోమాతకు విశిష్ట స్థానంభారతీయ సంస్కృతి, సనాతన ధర్మ సంప్రదాయాల్లో గోవుకు పవిత్రమైన స్థానం ఉందని నిర్వాహ కులు పేర్కొన్నారు. వ్యవసాయం, గ్రామీణ జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో గోవుల పాత్ర కీలకమని, గోసేవ, గోపోషణ, గోసంరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.శ్రీకృష్ణుడి గోపాలక జీవితాన్ని, గోవులతో ఆయనకున్న అనుబంధాన్ని స్మరించుకునే పవిత్ర పర్వదినమే గోపాష్టమి అని తెలిపారు. గోవుల పట్ల కరుణ, జీవకారుణ్యం, ప్రకృతితో మానవుడికున్న అనుబంధాన్ని ఈ పర్వదినం చాటిచెబుతుందని పేర్కొన్నారు.
ధార్మిక చైతన్యంతో సామాజిక సమరసత..పండుగలు కేవలం ఆచారాలకే పరిమితం కాకుండా వాటి వెనుక ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను భావితరాలకు అందించాలని నిర్వాహకులు అన్నారు. దేవాలయాలను కేంద్రంగా చేసుకుని ధార్మిక చైతన్యం, సామాజిక సమరసత, సేవాభావం, ఐక్యతను పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.భక్తితో పాటు సామాజిక బాధ్యతను అలవరచుకుని, సంప్రదాయాల అంతరార్థాన్ని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ హిందూ సమాజంలో ధార్మిక చైతన్యం, సేవాభావం, దేశభక్తి, సామాజిక బాధ్యతలను పెంపొందించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని విశ్వహిందూ పరిషత్ కృష్ణా జిల్లా ప్రతినిధులు తెలిపారు.

వైభవంగా కార్తీక మాస ప్రత్యేక పూజలు





ఇంద్రకీలాద్రి శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయంలో ఆకాశదీపం, సహస్ర లింగార్చన, సహస్ర దీపాలంకరణ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
కార్తీక మాసం సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో రాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆకాశదీపం, సహస్ర లింగార్చన, సహస్ర దీపాలంకరణ, ఊయల సేవ కార్యక్రమాలు భక్తిశ్ర ద్ధలతో నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు వి. శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అర్చ కు లు వేదమంత్రోచ్ఛారణల మధ్య పూజా క్రతువులు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) పాల్గొని స్వామివారిని దర్శించుకున్నా రు. ట్రస్ట్ బోర్డు సభ్యులు సరిత, పద్మా వతి ఠాకూర్, కళావతితో పాటు పలువురు పాల్గొన్నారు.కార్తీక మాస ప్రత్యేక పూజలతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.



నూతన మేయర్, కార్పొరేటర్లకు ఘన సన్మానం

సంతాన వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి,
మచిలీపట్నం నగరపాలక సంస్థకు నూతనంగా ఎన్నికైన మేయర్ అబ్దుల్ అబీద, ఆమె భర్త హసీంబేగ్‌తో పాటు పలువురు కార్పొరేటర్లను సర్కిల్‌పేటలోని సంతాన వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మేయర్ దంపతులతో పాటు కార్పొరేటర్లు జి. నాగబాబు, పంతం మహాలక్ష్మి, విమల గాయత్రి, బొడ్డు శ్రీను, కట్టా అంజిబాబు, అన్నం ఆనంద్‌లను శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా మేయర్ అబ్దుల్ అబీద మాట్లాడుతూ సంతాన వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.
నగర అభివృద్ధితో పాటు ఆలయాల అభివృద్ధికి కూడా ప్రాధాన్యమిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పంతం గజేంద్ర, పీవీ ఫణికుమార్, శ్రీధర్, బాషా, చంటి, అయోధ్య రామ రామలింగయ్య పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ధర్మకర్తలు జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, రాజకుటి అయ్యప్ప, జగదీష్, నటరాజ శేఖర్, ఆలయ పూజారి శేషు పాల్గొన్నారు.





ఏపీడబ్ల్యూజేఎఫ్ 20 వ వార్షికోత్సవం ...

పారిశుద్ధ్య కార్మికులకు రగ్గులు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ
అవనిగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు రగ్గుల పంపిణీ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేశారు. అవనిగడ్డ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు చేతుల మీదుగా రగ్గులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నా రవిశంకర్, అవనిగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు అలపర్తి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 20 వ వార్షికోత్సవాన్ని పరిష్కరించుకుని అవనిగడ్డ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో దశల వారీగా కోడూరు, నాగాయలంక, మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు రగ్గులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టనున్నామని అందులో భాగంగా తొలుత అవనిగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేసే 50 మంది పారిశుద్ధ్య కార్మికులకు లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పూతబోయిన అయ్యప్ప స్వామి సహకారంతో నాణ్యమైన రగ్గులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ కృష్ణాజిల్లా కార్యవర్గ సభ్యులు కోట యూరి గగరిన్, అవనిగడ్డ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లంకే శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు కుంపటి బాబురావు, ఇమ్మడిశెట్టి రామారావు, కోశాధికారి మోపిదేవి అమ్మయ్య, కార్యవర్గ సభ్యులు కంచర్లపల్లి వెంకట నాంచారయ్య, అద్దంకి కృష్ణ, కుంపటి వెంకట సుబ్బారావు, అవనిగడ్డ నియోజకవర్గం జర్నలిస్టులు సామర్ల మల్లికార్జునరావు, సింహాద్రి జయరామ్, పసుపుర్తి మురళీకృష్ణ, బత్తుల నల్లబాబు పాల్గొన్నారు.

శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధిలో చిన్నారులు

అమ్మవారిని దర్శించుకున్న వన్‌టౌన్ పాఠశాల విద్యార్థులు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
విజయవాడ వన్‌టౌన్‌కు చెందిన పాఠశాల విద్యార్థులు ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.అమ్మవారిపై భక్తితో విచ్చేసిన చిన్నారులకు దేవస్థానం ఈవో శీనా నాయక్ ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది ఉచిత దర్శన ఏర్పా ట్లు కల్పించారు. అనంతరం చిన్నారులకు వేద ఆశీర్వచనం అందించి, అమ్మవారి ప్రసాదాలను పంపిణీ చేశారు. అమ్మవారి దర్శనంతో చిన్నారులు ఆనందం వ్యక్తం చేశారు.





Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Sri Lakshmi Offset Printers, R.S. No.268/2;D.No. 8/180,Surampalli Village, Gannavaram Mandalam, Krishna district, Andhra Pradesh and Published from D.NO. 32-26-85/6, MSR Street Marutinagar, Eluru Road, Vijayawada-520004,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

ప్రజాభూమి
జనరల్ 13
బుధవారం 18 నవంబర్ 2026

ప్రత్తిపాడులో ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ

- ప్రకృతి వ్యవసాయం, చిరుధాన్యాల సాగు, భూసార పరీక్షలపై అవగాహన
- డీడీ ఏలియాజర్, ఏడీఏ శ్రీనివాస్ పాల్గొనగా.. ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో కార్యక్రమం

ప్రజాభూమి, ప్రత్తిపాడు



రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించి, వ్యవసాయంలో మెరుగైన దిగుబడులు సాధించేలా ప్రోత్సహించేందుకు ప్రత్తిపాడు మండలంలో మంగళవారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ, ఆత్మ కాకినాడ జిల్లా వారి ఆధ్వర్యంలో జిల్లా వనరుల కేంద్రం, పెద్దాపురం సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ డైరెక్టర్ ఏలియాజర్, జగ్గంపేట ఏడీఏ శ్రీనివాస్ హాజరై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం, చిరుధాన్యాల సాగు, సేంద్రియ వ్యవసాయం, భూసార పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా జీడిమామిడి, కాయగూరల సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. రైతులు సమూహాలుగా ఏర్పడి రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని, వాటి ద్వారా పొందే ఆర్థిక ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయంలో వినియోగించుకుంటూ తక్కువ పెట్టుబడితో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా రైతులు ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఏడీఏ శ్రీనివాస్, ప్రత్తిపాడు మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత, ఏఈఓ అర్జున్, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి మండలంలో నామినేషన్ల స్వీకరణ పూర్తి

- మొత్తం 421 నామినేషన్లు
- ఎంపీడీవో వెంకటలక్ష్మి



ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు-2026కు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటితో ముగిసింది అని ఎంపీడీవో వెంకటలక్ష్మి చెప్పారు. మండలంలోని మొత్తం 12 గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్ మరియు వార్డు సభ్యుల పదవులకు కలిపి మొత్తం 421 నామినేషన్లు దాఖలయ్యాయి.

- 15. తేదీన సర్పంచ్ పదవులకు 1 నామినేషన్, వార్డు సభ్యుల పదవులకు 13 నామినేషన్లు దాఖలయ్యాయి.
- 16వ తేదీన సర్పంచ్ పదవులకు 39 నామినేషన్లు, వార్డు సభ్యుల పదవులకు 119 నామినేషన్లు దాఖలయ్యాయి.
- 17 తేదీన సర్పంచ్ పదవులకు 36 నామినేషన్లు, వార్డు సభ్యుల పదవులకు 213 నామినేషన్లు దాఖలయ్యాయి.

మొత్తం నామినేషన్ల వివరాలు:

- సర్పంచ్ పదవులకు: 76
- వార్డు సభ్యుల పదవులకు: 345
- మొత్తం: 421

గ్రామ పంచాయతీల వారీగా పరిశీలిస్తే, సర్పంచ్ పదవులకు జీలుగుమిల్లి మరియు ములగలంపల్లి గ్రామ పంచాయతీలలో అత్యధికంగా చెరో 9 నామినేషన్లు దాఖలయ్యాయి. వార్డు సభ్యుల పదవులకు ములగలంపల్లి గ్రామ పంచాయతీలో అత్యధికంగా 53 నామినేషన్లు, జీలుగుమిల్లి గ్రామ పంచాయతీలో 45 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో, ఎన్నికల షెడ్యూల్ ప్రకారం తదుపరి నామినేషన్ల పరిశీలన మరియు ఇతర ఎన్నికల ప్రక్రియలు నిర్వహిస్తామని అని చెప్పారు.



పదో తరగతి విద్యార్థికి టీసీ ఇవ్వాలంటూ యాజమాన్యం ఒత్తిడి?

- వసతి గృహంలో కనీస సౌకర్యాలు లేవని తల్లిదండ్రుల ఆరోపణ.. పాఠశాల ఎదుట ఆందోళన

ప్రజాభూమి ప్రతినిధి ఆగిరిపల్లి

నూజీవీడు పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న నూగో శీడపల్లి గ్రామానికి చెందిన మల్లవల్లి శివయ్య కుమారుడి విషయంలో వివాదం చోటుచేసుకుంది. పాఠశాల వసతి గృహంలో కనీస సౌకర్యాలు లేవని, రాత్రి వేళ ఆరోగ్య సమస్యలతో బయటకు వెళ్లాల్సి వచ్చినా తలుపులకు తాళాలు వేసి ఉంచుతున్నారని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో తమ కుమారుడిని వసతి గృహం నుంచి తొలగించి పగటిపూట మాత్రమే పాఠశాలకు పంపే విద్యార్థిగా కొనసాగించాలని కోరగా, యాజమాన్యం అందుకు నిరాకరించడంతో పాటు టీసీ తీసుకెళ్లాలని ఒత్తిడి చేస్తున్నట్లు వాపోయారు. పదో తరగతి మధ్యలో టీసీ తీసుకెళ్తే తమ కుమారుడి చదువుకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ తల్లిదండ్రులు, బంధువులు పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ వివాదంపై పాఠశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తల్లిదండ్రులు తెలిపారు. అసలు వసతి గృహంలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు, భద్రత కల్పిస్తున్నారా? నిర్వహణకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? విద్యార్థి చదువుకు ఆటంకం కలగకుండా పాఠశాల యాజమాన్యం తగిన చర్యలు తీసుకుంటుందా? అనే అంశాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణులకు ఉచిత ఆహార పంపిణీ



- 60 మంది గర్భిణులకు సేవా కార్యక్రమం
- గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: ఎస్పై ఎస్. లక్ష్మీకాంతం

ప్రజాభూమి, ప్రత్తిపాడు

సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మానవతా కార్యక్రమం నిర్వహించారు. ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు స్కానింగ్ నిమిత్తం వచ్చిన 60 మంది గర్భిణులకు ఉచితంగా ఆహారాన్ని పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి. మోహన్ ఆధ్వర్యంలో స్విట్జర్లాండ్‌కు చెందిన దాత ఎం. వెంకట ప్రవీణ్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాడు ఎస్పై ఎస్. లక్ష్మీకాంతం గర్భిణులకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. గర్భధారణ సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, వైద్యుల సలహాలు, సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకుంటూ తల్లి, బిడ్డ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

గర్భిణులకు ఉచితంగా ఆహారం అందించిన లయన్స్ క్లబ్ సభ్యులను, ఈ సేవా కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన దాత ఎం. వెంకట ప్రవీణ్‌ను ఎస్పై లక్ష్మీకాంతం అభినందిం చారు. సమాజ సేవలో ఇటువంటి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవంతి, గైనకాలజిస్ట్ డాక్టర్ కన్యాకుమారి, లయన్స్ క్లబ్ సభ్యులు రెడ్డి నాయుడు, ఇందన యే సుబాబు, అమరేంద్ర, బి. ఫకీర్ రాజు, గొంప రామ కృష్ణ, చెలంకూరి రాజబాబు పాల్గొన్నారు.

మాక్ అసెంబ్లీకి కాజులూరు విద్యార్థి అక్బర్ ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి,కాజులూరు



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26న అమరావతిలో జరగనున్న మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి రామచంద్రాపురం నియోజకవర్గం తరఫున ప్రాతినిధ్యం వహించే విద్యార్థిగా కాజులూరు ఉన్నత పాఠశాలకు చెందిన షేక్ అక్బర్ ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి తెలిపా రు. రాజ్యాంగంలోని విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనం, శాసనసభ పద్ధతులను పాఠ శాల విద్యార్థులకు పరిచయం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గం నుం చి ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సహపాఠ్య కార్యక్రమాలు, విద్యాభివృద్ధి, వ్యక్తీకరణ నైపుణ్యాలు వంటి అంశాల్లో ముందుండటంతో అక్బర్ ఎంపిక కావడం నియోజకవర్గానికి గర్వకారణమని ఆయన అన్నారు. నవంబర్ 26న జరిగే కార్యక్రమంలో అక్బర్ శాసనసభ్యుడిగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలు, పౌర హక్కులు, రాజ్యాంగ విధానాలు, శాసనసభ కార్యకలాపాలపై మాట్లాడే అవకాశం లభించడం ఎంతో గొప్ప విషయమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, మండల విద్యాశాఖాధికారులు డి.డేవిడ్, పి. జాన్, పాఠశాల విద్యాదాత అన్యం శ్రీరామచంద్రమూర్తి, ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి, స్టాఫ్ సెక్రటరీ కె. హరినాథ్, గుంటూరి బుజ్జిబాబు, గుత్తుల విజయలక్ష్మి, పంతగడ సాత్వీకమ్ తరగతి ఉపాధ్యాయులు షేక్ వల్లీ భాషా సుజాత, శ్రీనివాసరావు, రాజేశ్వరి తదితర ఉపాధ్యాయులు అభినందించారు.

బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే జైలుకే

ప్రజాభూమి ప్రతినిధి. చాట్రాయి




బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన సందిపాము శ్రీనివాసరావు అలియా స్ సారా శ్రీను, చాట్రాయి గ్రామం , మండలం అను అతనిని చాట్రాయి ఎస్ఐ డి. రామకృష్ణ మండల తహసిల్దార్ ఉత్తర్వులు పై 3 నెలలు జైలుకు మంగళవారం తరలించటం జరిగింది. ఏలూరు జిల్లాలో, చాట్రాయి పోలీస్ స్టేషన్ లో బైండోవర్ అమలులో ఉండగా మరలా కేసులో పాల్గొనిన వ్యక్తిని జైలుకు తరలించిన చాట్రాయి పోలీస్. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారికి ఇది ఒక గుణపాఠమని నూజీవీడు రూరల్ సర్కిల్ IV నాగేంద్ర కుమార్ పేర్కొన్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు,ఏ నూజీవీడు సబ్ డివిజన్ డీఎస్పీ ఖఎఎచీఎ ప్రసాద్ పర్యవేక్షణలో, నూజీవీడు రూరల్ సర్కిల్ సిఐ IV నాగేంద్ర కుమార్ సూచనలతో, చాట్రాయి ఎస్ఐ డి. రామకృష్ణ ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా లో ఉన్నట్లు తెలిపారు. చాట్రాయి గ్రామం , మండలం కి చెందిన సందిపాము శ్రీనివాసరావుఏ సారా శ్రీను, తండ్రి వెంకటరత్నం, గతంలో గొడవల కారణంగా చాట్రాయి పోలీస్ స్టేషన్ నందు సస్పెక్ట్ షీట్ కలిగి ఉన్నాడు. భవిష్యత్తులో మరలా ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా నిరోధించేందుకు అతను ూవఎ. 129(వ) దీచీూూ ప్రకారం వీ.జ.చీశీ. 131 /2026, ఓ్: 03.06.2026 ద్వారా 12 నెలల పాటు బైండోవర్ చేయబడినాడ నీ అన్నారు. అదేవిధంగా రూ. 2,00,000/- స్వీయ భద్రతా బాండ్ అమలు చేయించబడింది. పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ, సదరు వ్యక్తి 12.09.2026 తేదీన చాట్రాయి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన జతీ. చీశీ. 111/2026 U/s 329(4), 351(3) తీ/ఽ 3(5) దీచీూ కేసులో నిందితుడిగా ఉన్నాడు. దీంతో బైండోవర్ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి సంబంధిత మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ మరియు తహసీల్దార్ చాట్రాయి పోలీసులు నివేదించారు. ఈ నేపథ్యంలో, సంబంధిత అధికారులు బాండ్ ఉల్లంఘనపై నోటీసులు జారీ చేసి వివరణ కోరారు. అయితే, సదరు వ్యక్తి సంతృప్తికరమైన వివరణ ఇవ్వకపోవడంతో పాటు, బాండ్‌కు సంబంధించిన ష్యూరిటీ మొత్తాన్ని చెల్లించలేనని తెలిపిన నేపథ్యంలో, మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ మరియు తహసీల్దార్ + శ్వేతా ది: 17.11.2026 వ తేదీన 3 నెలలు డిటెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారునీ ఆ ఉత్తర్వుల మేరకు చాట్రాయి ఎస్ఐ డి. రామకృష్ణ సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని జైలుకు తరలించారనీ అన్నారు.

పోలీసుల హెచ్చరిక

బైండోవర్ అమలులో ఉన్న వ్యక్తులు మళ్లీ నేరలు చేసినట్లు అయితే, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నూజీవీడు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ IV నాగేంద్ర కుమార్ హెచ్చరించారు. బాండ్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తులకు భారీ జరిమానాలు, డిటెన్షన్, జైలు శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజా శాంతి భద్రతలను భంగం కలిగించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని, చట్టాన్ని గౌరవించి సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని నూజీవీడు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ IV నాగేంద్ర కుమార్ విజ్ఞప్తి చేసినారు.

రాష్ట్ర స్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు గొల్లపాలెం విద్యార్థి దుర్గా ప్రసాద్




ప్రజాభూమి ప్రతినిధి ,కాజులూరు

గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి చదువుతున్న విద్యార్థి ముర్రే లోవ దుర్గా ప్రసాద్ కాకినాడ ఎన్టీఆర్ బీచ్ లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 17 బీచ్ వాలీబాల్ సెలక్షన్ లో జిల్లా స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు . దీంతో డిసెంబర్ రెండో వారం లో పశ్చిమ గోదావరి జిల్లా పేరు పాలెం బీచ్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడ అని పాఠశాల హెచ్ ఎం సుశీలా మణి తెలిపారు.ఎంపిక అయిన విద్యార్థికి శిక్షణ ఇచ్చిన పీడీ లు జి సునీల్ కుమార్, ఇమ్మనేయల్ రాజ్ లను ఎంపిడిఓ జె.రాంబాబు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బండి శేషగిరి, పాఠశాల ఉపాధ్యాయులు గంగరాజు, ప్రసాద్, సురేష్, శ్రీను బాబు, సాజిదా భాను, నీలిమ, రమ్య, ప్రసన్న లక్ష్మి, రామలక్ష్మి తదితరులు ఈ సందర్భంగా అభినందించారు.

పూజ్య బాపూజీ ఆశయాల సాధనకు కూటమి ప్రభుత్వం కృషి

- గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూరుశాతం విజయమే లక్ష్యం
- కూటమి శ్రేణులు సమన్వయంతో పనిచేయాలి: మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి

విజయవాడ తాడిగడపలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థుల విజయమే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నాలుగు మండలాల్లోని అన్ని గ్రామపంచాయతీల్లో నూరుశాతం ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. రెండున్నరేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు కూటమి పార్టీల ఐక్యతే స్థానిక సంస్థల్లో విజయాలకు కారణమని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో విభేదాలకు తావులేకుండా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి మద్దతు కూడగట్టాలని సూచించారు. రాజకీయ, వ్యక్తిగత విమర్శలకు దూరంగా అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అజెండాగా ప్రజల ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కూటమి నాయకులు, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యర్రవరంలో కూటమి అభ్యర్థి బస్సా త్రివేణి ప్రసాద్ ప్రచార జోరు

- అడుగడుగునా మహిళల స్వాగతం.. మంగళహారతులతో ఆత్మీయ అభిమానం
- ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆశీస్సులు.. జనసేన సమన్వయకర్త మేడిశెట్టి బాబీ మద్దతుతో ప్రచారం

ప్రజాభూమి, ప్రత్తిపాడు





పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో యర్రవరం గ్రామంలో కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బస్సా త్రివేణి ప్రసాద్ ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆశీస్సులతో, జనసేన సమన్వయకర్త మేడిశెట్టి బాబీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామాభివృద్ధికి తనకు అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు వివరించారు. అభ్యర్థి ప్రచారానికి గ్రామంలో పలుచోట్ల మహిళలు ఘన స్వాగతం పలికారు. మంగళహారతులతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రచారంలో మహిళలు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొనడం కనిపించింది. ఈ సందర్భంగా బస్సా త్రివేణి ప్రసాద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కూటమి నాయకులు గ్రామ ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు మైనాల కనకారావు, తోట వెంకటేశ్వరరావు, తోట హరి, గంగిరెడ్ల మణికంఠ, ఆకుల నాని, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

బుధవారం 18 నవంబరు 2026

గొండోలు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

-సర్పంచ్ అభ్యర్థిగా బాతు శ్రవణ్ కుమార్ నామినేషన్ దాఖలు

ప్రజాభూమి ప్రతినిధి-అడ్డతీగల

గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గొండోలు గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి బాతు శ్రవణ్ కుమార్ తెలిపారు.అడ్డతీగల మండలం గొండోలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన బీజేపీ అభ్యర్థిగా మంగళవారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, కూటమి శ్రేణులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా ఎన్నికల అధికారి కార్యాలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి అభ్యర్థికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గొండోలు పంచాయతీ ప్రజలు కూటమి అభ్యర్థి బాతు శ్రవణ్ కుమార్‌కు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు.అనంతరం బాతు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.పదవి కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నానని, గ్రామంలోని ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండి గొండోలు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ,కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెసా పదవులకు రాజీనామా నిబంధనను ఉపసంహరించుకోవాలి

గిరిజన అభ్యర్థులకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలి..
కలెక్టర్, ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి



ప్రజా భూమి ప్రతినిధి-రంపచోడవరం

ఏజెన్సీ ప్రాంతంలో జరగనున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే గిరిజన అభ్యర్థులు పెసా కమిటీల ఉపాధ్యక్ష, కార్యదర్శి పదవులకు రాజీనామా చేయాలనే నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు డిమాండ్ చేశారు. ఈ నిబంధన గిరిజనుల స్థానిక స్వపరిపాలన హక్కులకు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.పెసా చట్టం 1996 ప్రకారం గిరిజన ప్రాంతాల్లో గ్రామసభలకు, స్థానిక స్వపరిపాలనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని రామారావు పేర్కొన్నారు. గ్రామస్థాయి నిర్ణయాలు, గిరిజన సంప్రదాయాలు, హక్కుల పరిరక్షణలో పెసా కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాంటి కమిటీల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటే ముందుగా తమ పదవులకు రాజీనామా చేయాలనడం సరైన విధానం కాదని అన్నారు.రాజీనామా చేసినప్పటికీ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆమోదం పొందిన ఉత్తర్వులను నామినేషన్ల పరిశీలన గడువులోగా ఎన్నికల అధికారులకు అందజేయాల్సి రావడం అభ్యర్థులకు ఇబ్బందికరంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో జాప్యం జరిగితే అర్హులైన గిరిజన అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని పెసా కమిటీల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలుగా సంబంధిత నిబంధనలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. గిరిజన చట్టాలకు అనుగుణంగా అవసరమైన మినహాయింపులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.గిరిజన ప్రాంతాల్లో స్థానిక నాయకత్వం, స్వపరిపాలన వ్యవస్థ బలహీనపడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రామారావు పేర్కొన్నారు. ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాలు పార్టీలకతీతంగా స్పందించి గిరిజనుల హక్కుల పరిరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన ఇల్లు

-కట్టుబట్టలతో మిగిలిన కుటుంబం.. ఆదుకోవాలని బాధితుల వేడుకోలు





ప్రజా భూమి ప్రతినిధి-అడ్డతీగల

అగ్నిప్రమాదం ఓ నిరుపేద కుటుంబాన్ని రోడ్డున పడేసింది. కట్టుబట్టలతో సహా ఇంట్లోని వస్తువులన్నీ కళ్లముందే కాలి బూడిద కావడంతో బాధిత కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. నిలువ నీడ కోల్పోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటోంది.అడ్డతీగల మండలం తుంగ మడుగుల గ్రామంలోని కొత్తవీధిలో నివాసం ఉంటున్న పల్లాల బాజిరెడ్డి, రామాయమ్మ దంపతుల ఇంట్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు ఇల్లంతా వ్యాపించడంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఉన్న దుస్తులు, నిత్యావసర సరుకులు, ప్రభుత్వ గుర్తింపు కార్డులు, ఇతర ముఖ్యమైన ధ్రువపత్రాలు అగ్నికి ఆహుతయ్యాయి.ఈ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి నెలకొంది. కష్టపడి సంపాదించుకున్న వస్తువులన్నీ కళ్లముందే కాలిపోవడంతో బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. అయితే ఆస్తి నష్టం తీవ్రంగా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందించడంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు అవసరమైన సహకారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కష్టకాలంలో ఉన్న ఈ కుటుంబానికి ప్రజాప్రతినిధులు, అధికారులు అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

చిన్నారుల సంపూర్ణ ఎదుగుదలకు పౌష్టికాహారమే పునాది

గంగవరంలో పోషణ్ భీ పడాయి భీ కార్యక్రమం ముగిసిన జ్ఞాన జ్యోతి రౌండ్-2 శిక్షణ తరగతులు





ప్రజాభూమి ప్రతినిధి-గంగవరం

చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ పౌష్టికాహారం విద్యాబోధన వయస్సుకు తగిన శారీరక ఎదుగుదలపై అంగన్వాడీ సిబ్బంది తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సీడీపీఓ (ఎఫ్ఏసీ) కె.కుమారి సూచించారు గంగవరం మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం (ఎంఆర్సీ) వద్ద మంగళవారం ఆమె ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ భీ పడాయి భీ కార్యక్రమంలో ఈ అంశాలపై అవగాహన కల్పించారు ఇదే సందర్భంగా జ్ఞాన జ్యోతి రౌండ్-2 శిక్షణ తరగతులు ముగిశాయి ఈ సందర్భంగా కె.కుమారి మాట్లాడుతూ శిశువు పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించాలని ఏడో నెల నుంచి తల్లిపాలతో పాటు వయస్సుకు అనుగుణంగా ద్రవ,ఘన ఆహార పదార్థాలను క్రమంగా పరిచయం చేయాలని తెలిపారు పిల్లలకు తగిన పరిమాణంలో పౌష్టికాహారం అందిస్తే ఎత్తు,బరువు పెరుగుదలతో పాటు సంపూర్ణ శారీరక ఎదుగుదల సాధ్యమవుతుందని వివరించారు చిన్నారుల్లో అంగవైకల్యాలు,అభివృద్ధి సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు నవచేతన స్క్రీనింగ్ ద్వారా సమస్యలను గుర్తించి తల్లిదండ్రులకు వివరించడంతో పాటు,అవసరమైన వైద్య పరీక్షలు,మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ వై.లక్ష్మణరావు అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న ఆహార పదార్థాల వివరాలు,నవచేతన్ స్క్రీనింగ్ ద్వారా గుర్తించిన చిన్నారుల ఆరోగ్య సమస్యలు, వారి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఎంఈఓ టి.మల్లేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న విద్యాబోధన,ప్రైవేట్ కాన్వెంట్ పాఠశాలల్లో బోధన విధానాల మధ్య తేడాలను వివరించారు.

చదువు మధ్యలో మానివేసిన బాలబాలికలు,మహిళలు,పురుషులు తిరిగి విద్యను కొనసాగించేందుకు గంగవరం గ్రామంలో ఓపెన్ స్కూల్ అందుబాటులో ఉందని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ, సీడీపీఓ (ఎఫ్ఏసీ) కె.కుమారి,సూపర్వైజర్ పి.చిన్న సీత,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు

గ్రామాభివృద్ధికి కూటమి ప్రభుత్వ బంపర్ ఆఫర్..

- **ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
- **బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈ.స్వప్నకుమారి**

ప్రజా భూమి ప్రతినిధి-అడ్డతీగల

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌తో పాటు అన్ని వార్డు సభ్యుల స్థానాలను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సాహక నిధులు ప్రకటించిందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈ. స్వప్నకుమారి తెలిపారు. గతంలో ఉన్న ప్రోత్సాహక మొత్తాలను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం గ్రామాల అభివృద్ధికి మంచి అవకాశమని ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రకటించిన నిబంధనల ప్రకారం 2 వేలలోపు జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు రూ.15 లక్షలు, 2,001 నుంచి 5 వేల జనాభా ఉన్న పంచాయతీలకు రూ.15 లక్షలు, 5,001 నుంచి 10 వేల జనాభా ఉన్న పంచాయతీలకు రూ.25 లక్షలు, 10 వేలకుపైగా జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు రూ.50 లక్షల వరకు ప్రోత్సాహక నిధులు అందనున్నాయని వివరించారు.

గ్రామాభివృద్ధికి బంగారు అవకాశం

ఈ నిధులను గ్రామాల్లో రహదారుల నిర్మాణం, తాగునీటి సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించుకోవచ్చని తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు వచ్చి ఏకాభిప్రాయంతో ఎన్నికలు నిర్వహించుకుంటే గ్రామానికి అదనపు ఆర్థిక వనరులు సమకూరుతాయని పేర్కొన్నారు.

అన్ని స్థానాలు ఏకగ్రీవం కావాలి

సర్పంచ్ స్థానంతో పాటు గ్రామంలోని అన్ని వార్డు సభ్యుల స్థానాలు కూడా ఏకగ్రీవంగా



ఎన్నికైనప్పుడే ఈ ప్రోత్సాహకానికి అర్హత ఉంటుందని తెలిపారు. ఎన్నికల అధికారులు నిబంధనల ప్రకారం అధికారికంగా ఏకగ్రీవ ఎన్నికలను ధ్రువీకరించాల్సి ఉంటుందని వివరించారు.

అడ్డతీగల మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

అడ్డతీగల మండలంలోని గ్రామాల ప్రజలు ప్రభుత్వ ప్రోత్సాహకంపై అవగాహన పెంచుకోవాలని స్వప్నకుమారి కోరారు. గ్రామ పెద్దలు, యువత, ప్రజాప్రతినిధులు సమన్వయంతో చర్చించుకుని గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాజకీయ విభేదాలకు అతీతంగా గ్రామ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటే ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందని అన్నారు.అయితే ఏకగ్రీవ ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరి స్వేచ్ఛ, ఎన్నికల్లో పోటీ చేసే హక్కు, ఓటు హక్కును గౌరవించాలని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ ప్రోత్సాహకాన్ని అడ్డతీగల మండలంలోని గ్రామాలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈ. స్వప్నకుమారి పిలుపునిచ్చారు.

పాత శివాలయంలో వైభవంగా కార్తీక మాస నక్త దీక్ష మహోత్సవాలు


ఎనిమిదవ రోజు ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు - భక్తులతో కిటకిటలాడిన ఆలయం

ప్రజా భూమి ప్రతినిధి-విజయవాడ

విజయవాడ వన్‌టౌన్‌లోని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం (పాత శివాలయం)లో కార్తీక మాస నక్త దీక్ష మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం (17-11-2026) ఎనిమిదవ రోజు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబ అమ్మవారికి శ్రీ దుర్గాదేవి అలంకరణ చేసి త్రిశతి ఖడ్గమాల, సహస్రనామార్చన నిర్వహించారు. అదేవిధంగా శ్రీ మల్లేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ప్రత్యేక అలంకరణ, మహాలింగార్చన, ఆలయ ప్రదక్షిణలు, పంచహారతులు



నిర్వహించారు. అనంతరం చతుర్వేద స్వస్తి, ఆశీర్వచనం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు.శ్రీ మల్లేశ్వర స్వామివారు, శ్రీ భ్రమరాంబ అమ్మవారు, శ్రీ అయ్యప్ప స్వామి వారి సన్నిధిలో పెద్ద సంఖ్యలో భక్తులు మాలధారణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



అలాగే ఉపాలయమైన శ్రీ అయ్యప్ప స్వామి వారి సన్నిధిలో మండల పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు గణపతి హోమం, ఉషఃకాల పూజ, అభిషేకం, మహా నైవేద్యం సమర్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం 6 గంటలకు అయ్యప్ప స్వామివారి సన్నిధిలో పడి పూజ నిర్వహించారు. అనంతరం పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు భజన కార్యక్రమంలో పాల్గొనగా, స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాలన్నీ దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ నటరాజన్ షణ్ముగం, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ ధనేకుల వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఓఆర్ఆర్ భూసేకరణలో రైతులకు సమన్యాయం చేయాలి

- **నష్టపరిహారంలో వ్యత్యాసాలు వద్దు.. రైతులతో చర్చించాకే కొలతలు చేపట్టాలి**
- **న్యాయస్థానాన్ని ఆశ్రయించాం : పాతూరి రవి**

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

రాజధాని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులందరికీ సమాన న్యాయం చేయాలని జిల్లా రైతు సంఘం నాయకులు పాతూరి రవి డిమాండ్ చేశారు. మంగళవారం ఆగిరిపల్లిలోని తన స్వగృహంలో నిర్వహించిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా, వారి అభిప్రాయాలు తీసుకోకుండా అధికారులు భూముల కొలతలు చేపట్టడం సరికాదన్నారు. ఆగిరిపల్లి మండలంలోని ఎనిమిది గ్రామాల రైతుల భూములు ప్రభావితమవుతున్న నేపథ్యంలో



భూసేకరణ వివరాలు, పరిహారంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. పక్కపక్కనే ఉన్న భూములకు వేర్వేరు పరిహారాలు కాకుండా అందరికీ సమాన నష్టపరిహారం అందించాలని, 2013 భూసేకరణ చట్ట నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే న్యాయస్థానాన్ని ఆశ్రయించి ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసినట్లు తెలిపారు. సమావేశంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

టిసి తీసుకెళ్లండని స్కూల్ యాజమాన్యం దౌర్జన్యం

ప్రజాభూమి ప్రతినిధి-నూజీవీడు

నూజీవీడు పట్టణంలోని సాయి ప్రణీత హై స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థిని టీ సీ తీసుకెళ్లి మని బలవంతం చేస్తున్న స్కూల్ యాజమాన్యం. సాయి ప్రణీత స్కూల్లో 10వ తరగతి చదువుతున్న నూకొండపల్లి గ్రామానికి చెందిన మల్లవల్లి శివయ్య కుమారుడు. సాయి ప్రణీత స్కూల్ హాస్టల్ లోఎలాంటి సౌకర్యాలు లేకుండా ఒక తరగతి గదిలో ఉంచి రాత్రి సమయంలో బంధించి ఉంచుతున్నారని తెలుపుతున్న తల్లిదండ్రులు. తన కుమారుడికి ఆరోగ్య సమస్య ఉందని రాత్రి సమయంలో మూత్రం పోసేందుకు రావాలంటే రానీయకుండా బయట తలుపులు వేసి ఉంచుతున్నారని



తెలిపిన తల్లిదండ్రులు. 20 సార్లు పిలిస్తే ఒకరు వచ్చి తలుపు తీసే పరిస్థితి వచ్చిందని ఇది భరించలేక తన కుమారుడిని డేస్ కలర్ గా ఉంచాలని కోరిన తల్లిదండ్రులు. దీంతో మీ కుమారుడు మాకు అవసరం లేదు టి సి తీసుకెళ్లండి అని బెదిరించిన స్కూల్ యాజమాన్యం. పదో తరగతి చదువుతున్న విద్యార్థి మధ్యలో టి సి తీసుకెళ్లడం ఎలా విద్యార్థి భవిష్యత్తు పాడైపోతుందని బతిమిలాడిన విద్యార్థి తల్లిదండ్రులు. బయట హోటల్ నుండి తమ కుమారుడికి భోజనం తెప్పిస్తున్నారని దీంతో కుమారుడి ఆరోగ్యం పాడైపోయిందని తెలిపిన తల్లిదండ్రులు.దీంతో విద్యార్థి తల్లిదండ్రులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన స్కూల్ యాజమాన్యం.తన కుమారుడిని డేస్ స్కాలర్గా జాయిన్ చేసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతున్న తల్లిదండ్రులు. అసలు సాయి ప్రణీత హై స్కూల్ కు హాస్టల్ వసతి అనుమతి ఉందా అని ప్రశ్నిస్తున్న స్థానికులు.

కడప జిల్లా ప్రథమ చికిత్సకారులకు ఆహ్వానం

డి ఎం హెచ్ ఓ డాక్టర్ యుగేందర్



ప్రజా భూమి ప్రతినిధి-కడప సిటీ

మంగళవారం కడప జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ యు గంధర్ స్థానిక ప్రథమ చికిత్సకారుల సంఘం ప్రెసిడెంట్ ఏ రమణయ్య ను పిలిపి శీచి 20వ తారీకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రథమ చికిత్సకారులకు ప్రథమ చికిత్స పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయమని సూచించినారు. ఈ సందర్భముగా శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక చిన్నచౌక్ కెమిస్ట్రీ భవన్ నశీదు డిఎంహెచ్వో ఆజ్ఞ మేర కు ఏర్పాటు చేయుచున్న ఈ కార్యక్రమాన్ని మన ఆర్ ఎంపి సోదరులందరూ తప్పనిసరిగా అందరూ అటెండ్ అయి జయప్రదం చేయమ ని డాక్టర్ ఏ రమణయ్య తెలియపరిచారు.

ప్రజాభూమి

జనరల్ 15

బుధవారం 18 నవంబర్ 2026

ఊడవగండ్లలో టెన్షన్.. నామినేషన్లకు ముందే రాజకీయ వేడి

- వైఎస్సార్‌సీపీ అభ్యర్థులే టార్గెట్‌గా టీడీపీ నేతల ఒత్తిళ్లంటూ ఆరోపణలు.. జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శశికాంత్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకున్నారంటూ ప్రచారం







నామినేషన్లకు ముందు ఊడవగండ్లలో నెలకొన్న రాజకీయ పరిణామాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

ప్రజాభూమి తొండూరు

ఊడవగండ్లలో నామినేషన్ల గడువుకు ఒక్కరోజు ముందు రాజకీయ ఉద్రిక్తత చోటుచేసుకుంది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకునేందుకు టీడీపీ వర్గీయులు ప్రయత్నిస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. దుంపల పుల్లారెడ్డి, దాసరి శశికాంత్‌రెడ్డి, బడుగు లాజర్, తాటిమర్రి అంకయ్య, ఓబుల్‌రెడ్డి రుద్రసేనరెడ్డి తదితరులు ఎన్నికల బరిలో నిలవకుండా అడ్డుకునేందుకు ఒత్తిళ్లు తెస్తున్నారని వైఎస్సార్‌సీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఇందులో భాగంగా అభ్యర్థుల ఇళ్లపై పోలీసులతో దాడులు, తనిఖీలు చేయిస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొంటున్నాయి. నామినేషన్లు దాఖలు చేస్తే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించే అవకాశాలు ఉన్నాయన్న భయంతోనే ఈ తరహా ఒత్తిళ్లకు పాల్పడుతున్నారని ఆ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి నామినేషన్ దాఖలు చేసే స్వేచ్ఛ, హక్కు ఉన్నాయని వైఎస్సార్‌సీపీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఎలాంటి బెదిరింపులు, రాజకీయ ఒత్తిళ్లు లేకుండా ఎన్నికల అధికారులు నామినేషన్లు స్వీకరించాలని కోరుతున్నాయి.

మరోవైపు ఈ వ్యవహారంపై పోలీసు అధికారులు, టీడీపీ నాయకుల అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది. దీంతో



మేయర్ అబ్దుల్ అబీదా, డాక్టర్ హసీమ్ బేగ్‌కు ఘన సన్మానం

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:

మచిలీపట్నం నగరంలోని 60వ డివిజన్‌కు చెందిన డ్వాక్రా (డీఓకేఆర్ఏ) గ్రూపుల ఆర్‌పీలు ఇటీవల నగర మేయర్‌గా విజయం సాధించిన అబ్దుల్ అబీదాను, డాక్టర్ హసీమ్ బేగ్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్‌తో పాటు డ్వాక్రా గ్రూపుల సభ్యులు, ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ఉద్యోగులు నిర్దేశిత తేదీల్లో

ఓటు హక్కు వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ

ఎన్టీఆర్ జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు -- 2026 విధుల్లో పాల్గొనే అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మూడు విడతల్లో 16 మండలాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారులి.

మొదటి విడత -- నవంబర్ 24:లి విజయవాడ రూరల్, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలాల్లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. ఈ మండలాల్లో నవంబర్ 26న పోలింగ్ నిర్వహించనున్నారు.


రెండో విడత -- నవంబర్ 27:లి కంచికచర్ల, వీరుళ్లపాడు (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జుజ్జూరు), నందిగామ, వత్సవాయి, చందర్లపాడు, జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండలాల్లోని నిర్దేశిత కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తారు. ఈ మండలాల్లో నవంబర్ 29న పోలింగ్ జరుగుతుంది.

మూడో విడత -- నవంబర్ 30:లి తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, ఎ.కొండూరు మండలాల్లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. ఈ మండలాల్లో డిసెంబర్ 2న పోలింగ్ నిర్వహిస్తారు.

సంబంధిత విడతలో ఎన్నికల విధులకు నియమితులై, సంబంధిత గ్రామ పంచాయతీ ఓటరు జాబితాలో పేరు కలిగిన ఉద్యోగులు మాత్రమే పోస్టల్ బ్యాలెట్‌కు అర్హులు. కేంద్రానికి వచ్చేటప్పుడు ఫారం-శ×ఎ, ఓటరు గుర్తింపు కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రం, ఎన్నికల విధుల నియామక ఉత్తర్వులు తప్పనిసరిగా తీసుకురావాలి. అర్హులైన ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం హెల్ప్‌లైన్ నంబర్ 8919558761 ను సంప్రదించవచ్చని తెలిపారు.

అక్వాన్ తుపాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

ఈ నెల 18, 19 తేదీల్లో ఎన్టీఆర్ జిల్లాపై తుపాను ప్రభావం



ఉండే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. వరి రైతులకు నష్టం జరగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను చురుగ్గా నిర్వహించాలన్నారు. మార్కెట్ యార్డుల్లోని టార్పాలిన్లను అవసరమైన రైతులకు అందించాలన్నారు..

తుపాను ముప్పు నేపథ్యంలో డ్రైనేజీల పూడికతీత ముమ్మరం

- విజయవాడ నుంచి సూపర్ సక్కర్ యంత్రం రప్పించిన కలెక్టర్ డీకే బాలాజీ
- ప్రధాన డ్రైనేజీలు, కల్వర్టుల వద్ద ప్రత్యేక శుభ్రత పనులు

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

అక్వాన్ తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో మచిలీపట్నం నగరంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రధాన డ్రైనేజీలు, కల్వర్టుల వద్ద పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ప్రత్యేకంగా సూపర్ సక్కర్ యంత్రాన్ని రప్పించినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను పటిష్ఠం చేసి, భారీ వర్షాలు కురిసినప్పటికీ నీరు సజావుగా బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను కోరడంతో వారి సహకారంతో ప్రత్యేక యంత్రాన్ని మచిలీపట్నానికి



తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు.

రెండు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్

సూపర్ సక్కర్ యంత్రం ద్వారా మంగళ, బుధవారాల్లో నగరంలోని ప్రధాన డ్రైనేజీలు, కల్వర్టుల సమీపంలో పూడికతీత పనులు చేపట్టనున్నారు. నీటి ప్రవాహానికి ఆటంకంగా మారిన మట్టి, ఇతర వ్యర్థాలను తొలగించి డ్రైనేజీలను శుభ్రం చేయనున్నారు. వర్షపు నీరు నిలిచే ప్రమాదం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు నిర్వహించనున్నారు. ఈ పనులను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ క్షేత్రస్థాయిలో పరిశీలించి పర్యవేక్షించారు. తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసినా నగరంలో నీరు నిల్వ ఉండకుండా, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ అధికారి ప్రవీణ్ డ్రైనేజీల పూడికతీత పనుల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. నీరు నిలిచే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి, డ్రైనేజీలను శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. తుపాను పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలను కొనసాగిస్తూ నగర ప్రజలకు పారిశుద్ధ్యం, డ్రైనేజీ పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



కో-ఆప్షన్, ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

- నిబంధనలు, కోరం, సమయపాలన, వీడియోగ్రఫీపై ప్రత్యేక దృష్టి
- ఎంపీడీవోలకు కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాలు

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి, నవంబర్ 17:

ఈ నెల 19న నిర్వహించనున్న కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక, మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ), ఉపాధ్యక్షుల (వైస్ ఎంపీపీ) ఎన్నికలను నిర్దేశిత నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుంచి ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల ఏర్పాట్లు, అనుసరించాల్సిన విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. కో-ఆప్షన్ సభ్యుల ఎంపికలో నిబంధనల ప్రకారం అర్హులైన మైనారిటీ వర్గాల వ్యక్తులను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్లను నిర్ణీత ఫారం-3లో స్వీకరించాలని, ఇద్దరు ఎంపీటీసీ సభ్యుల్లో ఒకరు అభ్యర్థిని ప్రతిపాదించగా, మరొకరు బలపరచాలని, అభ్యర్థి అంగీకారం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఉదయం 10 గంటల్లోపు నామినేషన్ల స్వీకరణ పూర్తి చేసి, పరిశీలన అనంతరం మధ్యాహ్నం 12 గంటల్లోపు చెల్లుబాటైన నామినేషన్ల జాబితాను నోటీసు బోర్డులో ప్రకటించాలని స్పష్టం చేశారు. నామినేషన్ల ఉపసంహరణకు మధ్యాహ్నం 1 గంట వరకు గడువు ఉంటుందని పేర్కొన్నారు. సమావేశానికి మొత్తం సభ్యుల్లో కనీసం 50 శాతం కోరం తప్పనిసరిగా ఉండాలని, బేసి సంఖ్యలో సభ్యులున్నప్పుడు నిబంధనల ప్రకారం తదుపరి పూర్తి సంఖ్యకు రౌండ్ అప్ చేయాలని వివరించారు. కోరం నిర్ధారించిన అనంతరం సభ్యులతో తెలుగు అక్షర క్రమంలో ప్రమాణ స్వీకారం చేయించాలని ఆదేశించారు. ఒకే నామినేషన్ ఉంటే సంబంధిత అభ్యర్థిని ఎన్నికైనట్లు ప్రకటించాలని, ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు ఉంటే అభ్యర్థుల పేర్లను తెలుగు అక్షర క్రమంలో రూపొందించి చేతులెత్తే పద్ధతిలో ఓటింగ్ నిర్వహించాలని సూచించారు. ఓట్లు సమానంగా వచ్చినప్పుడు నిబంధనల ప్రకారం చీటీల ద్వారా విజేతను నిర్ణయించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయించాలని, సమావేశ నిర్ణయాలు, ఫలితాలను ప్రత్యేక మినిట్ బుక్‌లో నమోదు చేసి తీర్మానాలను పొందుపరచాలని ఆదేశించారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికలకు సంబంధించి ఫారం-ఏ, ఫారం-బి సమర్పణలో అప్రమత్తంగా ఉండాలని, ఉదయం 10 గంటల్లోపు సంబంధిత పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు



పోటీ చేసే అభ్యర్థులు ఫారం-బిని విడివిడిగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీల విప్ నియామకం, సభ్యులకు విప్ జారీ, సంబంధిత అనుబంధ పత్రాలను నిబంధనల ప్రకారం సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ నెల 19న మధ్యాహ్నం 3 గంటలకు ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికల సమావేశం జరగనున్న నేపథ్యంలో సభ్యులు ముందుగానే సమావేశ ప్రాంగణానికి చేరుకునేలా చూడాలని ఎంపీడీవోలకు సూచించారు. వర్షాలు, తుపాను పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సభ్యుల హాజరుపై ముందస్తు సమన్వయం చేసుకోవాలని తెలిపారు. నిర్ణీత సమయానికి కోరం లభించకపోతే నిబంధనల ప్రకారం గంటసేపు వేచి ఉండాలని, అప్పటికీ కోరం సమకూరకపోతే సమావేశాన్ని మరుసటి రోజుకు వాయిదా వేయాల్సి ఉంటుందని వివరించారు.

సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో మేయర్ అబ్దుల్ అబీదాకు ఘన సన్మానం





మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:

మచిలీపట్నం నగరంలోని సర్కిల్‌పేటలో ఉన్న సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో నగర మేయర్ అబ్దుల్ అబీదా, డాక్టర్ హసీమ్ బేగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, పంతం గజేంద్ర దంపతులు, కార్పొరేటర్ కట్ట అంజిబాబు, బొడ్డు శీను, అన్నం ఆనంద్, టీవీ ఫణికుమార్, గుణ్ణం నాగరాజు తదితరులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మేయర్ అబ్దుల్ అబీదాకు వేముల బుజ్జి శుభాకాంక్షలు



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:

మచిలీపట్నం నగర మేయర్‌గా విజయం సాధించిన అబ్దుల్ అబీదాకు 57వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి వేముల బుజ్జి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ అబ్దుల్ అబీదాతో పాటు డాక్టర్ హసీమ్ బేగ్‌ను అభినందించారు. మేయర్‌గా అబ్దుల్ అబీదా విజయాన్ని పురస్కరించుకుని హర్షం వ్యక్తం చేశారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- 20 మంది అధికారులతో ఏర్పడిన జిల్లా స్థాయి కమిటీ
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు - 2026లను పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, ఉత్తర్వులు జారీ చేశారు. సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలు, పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 లోని సెక్షన్ 5 కింద కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా జిల్లా కలెక్టర్లకు కల్పించిన అధికారాలు, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మార్గదర్శకాల మేరకు ఈ ప్రత్యేక సెల్‌ను తక్షణమే అమల్లోకి తీసుకువచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఘన వ్యర్థాల నిర్వహణపై సమర్థవంతమైన పర్యవేక్షణ, వివిధ శాఖల మధ్య సమన్వయం, నిబంధనల అమలు లక్ష్యంగా 20 మంది కీలక అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ ఛైర్‌పర్సన్‌గా, జాయింట్ కలెక్టర్ వైస్ ఛైర్‌పర్సన్‌గా, విజయవాడ మున్సిపల్ కమిషనర్ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.